ప్రభాత
# నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | TGTEL/25/A0100 | వాస్తవాలే వార్తలుగా..

27.5.2025
మంగళవారం Tuesday
సంపుటి (volume): 1
సంచిక (Issue): 336
పేజీలు : 18
Pages : 18
Published from : Karimnagar
Circulated to : Telangana

## రిపోర్టర్లు కావలెను
జర్నలిజంలో ఆసక్తి ఉన్నవారికి
నేటి సాక్షి ఆహ్వానం పలుకుతుంది.
తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తి, అనుభవం ఉన్నవారు ఈ క్రింది నంబర్లకు కాల్ చేసి సంప్రదించగలరు.
9119949944
7897222788 - 7897222789

# నింగికెగిసినారా.. నేలతారలారా..

- 8 మంది మావోయిస్టుల మృతదేహాలకు భద్రతా బలగాలు అంత్యక్రియలు
- మరో 20 మంది మావోయిస్టుల మృతదేహాలను బంధువులకు అప్పగింత
- చివరి చూపుకు కూడా నోచుకోని మావోయిస్టుల కుటుంబ సభ్యులు-బంధువులు
- అంత్యక్రియల మృతదేహాల్లో మావోయిస్టు ప్రధాన కార్యదర్శి బసవరాజు కూడా..



వివరాలు 5, 6వ పేజీలో



## భారత్‌ను ద్వేషించడమే
# పాక్ పని

- మనకు హాని కలిగించే చర్యలతో సరి
- విభజన తరవాత పాక్ సాధించింది ఇదే
- పేదరిక నిర్మూలన, ఆర్థికాభివృద్ధిపై దృష్టి
- గుజరాత్‌లో పాక్‌పై ప్రధాని విమర్శలు

భారత్‌ను ద్వేషించడం, మనకు హానికలిగించే మార్గాల గురించి ఆలోచించడ మే పాకిస్తాన్ ముందున్న లక్ష్యమని ప్రధాని మోడీ మండిపడ్డారు. గుజరాత్ పర్యటనలో పాకిస్థాన్‌పై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆ దేశం ఏకైక లక్ష్యం అదేనని అన్నారు. భారత్ మాత్రం దేశంలోని పేదరికాన్ని నిర్మూలించి ఆర్థికాభివృద్ధి సాధించే లక్ష్యంతో ముందుకెళ్తోందన్నారు.

మిగతా 4 లో

## మిగులు విద్యుత్ ఉత్పత్తి ఉండేలా
# ప్రణాళికలు
## 20 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యం



### కాంగ్రెస్ వస్తే కరెంట్ ఉండదన్నారు కేసీఆర్
### డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

**హైదరాబాద్, మే 26 :** కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు కాంగ్రెస్ వస్తే కరెంటు ఉండదని అన్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గుర్తు చేశారు. విద్యుత్ ఉత్పత్తి చేసే ప్లాంట్లు పెట్టకుండా ఎలా ఇస్తున్నారు.. ఉన్నవన్నీ కాంగ్రెస్ పార్టీ హయంలోనివే అని చెప్పాను.. నాగర్ కర్నూల్ జిల్లా పోల్కంపల్లి, బొమ్మంపల్లి, పదర సబ్ స్టేషన్లను ఆయన వర్చువల్‌గా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అధికారంలో ఉన్న పదేళ్లలో గిరిజనుల గురించి కేసీఆర్ ఆలోచించారా? అని ప్రశ్నించారు. భద్రాద్రి, యాదాద్రి నుంచి కరెంటు ఉత్పత్తి కాలేదని చెప్తే కేసీఆర్ నుంచి సమాధానం లేదు.. మిగులు విద్యుత్ ఉత్పత్తి ఉండేలా ప్రణాళికలు తయారు చేసుకొని ముందుకు సాగుతున్నాం.. 17,162 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ వచ్చినా కోతలు లేకుండా ఇస్తున్నామంటే అది కాంగ్రెస్ పాలన..

మిగతా 2 లో

## 2 నుంచి స్లాట్ బుకింగ్ విధానం

- వీలైనంత త్వరగా ఆధార్, ఈ సంతకం అమలు
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి



02



'సంబాల' ఎన్‌కౌంటర్!
## నమ్మక ద్రోహులపైనే!

పట్టుకుని కాల్చి చంపారు
35 మంది మావోయిస్టులు..
60 గంటల పోరాటం..
28 మంది ఉద్యమ సహచరులను కోల్పోయాం
సరెండరైన వారే.. సమాచారమిచ్చారు
ఎన్‌కౌంటర్‌కు ముందురోజే.. ఉద్యమ జంట ఉప్పందించింది
కలకలం రేపుతున్న మావోయిస్టుల 'లేఖ'

'నమ్మకద్రోహులు' ఇచ్చిన సమాచారంతోనే కామ్రేడ్ 'నంబళ్ల కేశవ్ రావు' అలియాస్ బసవరాజ్ హత్య జరిగిందని.. మావోయిస్టు పార్టీ దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ ప్రకటించింది.

02



## కులగణన ముమ్మాటికీ
# రాహుల్ విజయం

03

ఇదే విషయాన్ని ప్రజల్లోకి తీసుకువెళతాం
మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి



## తెలంగాణలోకి
# నైరుతి

04

- రాగల 4 రోజులు భారీ వర్షాలు

నైరుతి రుతుపవనాలు రాష్ట్రంలోకి ప్రవేశించాయని వాతావరణ శాఖ వెల్లడించింది. అంచనా వేసిన సమయం కంటే ముందుగానే వచ్చినట్లు తెలిపింది. ఉత్తర తెలంగాణపై ద్రోణి ప్రభావం కొనసాగుతున్న నేపథ్యంలో రాష్ట్రంలో సోమవారం నుంచి గురువారం వరకు భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ వెల్లడించింది. ఉమ్మడి ఆదిలాబాద్, వరంగల్, నిజామాబాద్, ఖమ్మం జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని, ఇతర జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశాలున్నట్లుగా పేర్కొంది.

## పెరుగుతున్న కరోనా కేసులు



కేరళలో 400 దాటిన కేసుల సంఖ్య

04

# కాంగ్రెస్ వస్తే కరెంట్ ఉండదన్నారు

మొదటి పేజీ తరువాయి

2050 నాటికి గాలి, సోలార్, నీటి ద్వారా విద్యుత్ ఉత్పత్తిని 20 వేల మెగావాట్ల లక్ష్యంగా ముందుకు వెళు_న్నాం అని భట్టి అన్నారు. 29 లక్షల పంపు సెట్లకు ఇచ్చే కరెంట్ కు రూ.12,500 కోట్లు రైతుల పక్షాన కడుతున్నాం.. మహిళల అభివృద్దే, రాష్ట్ర అభివృద్ధి అని ముందుకు సాగుతున్నాం.. మహిళలకు లక్ష కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి అన్నారు. ఇక, 22 వేల కోట్ల రూపాయలతో రూ.2 లక్షల వరకు రు-ణమాఫీ చేశామని డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. పదేళ్లలో గిరిజనుల గురించి ఏనాడైనా ఆలోచించారా? అని ప్రశ్నించారు. సాగు చేసుకుంటుంటే ఆడవాళ్ళు అని చూడకుండా చెట్టుకు కట్టేసి కొట్టారు.. మా ప్రభుత్వంలో ఇందిరా సౌరగిరి జలవికాస పథకం అమలు చేస్తున్నాం.. అడవీని రక్షిస్తూనే.. అడవి బిడ్డల ఆత్మగౌరంగా బతికేందుకు ఏర్పాట్లు- చేస్తున్నాం.. గత ప్రభుత్వ హయంలో పెండింగ్ లో ఉంచిన రూ. 8వేల కోట్ల బకాయిలు తీర్చాం.. దెయ్యాలకు నాయకత్వం



వహించిన వాళ్ళు దేవుడెలా అవుతారని అడిగారు. ప్రజలను వేధించే దెయ్యాలను తరిమికొట్టే సమయం ఆసన్నమైంది.. ఈ రాష్ట్రంలో సంపద సృష్టిస్తాం, ప్రజలకు పంచేస్తామన్నారు. ప్రజల పక్షమే, మా పాలన లక్ష్యం.. పాలమూరు జిల్లాలో కట్టిన ప్రతి ప్రాజెక్ట్ కాంగ్రెస్ కట్టిందే.. పాలమూరుపై ప్రత్యేక దృష్టి పెడుతున్నాం.. ప్రాధాన్యతగా ప్రాజెక్ట్ లు పూర్తి చేస్తాం.. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును నిత్యం పర్యవేక్షిస్తూ.. అవసరమైన చోట భూసేకరణకు నిధులు విడుదల చేస్తున్నామని భట్టి విక్రమార్క వెల్లడించారు. భూమి లేని నిరుపేదలకు ఏడాదికి రూ.12 వేలు ఇస్తున్నామని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. రూ.12 వేల కోట్లతో ఇటీవల నల్లమల డిక్లరేషన్ ప్రకటించామన్నారు. ఉద్యోగులకు గత భారాస ప్రభుత్వం పెండింగ్ పెట్టిన బకాయిలను క్రమంగా చెల్లిస్తున్నామన్నారు. ఉద్యోగులకు రూ.10 వేల కోట్ల బకాయిలు ఉంటే రూ.8వేల కోట్లు చెల్లించాం. రాష్ట్రంలో ఇళ్లులేని కుటు-ంబం ఉండకూడదని ప్రభుత్వం ఆలోచిస్తోంది. రూ.5 లక్షలకు తగ్గకుండా ఇందిరమ్మ ఇళ్లకు డబ్బులు ఇవ్వాలని ఆలోచిస్తున్నాం. విద్యావ్యవస్థను గాడిలో పెడుతున్నామని భట్టి విక్రమార్క అన్నారు.



# 2 నుంచి స్లాట్ బుకింగ్

## వీలైనంత త్వరగా ఆధార్, ఈ సంతకం అమలు

## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి

**హైదరాబాద్, మే 26 :** అవినీతిరహితంగా,పారదర్శకంగా, సమయాన్ని ఆదా చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర వ్యాప్తంగా వచ్చే నెల 2వ తేదీ నుంచి స్లాట్ బుకింగ్ విధానాన్ని తీసుకువస్తున్న నేపథ్యంలో ఆధార్ -ఈ సంతకం కూడా వీలైనంత త్వరగా అమలులోకి తీసుకువరావాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ ఆధార్-ఈ సంతకం వల్ల 10 నుంచి 15 నిముషాలలోనే రిజిస్ట్రేషన్ పక్రియ పూర్తవుతుందని అన్నారు. సోమవారం సచివాలయంలోని తన కార్యాలయంలో స్టాంప్స్,రిజిస్ట్రేషన్ ఐజీ జ్యోతి బుద్ధప్రకాష్‌తో కలిసి స్లాట్ బుకింగ్ విధానం, పని భారం అధికంగా ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అదనపు రిజిస్ట్రార్‌ల పోస్టింగ్, పదోన్నతి పొందిన ఉద్యోగులకు పోస్టింగ్‌లపై మంత్రిగారు సమీక్షించారు. ఈ సందర్బంగా మంత్రిగారు మాట్లాడుతూ స్లాట్ బుకింగ్‌తోపాటు-రిజిస్ట్రేషన్ పక్రియను మరింత వేగవంతం చేయడంలో భాగంగా ఆధార్-ఈ సంతకం ప్రవేశపెడుతున్నామని ముందుగా నిజామాబాద్ జిల్లా ఆర్మూర్, ఖమ్మం జిల్లా కూసుమంచి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో తక్షణమే అమల్లోకి తీసుకువస్తున్నామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా స్లాట్ బుకింగ్ తీసుకువస్తున్న నేపథ్యంలో ఎలాంటి సాంకేతిక సమస్యలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పఠాన్‌చెరువు, యాదగిరి గుట్ట, గండిపేట, సూర్యాపేట, జడ్చర్ల ,మహబూబ్‌నగర్, వనపర్తి, గద్వాల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు అదనంగా ఎస్ ఆర్ వోలను నియమించారు. అవినీతికి దూరంగా ప్రజలకు మెరుగైన సేవలందిస్తూ ప్రభుత్వ పేరు ప్రతిష్టలు పెంచేవిధంగా సబ్ రిజిస్ట్రార్‌ల పనితీరు ఉండాలన్నారు.

# తెలుగు వర్సిటీ కోర్సులకు అడ్మిషన్లు

## నోటిఫికేషన్ విడుదల చేసిన వర్సిటీ

**హైదరాబాద్, మే 26:** సురవరరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీ- 2025 సంవత్సరానికి సంబంధించి అడ్మిషన్స్ నోటిఫికేషన్ విడుదలైంది. వివిధ రెగ్యులర్ కోర్సుల వివరాలతో ఎంట్రెన్స్ నోటిఫికేషన్ ను సోమవారం రిలీజ్ చేశారు. హైదరాబాద్, వరంగల్ ప్రాంగణాల్లో శిల్పం - చిత్రలేఖనం, డిజైన్, సంగీతం, రంగస్థలం , శాస్త్రీయ నృత్యం (కూచిపూడి, ఆంధ్రనాట్యం), జానపదం, తెలుగు, చరిత్ర-పర్యాటకం, భాషాశాస్త్రం, జ్యోతిష్యం, యోగా కోర్సులకు ప్రవేశ ప్రకటన జారీ చేశారు. ఆసక్తి గల అభ్యర్థులు సాధారణ రుసుముతో జూన్ 24 వరకు ఆన్ లైన్ లో అ÷-లపై చేసుకోవచ్చు. ఒక వేళ గడువులోపు పూర్తి చేయని వారు ఆసల్య రుసుముతో జూన్ 30 వరకు అ÷-లపై చేసుకోవచ్చునని అధికారులు సూచించారు. తెలుగు యూనివర్సిటీ అందిస్తున్న వివిధ కోర్సుల్లో ప్రవేశం పొందాలంటే అభ్యర్థులు ఏదేని డిగ్రీ, ఎంఏ, పి.జి.డిఎ÷-లొమా, డిప్లొమా, సర్టిఫికేట్ ప్రోగ్రాం కోర్సుల అర్హత కలిగి ఉండాలి. పూర్తి వివరాలను వెబ్‌సైట్‌లో పొందుపర్చారు.

# పాకిస్థాన్‌తో గూఢచర్యం

## సీఆర్‌పీఎఫ్ జవాను మోతీరామ్ జాట్‌ను అరెస్టు చేసిన ఎన్ఐఏ




**న్యూఢిల్లీ, మే 26:** పాకిస్థాన్‌కి గూఢచర్యం చేస్తున్న యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా అరెస్ట్ తర్వాత కేంద్రం అప్రమత్తమైంది. దేశవ్యాప్తంగా పాకిస్థాన్ కోసం పని చేస్తున్న వ్యక్తులను జల్లెడ వేసి పట్టుకొనే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. దీంతో ఇప్పటికే పలువురు అనుమానితుల్ని అరెస్ట్ చేశారు. తాజాగా సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సిఆర్‌పిఎఫ్) ఉద్యోగి మోతీరామ్ జాట్‌ను జాతీయ దర్యాప్తు సంస్థ ఎన్ఐఎ అధికారులు అరెస్ట్ చేశారు. పాక్ ఇంటెలిజెన్స్ అధికారులకు మోతీరామ్ సున్నిత సమాచారం అందిస్తున్నట్లు గుర్తించారు. 2023 నుంచి పాక్ ఇంటెలిజెన్స్ అధికారులతో సిఆర్‌పిఎఫ్ ఉద్యోగి మోతీరామ్ టచ్‌లో ఉన్నట్లు బయటపడింది. అనంతరం అతడిని ప్రత్యేక కోర్టులో హాజరుపరిచారు. కోర్టు అతనికి జూన్ 6వ తేదీ వరకూ ఎన్ఐఎ (కఒఆ) కస్టడీలో ఉండాలని ఆదేశించింది. మోతీరామ్‌పై వచ్చిన ఆరోపణలు దేశ భద్రతకు పెను ముప్పుగా మారే అవకాశం ఉందని కోర్టు వ్యాఖ్యానించింది. అతను పాకిస్థాన్‌కు ఏ విధమైన రహస్యాలు అందించాడో విచారణలో వెలికి తీయాలని పేర్కొంది. మోతిపై చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం సెక్షన్ 15, సెక్షన్ 16, సెక్షన్ 18 కింద కేసులు నమోదు చేశారు.

# అమెరికాలో ప్రభాకర్ రావుకు చుక్కెదురు

**హైదరాబద్, మే 26:** తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు-చేసుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావుకు అమెరికాలో చుక్కెదురైంది. ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక సూత్రధారైన ప్రభాకర్ రావు అమెరికాలో ఉంటున్న సంగతి తెలిసిందే. దీంతో అతన్ని ఇండియాకు రప్పించేందుకు తెలంగాణ పోలీసులు ప్రయత్నిస్తున్నారు. ఇందులో భాగంగా కేంద్ర సహకారం తీసుకున్న రాష్ట్ర పోలీసులు.. ప్రభాకర్ రావును రప్పించేందుకు ఇప్పటికే రెడ్ కార్నర్ నోటీసులు జారీ చేశారు. ఈ క్రమంలో ప్రభాకర్ రావు అమెరికా కోర్టును ఆశ్రయించాడు. రాజకీయ కక్షలో భాగంగా తనపై కేసులు పెట్టారని.. కాబట్టి, తనను రాజకీయ శరణార్థిగా గుర్తించాలని వేసిన పిటిషన్‌ను కోర్టు తోసిపుచ్చింది. ఇప్పటికే జూన్ 20లోగా కోర్టులో హాజరు కావాలంటూ ప్రభాకర్ రావుకు నోటీసులు జారీ చేసింది.

# చార్మినార్ అందాలకు ఆఫ్రికన్ డెలిగేట్స్ ఫిదా

## హైదరాబాద్‌లో 5 రోజుల పర్యటనకు రాక

**హైదరాబాద్, మే 26:** హైదరాబాద్ కు చిహ్నంగా నిలిచే చార్మినార్ అందాలకు ఆఫ్రికన్ డెలిగేట్ లు ముగ్దులయ్యారు. కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో5 రోజుల పర్యటన లో భాగంగా ఆఫ్రికా ఖండంలో మధ్య, పశ్చిమ ఆఫ్రికన్ దేశాల కంటెంట్ క్రియేటర్లు ఆదివారం హైదరాబాద్ కు వచ్చారు.పర్యటనలో భాగంగా సోమవారం హైదరాబాద్ లోని చార్మినార్, సాలార్ జంగ్ మ్యూజియం, గోల్కొండ కోటలను సందర్శించారు. ప్రొఫెసర్ సాయి గైడ్ గా వ్యవహరించారు. చార్మినార్‌లోకి వెళ్లి గంటకు పైగా ఉన్నారు. మొదటి అంతస్తు నుండి చార్మినార్, నగర అందాలను వీక్షించడంతోపాటు- నిర్మాణ నేపథ్యం తదితర అంశాలను తెలుసుకొని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. తమ కెమెరాల్లో చార్మినార్ అందాలను నిక్షిప్తం చేశారు. అనంతరం సాలార్ జంగ్ మ్యూజియం ను సందర్శించారు. సాలార్జంగ్ తరాలకు చెందిన వస్తువులు, సేకరణలైన ఫర్నిచర్, శిల్పాలు, చిత్రలేఖనాలు, లిఖితప్రతులు, పింగాణి వస్తువులు, వస్త్రాలు, గడియారాలు, ఏనుగు దంతాల కళాకృతులు లోహపు వస్తువులతోపాటు- మ్యూజియంలో భారతీయ కళలు, యూరోపియన్ పెయింటింగ్స్, మిడిల్ ఈస్టర్న్ పురాతన వస్తువులు, ఓరియంటల్ కళాఖండాలు వంటి వస్తువులను ఆసక్తిగా తిలకించారు. మనిషి బొమ్మ వచ్చి గంటలు మోగించే మ్యూజికల్ క్లాక్ ను స్వయంగా వీక్షించి అబ్బురపడ్డారు. చివరగా చారిత్రాత్మక గోల్కొండ కోట ను సందర్శించారు. చిరుజల్లులు కురుస్తున్న గంటన్నరకు పైగా గోల్కొండ కోట అందాలను వీక్షించారు. ఆఫ్రికన్ కంటెంట్ క్రియేటర్ ల హైదరాబాద్ పర్యటన కార్యక్రమాలను రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ సమన్వయం చేస్తుంది. యోవానీ నాయుడు అనే యువతి కంటెంట్ క్రియేటర్ గా దక్షిణాఫ్రికా దేశానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. భారతదేశ పర్యటన లో భాగంగా హైదరాబాద్ వచ్చారు. పేరులోనే కాదు... ముఖ కవళికల్లో అచ్చు తెలుగుదనం, భారతీయత



ఉట్టిపడుతుంది. యువతి తండ్రి తెలుగు వ్యక్తి కాగా తల్లి తమిళనాడు. వారి పూర్వీకులు శతాబ్దాల క్రితం దక్షిణాఫ్రికా వలస వెళ్ళారు. తాను ఆరో తరానికి ప్రాతినిధ్యం వహిస్తుంది. తెలుగు, తమిళనాడు భాషలు రాకున్నా సంస్కృతి , సంప్రదాలయకు దూరం కాలేదు. కట్టు బొట్టు- , సంప్రదాయ దుస్తుల్లో ఉంటూ .... స్థానిక భారతీయ రాలు లాగే కనిపిస్తుంది. వెస్టర్న్ ట్రెడిషన్ సంగీతాన్ని మేళవిస్తూ మ్యూజిక్, కల్చర్, లాంగ్వేజ్ ను ప్రమోటింగ్ చేస్తుంది. భౌతికంగా భారత్ కు దూరమైన మానసికంగా ఎప్పటికీ దగ్గరగానే ఉన్నామని చెబుతుంది. తల్లిదండ్రుల ప్రోత్సహం తో 5 సంవత్సరాల నుంచే తనకు సంగీతంపై మక్కువ కలిగిందన్నారు. శ్రేయా ఘోషల్, చిత్ర, అనిరుధ్, రహమాన్ లు తనకు ఇష్టమన్నారు. తెలుగు పాటలు చక్కగా పాడే యోవానీ నాయుడు ..టాలీవుడ్, కోలి వుడ్ లకు గ్రేట్ ఫ్యాన్ అంటూ దక్షిణాఫ్రికా కు ప్రాతినిధ్యం వహించడం గర్వంగా ఉందన్నారు.



# ఒంటరి మహిళ దారుణ హత్య

**సంగారెడ్డి, మే 26:** సంగారెడ్డిలో దారుణ సంఘటన చోటు చేసుకుంది. ఓ మహిళను దుండగులు దారుణంగా హత్య చేశారు. జిల్లాలోని న్యాల్‌కల్ మండలం రుక్మాపూర్‌లో నివసిస్తున్న రాణి(48) అనే ఒంటరి మహిళపై కొందరు దుండగులు దాడి చేశారు. ఆమెను సీసాతో పొడిచి చంపారు. అనంతరం ఆమె మీదున్న బంగారం, ఇంట్లోని నగదును తీసుకుని పరారయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్ట్ మార్టం కోసం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు- తెలిపారు.

# రానున్నమూడ్రోజులు భారీ వర్షాలు

## ఉభయ తెలుగు రాష్ట్రాలకు హెచ్చరిక

## హైదరాబాద్‌లో భారీ వర్షంతో ట్రాఫిక్ కష్టాలు

**హైదరాబాద్, మే 26 :** రానున్న మూడు రోజుల్లో ఉభయ తెలుగు రాష్ట్రాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలంగాణ ప్రజలకు హెచ్చరికలు జారీ చేసింది. ఈ సంవత్సరం ముందుగానే వర్షాకాలం వచ్చింది. గత కొద్దిరోజుల నుంచి దేశ వ్యాప్తంగా వర్షాలు దంచి కొడుతున్నాయి. ప్రజలకు చుక్కలు చూపిస్తున్నాయి. ఇక, తెలుగు రాష్ట్రాల్లోనూ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. 27,28,29 తేదీల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఉత్తర తెలంగాణపై ద్రోణి కొనసాగుతున్న నేపథ్యంలో సోమవారం నుంచి గురువారం వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు- వాతావరణ శాఖ తెలిపింది. ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, వరంగల్, ఖమ్మం జిల్లాల్లో పలుచోట్ల భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది.సోమవారం వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో భారీ




వర్షాలు కురుసే అవకాశముందని వాతావరణ శాఖ తెలిపింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. మంగళవారం పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశముందని తెలిపింది. ఈ అల్పపీడనం కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా నాలుగు రోజులు వర్షాలు పడతాయని వెల్లడించింది. అంతేకాదు.. ఈ నెల 27వ తేదీన ఉత్తర బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని స్పష్టం చేసింది. 29వ తేదీలోగా అల్పపీడనం బలపడే సూచనలు ఉన్నాయని పేర్కొంది. ఈ నేపథ్యంలో మే చివరి వారంలో దక్షిణ భారత దేశంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అంది. ఆంధ్రప్రదేశ్ మీద ఈ అల్పపీడన ప్రభావం పడనుంది. ఇక, మే 26, 27, 28, 29 తేదీల్లో ఏపీ రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. కోస్తాంధ్రలోని పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఈ నేపథ్యంలోనే మహా నగరం హైదరాబాద్‌లో సోమవారం భారీ వర్షం కురిసింది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఫిలింనగర్, గచ్చిబౌలి, హైటెక్ సిటీ, మాదాపూర్, మణికొండ, మెహిదీపట్నం, టోలిచౌకీ, మాసబ్‌ట్యాంక్, నాంపల్లిలో వర్షం పడింది.వర్షం కారణంగా ఐటీ కారిడార్‌లో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. ట్రాఫిక్ జామ్ కారణంగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇక, ఉత్తర తెలంగాణపై ద్రోణి కొనసాగుతున్న నేపథ్యంలో తెలంగాణలో సోమవారం నుంచి గురువారం వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు- వాతావరణ శాఖ తెలిపింది. ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, వరంగల్, ఖమ్మం జిల్లాల్లో పలుచోట్ల భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది.

# ముంబైలో జడివానతో అతలాకుతలం

## 107 సంవత్సరాల రికార్డు బ్రేక్

**ముంబైమే26(ఆర్ఎన్ఎ):** ఆర్థిక రాజధాని ముంబయి మహానగరంలో వర్షాలు దంచికొడుతున్నాయి. గత 75 సంవత్సరాల్లో ఎన్నడూలేని విధంగా నైరుతి రుతుపవనాలు ముందస్తుగా ప్రవేశించాయి. ఈ క్రమంలో భారీ వర్షం కురిసింది. ఫలితంగా 107 సంవత్సరాల రికార్డు బద్దలయ్యింది. మే మాసంలో 107 సంవత్సరాల తర్వాత ఈ స్థాయిలో భారీ వర్షం కురిసింది. ముంబయికి నైరుతి రుతుపవనాలు చేరాయని వాతావరణశాఖ తెలిపింది. సాధారణంగా జూన్ 11 వరకు వస్తుండగా.. ఈ సారి మాత్రం 16 రోజుల ముందుగానే వచ్చాయని తెలిపింది. భారత వాతావరణ శాఖ శాస్త్రవేత్త సుష్మా నాయర్ మాట్లాడుతూ.. గతంలో నైరుతి రుతుపవనాలు తొలిసారిగా 1956 మే 29న ముంబయికి ముందస్తుగా చేరాయని.. ఆ తర్వాత 1962, 1971లో అదే రోజుల్లో వచ్చినట్లు-గా పేర్కొంది.రుతుపవనాల ఆగమనంతో ఉదయం 8.30 నుంచి 11.30 గంటల మధ్య కొలాబాలో 105.2 మి.మీ వర్షపాతం నమోదైంది. ఆ తర్వాత శాంటాక్రూజ్ (55 మిల్లీమీటర్లు), బాంద్రా 68.5, జుహు విమానాశ్రయం 63.5, చెంబూర్ 38.5, విక్రోలి 37.5 , మహాలక్ష్మి 33.5, సియోన్ 53.5లో మిల్లీమీటర్ల వర్షాపాతం రికార్డయినట్లు- వాతావరణశాఖ తెలిపింది. జడివాన కారణంగా ముంబయిలోని అనేక లోతట్టు- ప్రాంతాలతో పాటు- రైల్వే ట్రాక్‌లు నీటితో నిండిపోయాయి. దాంతో ఉదయం రోడ్లు, స్థానిక రైలు సర్వీసులకు అంతరాయం కలిగింది. బలమైన ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో ముంబయిలో కొన్ని గంటల పాటు- వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. సెంట్రల్ రైల్వే నెట్‌వర్క్‌లోని మసీదు, బైకుల్లా, దాదర్, మాటుంగా, బద్లాపూర్ రైల్వే స్టేషన్లలో భారీ వర్షాల కారణంగా ట్రాక్‌లు నీట మునిగాయి.





నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలుగా..
శనివారం
24 మే 2025



# అందాల పోటీలకు 200 కోట్లు

- రైతన్నలకు మాత్రం మొండిచేయి
- కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీష్ రావు విమర్శలు



**సిద్దిపేట, మే 26 :** అందాల పోటీలకు రూ.200 కోట్లను ఖర్చు చేసిన ప్రభుత్వం.. రైతుల సమస్యలను మాత్రం పట్టించుకోవడం లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్‌రావు మండిపడ్డారు. లక్ష కోట్లకు టెండర్లు పిలిచి పనులు చేస్తున్నారు కానీ.. పేదలు, రైతులు అడిగితే రూపాయి లేదంటున్నారని ఫైర్ అయ్యారు. రేవంత్ రెడ్డి ఎవరి కడుపు నింపేందుకు అందాల పోటీలు పెడుతున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ హయాంలో ప్రతీ గ్రామంలో చెరువులకు నీళ్ళు ఇచ్చి ముదిరాజ్‌లకు ఉపాధి కల్పించామని గుర్తుచేశారు. చేపల పెంపకాన్ని భారీగా పెంచామన్నారు. సమైక్య రాష్ట్రంలో ఇక్కడి ప్రాజెక్‌లను పట్టించుకోలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సగం జిల్లాలో చెరువుల్లో, కుంటల్లో చేపలు పోయలేదన్నారు. ఇప్పటి వరకు కాంగ్రెస్ ప్రభుత్వం చేపల పెంపకం కోసం టెండర్లు పిలవడం లేదని మండిపడ్డారు. ఈ ఏడాది అన్ని చెరువుల్లో చేపలు వదలాలని.. లేకుంటే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదిలేది లేదని హెచ్చరించారు. జనుము జిలుగు విత్తనాలు దొరకడం లేదన్నారు. ఫ్యూచర్ సిటీ- కోసం రూ.4 వేల కోట్లు- ఖర్చు పెడుతారని... కాంట్రాక్టర్ల కోసం వేల కోట్లు- ఖర్చు పెడుతారని... కానీ రైతులకు మాత్రం రైతు భరోసా డబ్బులు ఇవ్వడం లేదంటూ మాజీ మంత్రి హరీష్ రావు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కాగా.. సోమవారం నాడు జిల్లాలోని నంగునూరు మండలం పాలమాకులలో కొరివి కృష్ణస్వామి, పండగ సాయన్న విగ్రహావిష్కరణ కార్యక్రమంలో మాజీ మంత్రి హరీశ్ రావు, శాసన మండలి వైస్ చైర్మన్ బండ ప్రకాష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండ ప్రకాష్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం వచ్చాక ప్రముఖుల విగ్రహాలను పెట్టు-కుని గుర్తించుకుంటు-న్నామని.. ప్రముఖుల చరిత్రలు బయటకు వస్తున్నాయన్నారు. ఉమ్మడి రాష్ట్రం ఏర్పడ్డ 1956 తరవాత మొదటి మేయర్ కృష్ణ స్వామి అని అన్నారు. పండగ సాయన్న భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేశారని గుర్తుచేశారు. పెద్దోన్ని కొట్టు- పేదలకు పెట్టాలనే నినాదంతో ఆయన పని చేశారన్నారు. స్వాతంత్రం వచ్చి 70 ఏండ్లు అయినా పేద ముదిరాజ్‌లకు సంక్షేమ పథకాలు అందడం లేదని వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజ్‌లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. హామీలు నెరవేర్చకుంటే యుద్ధానికి కూడా సిద్ధమని బండ ప్రకాష్ హెచ్చరించారు.

# కులగణన ముమ్మాటికీ రాహుల్ విజయం

ఇదే విషయాన్ని ప్రజల్లోకి తీసుకు వెళతాం ● మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి



**న్యూఢిల్లీ, మే 26:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఒత్తిడి వల్లే కేంద్ర ప్రభుత్వం కులగణన చేపట్టాలని నిర్ణయం తీసుకుందనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాడానికి కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. సోమవారం ఢిల్లీలోని ఇండియా ఇంటర్నేషనల్ సెంటర్లో ఓబీసీ ప్రతినిధులతో కీలక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ వల్లనే కులగణన సాకారం కాబోతుంది.. రాహుల్ గాంధీకి ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలుపడం, తదుపరి కార్యాచరణ ఖరారు చేసుకోవాలనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ పార్టీ ఓబీసీ నేతలు, ప్రజా ప్రతినిధులు సమావేశమయ్యాం అని ఆయన పేర్కొన్నారు. రాహుల్ గాంధీ డిమాండ్, ఒత్తిడి వల్లనే కేంద్ర ప్రభుత్వం కూడా దేశ వ్యాప్తంగా కుల గణనకు నిర్ణయం తీసుకుంది.. అయితే, దేశ వ్యాప్తంగా కుల గణన చేసేందుకు కేంద్ర బడ్జెట్ లో రూ. 500 కోట్లు మోడీ ప్రభుత్వం కేటాయింపులు చేసిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. కానీ, దేశంలో కుల గణన చేసేందుకు సుమారు 8 వేల కోట్ల రూపాయలు అవసరమని అంచనా ఉందని మంత్రి పొన్నం తెలిపారు. పైగా, కుల గణన పూర్తికి నిర్దిష్ట కాలపరిమితి కూడా కేంద్ర ప్రభుత్వం నిర్ధారించలేదు.. అందుకనే, కేంద్ర ప్రభుత్వంపై మరింత ఒత్తిడి తేవాలన్నదే కాంగ్రెస్ పార్టీకి చెందిన ఓబీసీ నేతల అభిప్రాయం తీసుకున్నామని చెప్పుకొచ్చారు. అన్ని అంశాలపై చర్చించి, తదుపరి కార్యాచరణపై ఈ సమావేశంలో నిర్ణయం తీసుకుంటాం అన్నారు. లక్షల సంఖ్యలో పెద్ద ఓబీసీ ర్యాలీని కూడా నిర్వహించాలని నిర్ణయం తీసుకుంటామని పొన్నం ప్రభాకర్ వెల్లడించారు.



# త్వరలోనే పీసీసీ కార్యవర్గ కూర్పు

## మంత్రివర్గ విస్తరణకుకూడా రాహుల్ ఓకే

## టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ వెల్లడి

**న్యూఢిల్లీ, మే 26 :** ఒకటెండు రోజుల్లో టీపీసీసీ కార్యవర్గ ప్రకటన ఉంటుందని అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన.. కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతో భేటీ- అయ్యారు. సతీసమేతంగా రాహుల్‌ని కలిశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కేబినెట్‌లో బీసీలకు తగిన ప్రాతినిధ్యం ఉండాలని కోరినట్లు చెప్పారు. కేబినెట్ కూర్పుపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని రాహుల్ చెప్పారన్నారు. రాష్ట్రానికి సంబంధించి కొన్ని విషయాలపై చర్చించినట్లు తెలిపారు. పార్టీ సంస్థాగత నిర్మాణం, జై బాపు, జై భీమ్ కార్యక్రమాల గురించి ఆయనకు వివరించినట్లు చెప్పారు. దేశ రాజధాని ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఓబీసీలతో ప్రత్యేక సమావేశం నిర్వహించింది. ఈ సమావేశానికి తెలంగాణ కాంగ్రెస్ ప్రదేశ్ కమిటీ- అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సాయంత్రం కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీని కుటుంబ సమేతంగా కలిశారు. రాహుల్ గాంధీని కుటుంబ సమేతంగా మర్యాదపూర్వకంగా కలిశానని తెలిపారు. తెలంగాణకి సంబంధించిన కొన్ని అంశాలపై రాహుల్‌కి వివరించాను.. అలాగే, వీలైనంత త్వరగా రాష్ట్ర కేబినెట్ కూర్పు చేయాలని మనవి చేశాను.. త్వరలోనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.. మంత్రివర్గ విస్తరణతో పాటు త్వరలోనే పీసీసీ కమిటీల ప్రకటన ఉంటుంది అన్నారు. అయితే, రాష్ట్ర కేబినెట్ విస్తరణ విషయంలో అధిష్టానానికి మేం మా అభిప్రాయం చెప్పామని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. మంత్రి వర్గ విస్తరణలో బీసీలకు ప్రాతినిధ్యం ఉండాలని కోరుతున్నాం.. రాష్ట్రానికి సంబంధించిన అన్ని అంశాలు.. కేసి వేణుగోపాల్ పార్టీ అధిష్టాన పెద్దలతో మాట్లాడుతున్నారు.. ఒకట్రెండు రోజుల్లో పీసీసీ కార్యవర్గ ప్రకటన ఉంటుందని మహేష్ గౌడ్ వెల్లడించారు.



## ఉప ఎన్నికలు వస్తే గద్వాల్‌లో

# మనదే విజయం

## ఎవరిని నిలబెట్టినా భారీ మెజార్టీతో గెలుస్తాం

## గద్వాల నుంచి పలువురు బిఆర్ఎస్‌లో చేరిక

## కండువా కప్పి ఆహ్వానించిన కెటిఆర్

**హైదరాబాద్, మే 26:** తెలంగాణలో ఉప ఎన్నికలు వస్తే గద్వాల్‌లో మళ్లీ గులాబీ జెండా ఎగరవేస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ధీమా వ్యక్తం చేశారు. 200 జెట్‌స్పీడ్‌తో తాము గెలవడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. గద్వాలకు చెందిన పలువురు బిఆర్ఎస్‌లో చేరగా వారికి కెటిఆర్ స్వగతం పలికారు. ఈసందర్భంగా సోమవారం తెలంగాణ భవన్‌లో మీడియాతో కేటీఆర్ మాట్లాడారు. రు-ణమాఫీ పూర్తిగా అమలు చేయకుండా రేవంత్ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటుందని విమర్శలు చేశారు. ఈ శతాబ్దపు అతి పెద్ద మోసం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అభయ హస్తమని మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన తర్వాత పదేళ్ల తమ హయాంలో రాష్ట్రానికి బలమైన పునాది వేశామని ఉద్ఘాటించారు. దిక్కుమాలిన కాంగ్రెస్ పార్టీని పాలమూరు ప్రజలు నమ్మి బొక్కబోర్ల పడ్డారని చెప్పారు. ఇంకా ఎన్ని రోజులు చూడాలి కాంగ్రెస్ దరిద్రాన్ని అని రాష్ట్ర ప్రజలు బాధపడుతున్నారని మాజీ మంత్రి కేటీఆర్ చెప్పుకొచ్చారు. పదిమంది నేతలు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వెళ్లారని.. వారికి కర్రు కాల్చివాత పెట్టాలని హెచ్చరించారు మాజీ మంత్రి కేటీఆర్. మనతోనే ఉండి మనకే వెన్నుపోటు- పొడిచి వెళ్లిపోయారని మండిపడ్డారు. పార్టీ మారిన పదిమంది ఎమ్మెల్యేలకు తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. నాడు నీళ్లు, నిధులు , నియామకాల కోసం ఉద్యమం చేశామని గుర్తుచేశారు. నేడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత నిందలు, దందాలు, చందాలు చేస్తున్నారని ఆరోపించారు. రుణమాఫీపై సీఎం రేవంత్‌రెడ్డి చాలాసార్లు మాట మార్చారని మండిపడ్డారు. అపరిచితుడు చిత్రంలోని రాము, రెమోలాగా రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని విమర్శించారు. జూన్ మాసంలో బీఆర్ఎస్ మెంబర్ షిప్ ప్రారంభిస్తామని ప్రకటించారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు కొత్త కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మన పార్టీ నుంచి వెళ్లిన పది మంది ఎమ్మెల్యేలను ఉప ఎన్నికల్లో పండబెట్టి తొక్కే విదంగా ఓడించాలి.. మీ ఆవేశం చూస్తుంటే రాబోయే గద్వాల ఉప ఎన్నికల్లో మనం సామాన్య వ్యక్తిని పెట్టినా గెలుస్తాం అన్నారు.. ఈ శతాబ్దపు అతి పెద్ద మోసం కాంగ్రెస్ ఇచ్చిన అభయహస్తం హామీ అని ఎద్దేవా చేశారు. ఎన్ని రోజులు చూడాలి ఈ కాంగ్రెస్ దరిద్రాన్ని అని అందరూ అడుగుతున్నారు అని కేటీఆర్ చెప్పుకొచ్చారు. ఇక, గతంలో నీళు ,, నిధులు, నియామకాలు అని మనం పని చేస్తే కాంగ్రెస్ పార్టీ నిందలు, దందాలు, చందాలు అని పని చేస్తుంది అని కేటీఆర్ తెలిపారు. ముఖ్యమంత్రి మాటలు వింటుంటే ఆయన మానసిక స్థితి మీద అనుమానం కలుగుతుంది అని పేర్కొన్నారు. అప్పులు పుట్టట్లేదు అంటాడు ఆయనే లక్ష యాభై కోట్ల అప్పు చేసిన అంటాడు.. మరో మూడేండ్లు ఈ దరిద్రం అనుభవించాల్సిందే.. రాబోయే ఏ ఎన్నికలు అయినా కారు గుర్తును గెలిపించాల్సిందే అని కోరారు. కేసీఆర్ ముందే చెప్పినా మనం మోసపోయాం.. జూన్ లో మెంబర్‌షిప్ ప్రారంభం చేసుకుందాం.. గ్రామ స్థాయి నుంచి పార్టీని డెవలప్ చేసుకుందాం అని కేటీఆర్ పిలుపునిచ్చారు.

# కవిత లేఖ ఎఫెక్ట్

## బీజేపీపై విమర్శలకు దిగిన కేటీఆర్

## చర్లపల్లి రైల్వే స్టేషన్, ఢిల్లీ విమానాశ్రాయలపై పోస్ట్



**హైదరాబాద్, మే 26:** బీజేపీని ఎందుకు విమర్శించటం లేదని పార్టీ మహిళా నేత.. మరో పక్క సొంత చెల్లెలైన కల్వకుంట్ల కవిత లేఖాస్త్రం సంధించడంతో.. దాని ప్రభావమో ఏమో కానీ... బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సోమవారం బీజేపీని టార్గెట్ చేశారు. చర్లపల్లి రైల్వే స్టేషన్, ఢిల్లీ విమానాశ్రయం వీడియోలు పెట్టి సోషల్ మీడియాలో సెటైర్లు వేశారు. హైదరాబాద్‌లో రూ.430 కోట్లు-ఖర్చు పెట్టి కట్టిన చర్లపల్లి రైల్వే స్టేషన్ అయినా, లేదా ఢిల్లీ విమానాశ్రయం పైకప్పులైనా, బిజెపి మార్క్ చాటిచెప్పటానికి ఒక సాధారణ వర్షం సరిపోతుంది. అంటూ ఎద్దేవా చేశారు. గతేడాది ఢిల్లీ ఎయిర్ పోర్ట్‌లో ఊడిపోయిన పైకప్పు ఇదే కాదా? అంటూ అప్పటి వీడియో పోస్ట్ చేసిన కేటీఆర్.. చర్లపల్లి రైల్వే స్టేషన్లో పై కప్పు రేకులు ఊడిపడుతున్న వీడియో కూడా జతచేసి కామెంట్ చేశారు. వీటన్నింటినీ కూల్చివేసేందుకు ఒకే ఒక వర్షం పట్టిందన్నారు. వాళ్లు సరిగ్గా పైకప్పును కూడా నిర్మించలేకపోవడం విచారకరం. కానీ.. కాళేశ్వరం గురించి కామెంట్లు- చేయాలనుకుంటు-న్నారని ఎద్దేవా చేశారు. బిజెపి ప్రవేశపెట్టిన షేప్‌షిఫ్టర్ పైకప్పుల అద్భుతమైన కొత్త మోడల్‌ను ఏ ఏజెన్సీ నిర్వహిస్తోందనని నేను ఆశ్చర్యపోతున్నాను?! అంటూ కామెంట్ చేశారు కేటీఆర్. ఈ మేరకు ఆయన తన సోషల్ మీడియా అకౌంట్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

# ట్రాఫిక్ విధుల్లో ట్రాన్స్‌జెండర్ల తీరు భేష్

- అవకాశమిస్తే రాణిస్తామని నిరూపించారు
- సచివాలయంలో ట్రాన్స్‌జెండర్లతో మంత్రి సీతక్క బేటీ





**హైదరాబాద్, మే 26:** ట్రాఫిక్ అసిస్టెంట్లుగా విధులు నిర్వర్తిస్తున్న ట్రాన్స్ జెండర్లతో మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క సచివాలయంలో సమావేశం అయ్యారు. ఈ మీటింగ్ కు హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనిత రామచంద్రన్ తో పాటు- ఇతర ఉన్నతాధికారులు హాజరు అయ్యారు. గత ఆరు నెలల క్రితం ప్రయోగాత్మకంగా 44 మందిని ట్రాఫిక్ అసిస్టెంట్లుగా ట్రాన్స్ జెండర్లను తెలంగాణ ప్రభుత్వం నియమించింది. దేశంలో మొట్ట మొదటిసారిగా ట్రాఫిక్ అసిస్టెంట్గా ట్రాన్స్ జెండర్లను తీసుకుంది. కేవలం పది రోజుల్లోనే ట్రాఫిక్ అసిస్టెంట్లుగా ట్రాన్స్ జెండర్ను నియమించి తెలంగాణ సర్కార్ రికార్డు సృష్టించింది. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ట్రాన్స్ జెండర్లు అంటే సమాజంలో చిన్న చూపు ఉందన్నారు. కానీ దాన్ని అధిగమించి ట్రాఫిక్ అసిస్టెంట్లుగా ట్రాన్స్ జెండర్లు తమ సత్తాను చాటారు.. ట్రాన్స్ జెండర్లకు అవకాశాలు కల్పిస్తే రాణిస్తామని ట్రాఫిక్ అసిస్టెంట్లు నిరూపించారు.. గత ఆరు నెలల్లో సకాలంలో విధులకు హాజరై తమ అంకిత భావాన్ని ప్రదర్శించారని తెలిపారు. ఎంతో క్లిష్టమైన ట్రాఫిక్ డ్యూటీని క్రమశిక్షణతో వహిస్తున్నారు.. ప్రతి ఒక్కరిలో సమర్థత ఉంటుందని ట్రాఫిక్ అసిస్టెంట్లుగా పని చేస్తున్న ట్రాన్స్ జెండర్లు గొప్ప ఉదాహరణగా నిలుస్తున్నారు.. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలోని ట్రాఫిక్ అసిస్టెంట్లు-గా ట్రాన్స్ జెండర్లను నియమించాం.. ఈ విషయాన్ని కేంద్ర మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రాజస్థాన్ లోని ఉదయపూర్ లో నిర్వహించిన చింతన్ శివిర్ లో నేను ప్రత్యేకంగా ప్రస్తావించాను అని మంత్రి సీతక్క వెల్లడించారు. ఇక, తెలంగాణ మోడల్ ను ఆదర్శంగా తీసుకుని ఇతర రాష్ట్రాలు కూడా ఫాలో అవుతున్నాయని మంత్రి సీతక్క తెలిపారు. దేశానికి ఆదర్శంగా తెలంగాణ నిలుస్తోంది.. ట్రాఫిక్ అసిస్టెంట్లుగా ట్రాన్స్ జెండర్లు తమను తాము నిరూపించుకున్నారు.. పోలీస్ శాఖలోనే కాకుండా ఇతర శాఖలో కూడా ట్రాన్స్ జెండర్లను నియమించే ఆలోచనతో సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారు.. ఎక్కడ ట్రాన్స్ జెండర్ల మీద వివక్షత లేకుండా అన్ని రంగాల్లో వారికి అవకాశాలు కల్పిస్తాము అన్నారు. ట్రాన్స్ జెండర్లందరికీ ట్రాఫిక్ అసిస్టెంట్లు ఆదర్శంగా నిలుస్తున్నారు.. వీరిని స్ఫూర్తిగా తీసుకుని మరింత మంది గౌరవప్రద ఉద్యోగాలు చేసేందుకు ముందుకు రావాలి అని మంత్రి పిలుపునిచ్చారు. పోలీస్ డ్రెస్ లో ట్రాన్స్ జెండర్లను చూసి సామాన్యులు సెల్యూట్ చేస్తున్నారు.. ఒకప్పుడు అవమానాలు ఎదుర్కొన్న ట్రాన్స్ జెండర్లు ఇప్పుడు అపూర్వ గౌరవాన్ని అందుకుంటున్నారు అని చెప్పుకొచ్చారు. సీఎం ఇచ్చే అవకాశాలను ట్రాన్స్ జెండర్లు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సీతక్క తెలిపారు.

# పెరుగుతున్న కరోనా కేసులు

## కేరళలో 400 దాటిని కేసుల సంఖ్య



**న్యూఢిల్లీ, మే 26:** దేశంలో మరోసారి కరోనావైరస్ కలకలం సృష్టిస్తోంది. దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో కొత్త కేసులు నమోదవుతున్నాయి. దీంతో సర్వత్రా ఆందోళన నెలకొంది. అన్ని రాష్ట్రాలు కరోన పట్ల జాగ్రత్తలు తీసుకుంటున్నాయి. దిల్లీలో ప్రస్తుతం 104 మంది వైరస్‌తో బాధపడుతున్నారు. ఒక వారంలోనే 99 మంది దీని బారినపడటం ఆందోళన కలిగిస్తోంది. కేరళలో కేసుల సంఖ్య 400 దాటింది. దేశవ్యాప్తంగా క్రియాశీల కేసుల సంఖ్య 1009గా ఉండగా.. వారం వ్యవధిలో 750 మందికి కొత్తగా కరోనా సోకిందని సోమవారం ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. కేసులపరంగా కేరళ మొదటి స్థానంలో ఉండగా.. తర్వాత మహారాష్ట్ర, దిల్లీ, గుజరాత్, కర్ణాటక, ఉత్తర్‌ప్రదేశ్, పశ్చిమబెంగాల్‌లో వైరస్ తీవ్రత కనిపిస్తోంది. తాజాగా బిహార్‌లో తొలి కేసు నమోదైంది. కేసులు నమోదవుతున్నప్పటికీ.. తీవ్రత తక్కువేనని ఇటీవల కేంద్ర ఆరోగ్యశాఖ పేర్కొంది. అయినా అప్రమత్తంగా ఉంటూ పరిస్థితులను పర్యవేక్షిస్తున్నామని తెలిపిన సంగతి తెలిసిందే. ఇటీవల ఆసియా దేశాలు మరీ ముఖ్యంగా హాంకాంగ్, సింగపూర్, థాయ్‌లాండ్‌తోపాటు చైనాలోనూ వ్యాప్తి విపరీతంగా ఉంది. వారానికి వేల సంఖ్యలో కేసులు వెలుగు చూస్తున్నాయి. వైరస్ వ్యాప్తికి జేఎన్. 1 వేరియంట్, దాని ఉపరకాలే కారణంగా అధికారులు చెబుతున్నారు. జేఎన్. 1 ఉపరకాలైన ఎల్ఎఫ్. 7, ఎన్‌బీ. 1. 8 వేరియంట్ల వ్యాప్తి అధికంగా ఉందని ఇటీ-వల సింగపూర్ ఆరోగ్యశాఖ తెలిపింది. జ్వరం, ముక్కు కారడం, గొంతునొప్పి, తలనొప్పి, నీరసం వంటి స్వల్ప లక్షణాలు కనిపిస్తున్నాయని, బాధితులు నాలుగు రోజుల్లో కోలుకుంటు-న్నారని వైద్య నిపుణులు వెల్లడించారు. అవే ఉపరకాలను భారత్‌లో గుర్తించినట్లు ఇటీవల ఇండియన్ సార్స్‌కోవ్-2 జీనోమిక్స్ కన్సార్టియంగత వారం వెల్లడించిన సంగతి తెలిసిందే.

# భారత్‌ను ద్వేషించడమే పాక్ పని

- మనకు హాని కలిగించే చర్యలతో సరి
- భారత విభజన తరవాత పాక్ సాధించింది ఇదే
- పేదరిక నిర్మూలన, ఆర్థికాభివృద్ధిపై భారత్ దృష్టి
- గుజరాత్ పర్యటనలో మరోమారు పాక్‌పై ప్రధాని విమర్శలు



గాంధీనగర్, మే 26: భారత్‌ను ద్వేషించడం, మనకు హానికలిగించే మార్గాల గురించి ఆలోచించడ మే పాకిస్తాన్ ముందున్న లక్ష్యమని ప్రధాని మోడీ మండిపడ్డారు. గుజరాత్ పర్యటనలో పాకిస్థాన్‌పై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆ దేశం ఏకైక లక్ష్యం అదేనని అన్నారు. భారత్ మాత్రం దేశంలోని పేదరికాన్ని నిర్మూలించి ఆర్థికాభివృద్ధి సాధించే లక్ష్యంతో ముందుకెళ్తోందన్నారు. సోమవారం గుజరాత్‌లోని దాహోద్‌లో రూ. 24వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు. ఇటీవల భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌ను ప్రశంసించిన ప్రధాని.. మన సోదరీమణుల సిందూరాన్ని తుడిచిపెట్టే దుస్సాహసానికి ఒడిగట్టిన వారి ముగింపు దగ్గరపడినట్లేనని తెలిసేలా చేశామన్నారు. దేశ విభజన తర్వాత ఏర్పాటైన పాకిస్థాన్ భారత్ పట్ల ద్వేషంతో బతుకుతోందని.. మనకు హాని చేయాలనుకుంటోందని మండిపడ్డారు. కానీ, భారత్ మాత్రం పేదరిక నిర్మూలన, ఆర్థికాభివృద్ధి సాధించడం, అభివృద్ధి చెందిన దేశంగా ఎదగడమే లక్ష్యంగా నిర్దేశించుకొని ముందుకెళ్తోందని చెప్పారు. 2014లో ఇదేరోజు తొలిసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టానని నరేంద్రమోదీ గుర్తుచేసుకున్నారు. తొలుత గుజరాత్ ప్రజలు తనను ఆశీర్వదించారని, తర్వాత కోట్లాది మంది భారతీయులు ఆశీస్సులు అందించారని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో భాజపా నేతలు ఆయన్ను ఘనంగా సత్కరించారు. ఈ పర్యటనలో దాహోద్‌లో వేల కోట్లు- రూపాయల అభివృద్ధి ప్రాజెక్టులను ప్రధాని మోదీ ప్రారంభించారు. వెరావల్-అహ్మదాబాద్ మధ్య వందే భారత్ ఎక్స్‌ప్రెస్, వల్సాద్-దాహోద్‌ల మధ్య ఎక్స్‌ప్రెస్ రైలుకు జెండా ఊపారు. ఎలక్ట్రిక్ లోకోమోటివ్ తయారీ కేంద్రాన్ని ప్రారంభించారు. 'దేశాన్ని వికసిత్ భారత్ దిశగా మార్చేందుకు 140 కోట్ల మంది ప్రజలు ఐక్యంగా పనిచేస్తున్నారు. ఈ 11 ఏళ్లలో ఎన్నో నిర్ణయాలు తీసుకున్నాం. దశాబ్దాల నాటి సంకెళ్లను బద్దలు కొట్టి, దేశాన్ని తయారీ కేంద్రంగా మార్చుతున్నాం. కార్లు, ఫోన్లు, బొమ్మలు, ఆయుధాలు ఎగుమతి చేస్తున్నాం. మూడు సంవత్సరాల క్రితం ఈ ప్లాంట్‌కు శంకుస్థాపన చేశాను. దీనిపై ఎన్నో విమర్శలు వినిపించాయి. ఎన్నికల సమయం కాబట్టి ప్లాంట్‌కు పునాది వేశారు కానీ ఏ నిర్మాణాలు చేపట్టరని విమర్శించారు. కానీ ఈ రోజు ఇక్కడ ఎలక్ట్రిక్ లోకోమోటివ్ తయారైంది. అది మనకు కనిపిస్తోందని మోదీ అన్నారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతం అయిన తర్వాత, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేడు తన సొంత రాష్ట్రం గుజరాత్ లో పర్యటిస్తున్నారు. ఆయన రూ. 77 వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఐదు నగరాల్లో నాలుగు రోడ్ షోలు, మూడు బహిరంగ సభల్లో ప్రధాని ప్రసంగించ నున్నారు. దీనితో పాటు-, 'మేక్ ఇన్ ఇండియా' కింద, దాహోద్‌లో రూ. 21 వేల కోట్లకు పైగా వ్యయంతో ఏర్పాటు- చేసిన రైల్వే ఉత్పత్తి యూనిట్‌ను ఆయన ప్రారంభించారు. తన రెండు రోజుల పర్యటనలో మొదటి రోజున, ప్రధాని వడోదర, భుజ్, అహ్మదాబాద్‌లలో రోడ్ షోలు నిర్వహించనున్నారు. సోమనాథ్-అహ్మదాబాద్ వందే భారత్ రైలును ప్రధాని జెండా ఊపి ప్రారంభించారు. ఆపరేషన్ సిందూర్ సైనిక చర్య కాదని అన్నారు. ఇది మన భారతీయుల సంస్కృతి, భావాల వ్యక్తీకరణ. ఉగ్రవాదాన్ని వ్యాప్తి చేసే వారు మోడీతో పోటీ- పడటం ఎంత కష్టమో కలలో కూడా ఊహించి ఉండరు. పిల్లల ముందే తండ్రిని కాల్చి చంపారు. ఈరోజు కూడా ఆ ఫోటోలు చూసినప్పుడు నా రక్తం మరిగిపోతుంది. ఇది 140 కోట్ల మంది భారతీయులకు సవాలు విసిరింది. కాబట్టి మోడీ దేశస్థులు అతనికి ఇచ్చిన పనిని చేశాడు. మోడీ తన త్రివిధ సైన్యాలకు స్వేచ్ఛా హస్తం ఇచ్చారు. మన సైన్యం గత కొన్ని దశాబ్దాలుగా ప్రపంచం చూడనిది చేసింది. సరిహద్దు వెంబడి పనిచేస్తున్న తొమ్మిది అతిపెద్ద ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసింది. ఏప్రిల్ 22వ తేదీన పాక్ ఆడిన ఆటను మే 6వ తేదీ రాత్రి 22 నిమిషాల్లోనే మేము నాశనం చేసాము. కానీ పాకిస్తాన్ సైన్యం సాహసోపేతంగా వ్యవహరించినప్పుడు, మన సైన్యం పాకిస్తాన్ సైన్యాన్ని ఓడించింది అని మోడీ అన్నారు. అనంతరం రైల్వేమంత్రి అశ్వినీ వైష్ణవ్ మాట్లాడుతూ.. 2022లో ఆధునిక ఎలక్ట్రిక్ ఇంజిన్లను తయారు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. 2023లో ఆ దిశగా పని మొదలైంది. ఇప్పుడు ఆ ఫ్యాక్టరీ సిద్ధమైందని వెల్లడించారు. వేదికవద్దకు చేరుకోవడానికి ముందు మోదీ ర్యాలీలో పాల్గొన్నారు. ప్రజలకు అభివాదం చేశారు. ఆ ర్యాలీలో కర్నల్ సోఫియా ఖరేషీ కుటుంబం పాల్గొంది. వారు మోదీపై పూలు చల్లి ఘనస్వాగతం పలికారు. ఆపరేషన్ సిందూర్ వివరాలను మీడియాకు వివరించడంతో సోఫియా పేరు వార్తల్లో నిలిచిన సంగతి తెలిసిందే.

# కాళేశ్వరంలో ముగింపునకు పుష్కరాలు

### చివరిరోజు భారీగా తరలివచ్చిన భక్తులు



**కాళేశ్వరం, మే 26:** కాళేశ్వరంలో సరస్వతి పుష్కరాలు ఘనంగా సాగుతున్నాయి. సోమవారంతో పుష్కరాలు ముగియనున్నాయి. దీంతో చివరి రోజైన సోమవారం భక్తుల రద్దీ నెలకొంది. పవిత్ర త్రివేణి సంగమంలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. అనంతరం కాళేశ్వర ముక్తేశ్వరస్వామిని దర్శించుకుంటున్నారు. ముగింపు వేడుకలను అట్టహాసంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు- చేస్తున్నారు. తెలంగాణలో సరస్వతి నది పుష్కరాలు మే 15న ప్రారంభమైన సంగతి తెలిసిందే. కాళేశ్వరంలో ఆధ్యాత్మికతతో శోభిల్లిన సరస్వతి పుష్కరాలు నేటితో ముగియనున్నాయి. త్రివేణి సంగమం వద్ద పుణ్యస్నానాల కోసం వేలాదిమంది భక్తులు పోటెత్తారు. వేకువజాము నుంచే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, చత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుండి భక్తులు తరలివచ్చారు. భక్తులు త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించి నదిమాతకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. పలువురు దంపతులు కలిసి త్రిగుణాత్మక నదుల సాన్నిధ్యంలో స్నానం చేసి పుణ్యఫలాన్ని అందుకుంటు-న్నారు. తీరం వెంట సైకత లింగాలను ఏర్పాటు- చేసి భక్తులు ప్రత్యేక పూజలు చేస్తున్నారు. అలాగే, పితృదేవతలకు శ్రాద్ధకర్మలతో తీరాన్ని పరిపూర్ణంగా అలాగే పుష్కరాల ముగింపు సందర్భంగా పూజారులు చండీ హోమాన్ని నిర్వహించనున్నారు. చివరి రోజు కావడంతో అధికారులు భారీగా భక్తుల రాకను ఊహించి ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లు- చేశారు. సరస్వతీ మాత, శుభానందదేవి అమ్మవారుల దర్శనార్థం లక్షలాది మంది భక్తులు తరలివచ్చారు. ఒకవైపు భక్తి భావన, మరోవైపు భక్తుల ఉత్సాహంతో కాళేశ్వరం పుష్కర క్షేత్రంగా ప్రకాశించింది.

# చురుకుగా కదులుతున్న నైరుతి

### బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే ఛాన్స్

**హైదరాబాద్, మే 26:** నైరుతి రుతుపవనాలు చురుకుగా కదులుతున్నాయి. ప్రస్తుతం రుతుపవనాలు లక్షద్వీప్, కేరళ రాష్ట్రంలో పూర్తిగా.. కర్ణాటక, తమిళనాడులోని కొన్ని ప్రాంతాల్లో విస్తరించాయి. వచ్చే రెండ్రోజుల్లో మధ్య అరేబియన్ సముద్రంలోని కొన్ని ప్రాంతాలు, గోవా, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్‌లోని మరికొన్ని ప్రాంతాలకు విస్తరించే అవకాశం ఉన్నదని వాతావరణశాఖ తెలిపింది. దక్షిణ కొంకణ్ తీరంలో రత్నగిరి, దాపోలి మధ్యలో వాయుగుండం తీరం దాటే అవకాశమున్నట్టు పేర్కొన్నది. 27న పశ్చిమ మధ్య, సమీప ఉత్తర బంగాళాఖాతం ప్రాంతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశమున్నట్టు వివరించింది. ఆదివారం ఉమ్మడి ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అకక్కడక్కడ ఉరుములు, మెరుపులతో గంటకు 30నుంచి 40 కిలోమీటర్ల ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసినట్టు పేర్కొన్నది. సోమ, మంగళవారాల్లో కొన్ని చోట్ల భారీ వర్షాలు కురవడంతోపాటు-, పలు ప్రాంతాల్లో పిడుగులు పడేఅవకాశం ఉండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. మరోవైపు అరేబియా సముద్రంలోని వాయుగుండం, ఉత్తర బంగాళాఖాతంలో ఏర్పడే అల్పపీడనం ప్రభావంతో ఏపీలో మూడ్రోజులు భారీ వర్షాలతోపాటు, సముద్రతీరం వెంబడి గంటకు 40-50కి.మీ వేగంతో ఈదురుగాలులు వీస్తాయని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. కాగా ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలంలో అత్యధికంగా 12.52సెం.మీ వర్షపాతం నమోదైంది.


## సంపాదకీయం



# ధాన్యం కొనుగోళ్లు మిథ్య!

తెలుగు రాష్ట్రాల్లో ఇటీవల కురిసిన అకాల వర్షానికి పలుచోట్ల ధాన్యం తడిసి ముద్దయింది. అనేక ప్రాంతాల్లో కల్లాల్లో ఆరబోసిన ధాన్యం కుప్పలు పూర్తిగా తడిసిపోయాయి. ధాన్యం కొనుగోళ్లలో ఆలస్యం కారణంగా తడిసి ముద్దవ్వడంతో ఇప్పుడు కొనుగోళ్లకు మళ్లీ ఆందోళన చేయాల్సిన దుస్థితి ఏర్పడింది. ఏటా ఇదే పరిస్థితి ఉంటోంది. శాశ్వతంగా ధాన్యం సేకరించే విధానం అమలుకావడం లేదు. పండించిన పంటలు అమ్ముకోవడం కూడా గగనంగా మారుతోంది.ప్రభుత్వాలు నతుల చెప్పడమే తప్ప రైతులకు అండగా నిలవడం లేదు. ఇక మద్దతు ధరల మాట సరేసరి. ఇదే అదనుగా దళారుల మోసాలకు రైతులు చిత్తవు తున్నారు. పండించిన పంటలను మద్దతు ధరలకు గ్యారెంటీగా కొనుగోలు చేస్తారన్న గ్యారెంటీ లేదు. సీజన్ వచ్చి దాదాపు నెల రోజులుకావస్తున్నా కొనుగోళ్ల పంచాయితీ జరుగుతోందే తప్ప ధాన్య కాంటాల కెక్కడం లేద. రకరకాల కారణాలతో కొర్రీలుపెడుతున్న మార్కెట్ అధికారులు, తడిసిన ధాన్యం వైపు చూడడం లేదు. కనీసం ధాన్యం తేమగా ఉన్నా తీసుకోవడం లేదు. వాతావరణంలో మార్పులతో ధాన్యం తేమ ఎక్కుతోంది. పొడి ధాన్యం కోసం ఆరబోస్తే తడిసిపోయింది. పలుచోట్ల ధాన్యం కొట్టుకు పోయి. నానా రకాలుగా తంటాలు పడుతున్నరైతులను ఆదుకునేలా కార్యాచరణ చేయకుండా నేతలు రాజకీయాలు చేస్తున్నారు. కొనుగోళ్లలో ఆలస్యం చేస్తున్న అధికారుల నిర్లక్ష్యం వల్లే తమ ధాన్యం తడిసిపోయిందని వారు ఆరోపిస్తున్నారు.దీనికితోడు రుతుపవనాలు ముందే పలకరించడంతో వాతావరణం చల్లబడింది. ధాన్యంలో తేమకు కారణం అవుతోంది. అక్కడక్కడా వర్షాలు కూడా ధాన్యం తడవడానికి కారణమయ్యింది. దీనికితోడు సకాలంలో ధాన్యం కొనుగోలు చేయడం లేదు. అందువల్లే ఈ దుస్థితి ఏర్పడింది. తమకు న్యాయం చేయాలంటూ రోడ్డు ఎక్కి నిరసన వ్యక్తం చేస్తున్న రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమాధానం ఇచ్చుకోవాలి. పరస్పర విమర్శలు,ఆందోళనలతో రైతులను మోసం చేసే యత్నాలను కట్టిపెట్టాలి. ఇకపోతే తెలంగాణలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల ఆహారధాన్యాల ఉత్పత్తి పెరిగిందని సిఎం రేవంత్ రెడ్డి ఇటీవల నీతి ఆయోగ్ సమావేశలోనూ ప్రకటించారు. వరిధాన్యం ఉత్పత్తితో దేశానికే ధాన్యాగారంగా మారింది. ఆహారపంటల ఉత్పత్తిలో దేశంలో పంజాబ్ తర్వాత తెలంగాణ నిలిచిందని కేంద్రం కూడా ఒప్పుకుంది. అయితే ఆహారధాన్యాల ఉత్పత్తిలో రైతులు పడుతున్న కష్టాలను ప్రభుత్వాలు ఏనాడూ గుర్తించడం లేదు. ఇకపోతే స్థాయికి మించి ఉత్పత్తి జరిగినప్పుడు వాటినేం చేయాలన్నది కేంద్రమే ఆలోచించాలి. వరిధాన్యాన్నే తీసుకుంటే.. దక్షిణాది రాష్ట్రాల్లోనే బియ్యాన్ని ఆహారంగా ఎక్కువగా తీసుకుంటారు. ఉత్తర భారతంలో గోధుమ ప్రధాన ఆహారం. దేశీయ అవసరాలకు మించి వరిధాన్యం ఉత్పత్తి అయినప్పుడు ఆ ధాన్యాన్ని ఎగుమతి చేయటం ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలి. అనేక దేశాలు అన్నం కోసం అల్లాడుతున్నాయి. మనదేశంలో కూడా చాలామందికి నేటికీ తిండిగింజలకు నోచుకోవడం లేదు. వరిధాన్యం ఉపయోగించుకునేందుకు వ్యవసాయా ధారిత పరిశ్రమలు నెలకొల్పాలి. ఇవేవీ చేయకుండానే ఇప్పటికే నిల్వలు పేరుకుపోయాయని, అవసరాని కన్నా ఉత్పత్తి ఎక్కువ ఉంటే తామేమీ చేయలేమని చేతులెత్తేయటం బాధ్యతారాహిత్యమే కాగలదు. ధాన్యం సేకరణలో విస్పష్ట విదానం ఉండాలి. తెలంగాణ, ఇప్పుడిప్పుడే కష్టాల నుంచి గ్టటెక్కుతున్నది. గతంలో 40 లక్షల ఎకరాలకు మించని సాగు భూమి, నేడు కోటి 20 లక్షల ఎకరాలకు చేరుకున్నది. ఈ నేపథ్యంలోనే తెలంగాణలో ప్రధాన పంట అయిన వరి దిగుబడి రికార్డు స్థాయిలో వచ్చింది. రాష్ట్ర అవసరాలనే తీసుకుంటే ఒక పంటలో వచ్చే ధాన్యమే సరిపోతుంది. మిగతా ధాన్యాన్ని కొనాల్సిన బాధ్యత కేంద్రానిదే కాగలదు. ధాన్యం కొనుగోళ్లలో ఉన్న తిరకాసును పక్కన పెట్టాలి. కేంద్ర, రాష్ట్రాల మధ్య సంబంధాలు తీవ్ర ఘర్షణపూరితంగా మారకుండా చూసుకోవాలి. ఎపిలోనూ ధాన్యం కొనుగోళ్ల కోసం రైతులు నానా అగచాట్లు పడుతున్నారు. ఈ క్రమంలో కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు నత్తనడకన సాగుతున్నాయి. కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చి 20 రోజులైనా లారీలు రావడం లేదనే సాకుతో కాంటా వేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ యాసంగి సీజన్‌లో ప్రభుత్వం మండలాల వారీగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది. అయితే ఏ ఒక్క కేంద్రంలోనూ కొనుగోళ్లు సక్రమంగా జరగకపోవడంతో రైతులు రోజుల తరబడి అక్కడే పడిగాపులుకాస్తున్నారు. సరిపడా గన్నీ బ్యాగులు లేవని, కొనుగోలు చేసిన ధాన్యం లోడింగ్ కోసం లారీలు రావడం లేదని నిర్వాహకులు సాకులు చెప్తుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. కొనుగోలు కేంద్రాల్లో పక్షపాతం చూపిస్తూ.. నిర్వాహకులు తమకు అనుకూలంగా ఉన్న వారి ధాన్యం ముందుగా కాంటా వేసి.. మిగతా వారిని పట్టించుకోవడం లేదని,పైగా తేమశాతం పేరుతో సాకులు చెప్తూ నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు చొరవ చూపి ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని కోరుతున్నారు. నిజానికి ఏటా కనిపించే సమస్యలే. కానీ పక్కాగా చర్యలు మాత్రం తీసుకోవడం లేదు. మిల్లర్లు, దళారులు,ప్రభుత్వ అధికారులు అందరూ రైతు దోపిడీలో భాగస్వాములే కావడం దారుణం.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శుక్రవారం
23 మే 2025







# 'నంబాల' ఎన్‌కౌంటర్! నమ్మక ద్రోహులపైనే!

- పట్టుకుని కాల్చిచంపారు
- 35 మంది మావోయిస్టులు.. 60 గంటల పోరాటం..
- 28 మంది ఉద్యమ సహచరులను కోల్పోయాం
- సరెండరైన వారే.. సమాచారమిచ్చారు
- ఎన్ కౌంటర్ కు ముందురోజే.. ఉద్యమజంట ఉప్పందించింది
- కలకలం రేపుతున్న మావోయిస్టుల 'సంచలన లేఖ'


भारत की कम्युनिस्ट पार्टी (माओवादी)
दंडकारण्य स्पेशल जोनल कमेटी
प्रेस वक्तव्य
25 मई, 2025



**'నమ్మకద్రోహులు' ఇచ్చిన సమాచారంతోనే కామ్రేడ్ 'నంబళ్ల కేశవ్ రావు' అలియాస్ బసవరాజ్ హత్య జరిగిందని.. మావోయిస్టు పార్టీ దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ ప్రకటించింది. ఉద్యమ సహచరులే ఉప్పందించారని, కేశవరావు భద్రతలో ప్రధాన పాత్ర పోషించిన వ్యక్తులు పోలీసులకు లొంగిపోయి ఆయన సమాచారాన్ని అందించారని ఆరోపించింది.**

- నేటి సాక్షి, తెలంగాణ బ్యూరో చీఫ్ (రాధారపు నర్సయ్య):

## 35 మంది.. 60 గంటల పోరాటం

కేశవరావుతో పాటు ఉన్న 35 మంది మావోయిస్టులు 60 గంటల పాటు పోరాడారని, చివరకు కేశవరావును పట్టుకొని కాల్చిచంపారని తెలిపారు. బసవరాజ్ స్మృతిలో ప్రపంచ వ్యాప్తంగా సంస్మరణ సభలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. మావోయిస్టు పార్టీ ప్రకటన పూర్తిపాఠం కింద చదవచ్చు.

## విప్లవ వీరునికి.. వినమ్ర నివాళులు

**సీపీఐ(మావోయిస్ట్) ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ నంబాల కేశవరావు అలియాస్ బసవరాజ్ అమర్ రహే!**
**గుండెకోట్ అమర అమరవీరులకు జోహార్లు..**
**మే 21, మాడ్ గుండెకోట్ ఊచకోతను ఖండించండి!!**

మా ప్రియమైన సహచరుడు, భారత విప్లవ ఉద్యమ గొప్ప నాయకుడు, మా పార్టీ భారత కమ్యూనిస్ట్ పార్టీ (మావోయిస్ట్) ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు అలియాస్ బిఆర్ దాదా, నారాయణపూర్ జిల్లా, మాడ్ ప్రాంతంలోని గుండెకోట్ అడవిలో 2026 మే 21నాటి మారణహోమంలో అమరులయ్యారు. ఆ విప్లవ వీరుడికి శిరసు వంచి వినయపూర్వకమైన దండకారణ్య స్ట్రెషల్ జోనల్ కమిటీ నివాళులు అర్పిస్తోంది.

## అసువులు బాసిన..అమర వీరులు వీరే.!

ఈ దారుణ మారణకాండలో వీరమరణం పొందిన వారితో పాటు సీసీ స్టాఫ్ రాష్ట్ర కమిటీ స్థాయి కామ్రేడ్ నాగేశ్వర్ రావు అలియాస్ మధు అలియాస్ జంగ్ నవీన్‌తోపాటు సీసీ సిబ్బంది సంగీత, భూమిక, వివేక్, సీపీవైపిసి కార్యదర్శి కామ్రేడ్ చందన్ అలియాస్ మహేశ్, సీపీవైపిసి సభ్యుడు గుడ్డూ, రమే, లాల్సూ, సూర్య, మాసే, కమల, నగేష్, రాగో, రాజేష్, రవి, సునీల్, సరిత, రేష్మా, రాజు, జమున, గీత, హుంగీ, సన్నీ, బద్రు, నీలేష్, సంజు సహచరులందరికీ మా దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ వినయపూర్వకంగా నివాళులర్పిస్తోంది. ఈ కామ్రేడ్స్ ఆశయాలను నెరవేరుస్తానని ప్రతిజ్ఞ చేస్తుంది. ఈ అమరవీరుల కుటుంబాలకు



మరియు స్నేహితులకు ప్రగాఢ సంతాపాన్ని, దుఃఖాన్ని తెలియజేస్తోంది.

## షహీద్ స్మృతి సభలు నిర్వహించండి

ఈ అమరవీరుల జ్ఞాపకార్థం షహీద్ స్మృతి సభలను నిర్వహించాలని, వారి అత్యున్నత ఆశయాలను నెరవేర్చాలనే దృఢ సంకల్పంతో పోరాట మార్గంలో ముందుకు సాగాలని దేశ పౌరులకు, పార్టీ, పీఎల్జీఏ శ్రేణులకు, ప్రపంచ శ్రామిక ప్రజలకు మరియు విప్లవాత్మక సంస్థలకు పిలుపునిస్తోంది. బ్రాహ్మణీయ హిందూత్వ ఫాసిస్ట్ ప్రభుత్వం కుట్రలో భాగంగా జరిగిన ఈ క్రూరమైన ఊచకోతను తీవ్రంగా ఖండిస్తున్నాం.

## నిఘా అధికారులకు ముందే తెలుసు.!

మా పార్టీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ బిఆర్ దాదా మాడ్‌లో ఉన్నారని పోలీసు నిఘా అధికారులకు ముందే తెలుసు. ఈ 6 నెలల్లో, మాడ్ ప్రాంతంలోని వివిధ యూనిట్ల నుండి కొంతమంది బలహీనంగా మారి పోలీసు అధికారులు ముందు లొంగిపోయి ద్రోహులుగా మారారు. వారి ద్వారా మా రహస్య సమాచారం నిఘా సంస్థలకు ఎప్పటికప్పుడు అందుతూనే ఉన్నాయి. జనవరి, మార్చి నెలల్లో కామ్రేడ్ బిఆర్ దాదాను లక్ష్యంగా చేసుకున్నారనే రెండు పెద్ద దాడులు జరిగాయి. కానీ అవి విజయవంతం కాలేదు. ఈ ఆపరేషన్ల తర్వాత, గత ఒకటిన్నర నెలలో, ఆ యూనిట్‌లోని 6గురు శత్రువులకు లొంగిపోయారు. దాదా భద్రతలో ప్రధాన పాత్ర పోషిస్తున్న సివైపీసీ సభ్యులు కూడా వారిలో ఉన్నారు. మాడ్ ఉద్యమానికి నాయకత్వం వహించిన యూనిఫైడ్ కమాండ్ సభ్యుడు కూడా అదే సమయంలో ద్రోహిగా మారాడు. దీంతో వారి పని సులువైంది. రెక్కీతో సహా ఈ ద్రోహులందరూ కూడా ఆపరేషన్‌లో పాల్గొన్నారు. వారి కారణంగానే మనం ఇంత పెద్ద నష్టాన్ని చవిచూడాల్సి వచ్చింది. అడవులు, భూమి నుండి తరిమికొట్టి, వారి ఆస్తులను కార్పొరేట్లకు అప్పగించే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఆపరేషన్ ఈ ద్రోహుల కారణంగానే సాధ్యమైంది.

## 20 వేల మంది బలగాలు చుట్టుముట్టాయి

మే 17 నుండి, ఓరా వైపు నుండి నారాయణపూర్, కొండగావ్ ప్రాంతాల్లో డీఆర్జీ సిబ్బందిని మోహరించడం ప్రారంభించారు. 18వ తేదీన, దంతెవాడ, బీజాపూర్, బస్తర్ ఫైటర్ నుండి డిఆర్జీ సైనికులు లోపలికి వెళ్లారు. 19వ తేదీ ఉదయం 9 గంటలకు మా యూనిట్ దగ్గరకు చేరుకున్నారు. ఆపరేషన్ కు ఒక రోజు ముందు, 17వ తేదీన, ఆ యూనిట్ లోని ఒక %రాజ% సభ్యుడు తన భార్యతో పారిపోయాడు. వారు పారిపోయిన తర్వాత, శిబిరాన్ని అక్కడి నుండి తరలించాం. 19వ తేదీ ఉదయం, పోలీసు బలగాలు సమీపంలోని గ్రామానికి చేరుకున్నాయని సమాచారం అందిన తర్వాత, క్యాంప్ అక్కడి నుండి బయలుదేరింది. మార్గమధ్యలో, పోలీసు సిబ్బందితో మొదటి ఎన్ కౌంటర్ ఉదయం 10 గంటలకు జరిగింది. ఆ తర్వాత రోజంతా ఐదు ఎన్ కౌంటర్లు జరిగాయి. ఈ ఎన్ కౌంటర్లలో ఎవరికి హాని జరగలేదు. చుట్టుముట్టబడిన ప్రాంతం నుండి బయటపడటానికి వారు 20వ తేదీన రోజంతా ప్రయత్నించారు. కానీ విఫలమయ్యారు. రాత్రిపూట 20 వేల మంది పోలీసు బలగాలు ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టాయి. 21వ తేదీ ఉదయం ఫైనల్ ఆపరేషన్ నిర్వహించారు. ఒకవైపు అత్యాధునిక ఆయుధాలతో అమర్చిన వేలాది మంది గూండాలు ఉన్నారు. ఆపరేషన్ సమయంలో వారికి ఆహారం, నీరు ఏర్పాట్లు హెలికాప్టర్ల ద్వారా చేరాయి. మరోవైపు, దేశంలోని సామాజిక-ఆర్థిక సమస్యలకు వ్యతిరేకంగా పోరాడుతున్న విప్లవకారులు కేవలం 35 మంది మాత్రమే ఉన్నారు. మా వాళ్లు గత 60 గంటలుగా తినడానికి, త్రాగడానికి ఏమీ దొరకలేదు. ఆకలితో ఉన్నారు. ఈ రెండు వైపుల మధ్య యుద్ధం ప్రారంభమైంది. మా సహచరులు బిఆర్ దాదాను తమ మధ్య సురక్షితమైన స్థలంలో ఉంచి ప్రతిఘటించారు. డిఆర్జీ కి చెందిన కోట్లూ రామ్ మొదటి రౌండ్‌లోనే చనిపోయాడు. దీని తరువాత కొంతసమయం ముందుకు రావడానికి ధైర్యం చేయలేదు. తరువాత మళ్లీ కాల్పులు ప్రారంభించారు. ప్రతిఘటనను చురుకుగా నడిపిస్తూ అమరవీరుడైన మొదటి వ్యక్తి కమాండర్ చందన్. అయినప్పటికీ, అందరూ చివరి వరకు ధైర్యంగా ప్రతిఘటించారు. చాలా మంది సైనికులను గాయపరిచారు. ఒక బృందం ముందుకు సాగి చుట్టుముట్టిన ప్రాంతాన్ని ఛేదించగలిగింది. కానీ మిగిలిన వారు భారీ షెల్లింగ్ కారణంగా ఆ మార్గం గుండా తప్పించుకోలేకపోయారు. ముట్టడిని ఛేదించి, ఆ జట్టు ప్రధాన జట్టు నుండి విడిపోయింది. నాయకత్వాన్ని కాపాడే బాధ్యతను అందరూ చాలా చక్కగా నిర్వర్తిస్తూ, చివరి వరకు దాదాకు చిన్న గీత కూడా తగలనివ్వలేదు. అందరూ అమరులైన తర్వాత, కామ్రేడ్ బిఆర్ దాదాను సజీవంగా పట్టుకుని చంపారు. ఆ బృందంలో మా సహచరులు 35 మంది ఉన్నారు. వారిలో 28 మంది సహచరులు అమరవీరులయ్యారు. ఈ ఎన్ కౌంటర్ నుండి 7 మంది సురక్షితంగా బయటపడ్డారు. అమరవీరుల జాబితా భిన్నంగా ఉంది. కామ్రేడ్



నీలేష్ మృతదేహాన్ని పిఎల్జీఏ గుర్తించింది.

## ఎదురు కాల్పులు కాదు.. ఏకపక్ష కాల్పులే.!

ఇక్కడ గుర్తించాల్సిన ప్రధాన విషయం ఏమిటంటే, ఈ జోన్ అంతటా, మన వైపు నుండి ఏకపక్ష కాల్పుల విరమణ ప్రకటించబడింది. కామ్రేడ్ బిఆర్ దాదా సూచన మేరకు ప్రభుత్వ సాయుధ దళాల చర్యలను ఆపివేసి శాంతి చర్చలకు అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించారు. 40 రోజుల్లో అలాంటి ఒక్క చర్య కూడా తీసుకోలేదు. ఈ సమయంలో, ఒక కుట్ర ద్వారా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ఇంత పెద్ద దాడిని నిర్వహించాయి. దీని గురించి ఒక్క మీడియా వ్యక్తి కూడా ఎటువంటి ప్రశ్నను లేవనెత్తడం లేదు. ఇది ఆందోళన కలిగించే విషయం.

## భద్రతలో మేం విఫలమయ్యాం.!

ప్రధాన నాయకత్వం భద్రత విషయంలో పార్టీ ఏం చేసింది.. అనే ప్రశ్నలు అందరి మనసులో తలెత్తడం సాధారణ విషయమే. ఈ విషయానికి సమాధానం చెప్పాల్సి వస్తే అవును.. మనం విఫలమయ్యాం. జనవరి నెల వరకు ఈ యూనిట్ సంఖ్య 60 కంటే ఎక్కువగానే ఉంది. ప్రతికూల పరిస్థితుల్లో సులభంగా కదలడానికి వీలుగా సంఖ్యను తగ్గించారు. ఈలోగా ఆ కంపెనీలోని కొంతమంది సీనియర్ వ్యక్తులు బలహీనంగా మారి లొంగిపోయారు. సంఘటన జరిగినప్పుడు ఆ సంఖ్య 35కి చేరింది. ఏప్రిల్, మే నెలల్లో పెద్ద దాడులు జరుగుతాయని మేము అప్పటికే ఊహించాం. కానీ కామ్రేడ్ బసవరాజ్ సురక్షితమైన ప్రదేశానికి వెళ్లడానికి సిద్ధంగా లేడు. అతని భద్రత గురించి మేము అడిగినప్పుడు, అతని సమాధానం%ా% "మీరు నా గురించి చింతించకండి, నేను ఈ బాధ్యతను రెండు లేదా మూడు సంవత్సరాలు మాత్రమే నిర్వర్తించగలను. మీరు యువ నాయకత్వం యొక్క భద్రతపై శ్రద్ధ వహించాలి. బలిదానాల నుండి ప్రేరణ పొంది, విప్లవోద్యమం అనేక రెట్లు ఎక్కువ బలంతో తిరిగి ఉద్భవిస్తుంది.!ఈ ఫాసిస్ట్ ప్రభుత్వ దుష్ట ప్రణాళికలు ఫలించవు, అంతిమ విజయం ప్రజలదే అవుతుంది" అన్నారు. మా సహచరులు చాలా మంది దాదాను ఒప్పించడానికి ప్రయత్నించిన తర్వాత కూడా ఆయన వినలేదు. ప్రతికూల పరిస్థితుల్లోనూ ఆయన కేడర్తో కలిసి ఉండి, దగ్గరి మార్గదర్శకత్వం అందించాలని నిర్ణయించుకున్నారు.

## ఉద్యమంపై తప్పుడు ప్రచారాన్ని గుర్తించండి

మా ఉద్యమం మరియు నాయకత్వం గురించి తప్పుడు ప్రచారం చేస్తున్న రాజకీయ నాయకులు, పోలీసు అధికారులు, మీడియా ఈ విషయాన్ని గుర్తించాలి. నాయకత్వం తమ బాధ్యతలను వదిలి పారిపోయిందని తప్పుడు ప్రచారం చేస్తున్న వారందరూ సిగ్గుపడాలి. నిజమైన విప్లవకారులు ఎప్పటికీ భయపడరు. మనం దేశ భవిష్యత్తు గురించి ఆందోళన చెందుతున్నాము. ప్రభుత్వం, ప్రతిఘాతుక శక్తులు విజయాన్ని జరుపుకుంటున్నాయి. దీనిని ఒక పెద్ద విజయంగా అభివర్ణిస్తున్నారు. ఇది వారికి ఒక పెద్ద విజయమని మేము నమ్ముతున్నాము. కార్పొరేట్ హిందూ దేశాన్ని నిర్మించాలనే వారి ప్రణాళికను అమలు చేస్తే దిశలో ఇది ఖచిత్రంగా ఒక విజయం. నవ భారతదేశం, అభివృద్ధి చెందిన భారతదేశం పేరుతో దేశాన్ని క్లార్పొరేట్ హిందూ దేశంగా మార్చాలనే ఆర్ఎస్ఎస్, బిజెపి ప్రణాళికతో విభేదించే కోట్లాది మంది దేశంలోని ప్రజలు ఈ నష్టం గురించి ఆందోళన చెందుతున్నారు. ఇది భారత విప్లవ ఉద్యమానికి భారీ నష్టం.

## మే 21.. చరిత్రలో 'చీకటి రోజు'

మే 21 చరిత్రలో చీకటి రోజుగా నిలిచిపోతుంది. బలమైన శత్రువును ఎదుర్కొన్నప్పుడు విప్లవోద్యమాలు ఇలాంటి నష్టాలను చవిచూసే అవకాశం ఉంది. ఈ ఉద్యమం కామ్రేడ్ బసవరాజు యొక్క బలమైన భావజాలం, దీర్ఘకాల సహకారంపై నిర్మించబడింది. ఆయన మార్గదర్శకత్వంలో పనిచేసే బలమైన క్యాడర్ అభివృద్ధి చెందింది. అనుభవజ్ఞులైన కామ్రేడ్లతో కూడిన కేంద్ర కమిటీ ఉంది. వీటి ఆధారంగా, ఈ ప్రతికూల పరిస్థితి నుండి విప్లవాత్మక ఉద్యమాలు పుంజుకుంటాయి. ప్రభుత్వం తన పూర్తి అధికారాన్ని ఉపయోగిస్తోంది.ఇది మాత్రమే కాదు, సామ్రాజ్యవాదుల నుండి కూడా సహాయం పొందుతోంది. జాతీయ, అంతర్జాతీయ చట్టాలు, నియమాలను ఉల్లంఘిస్తూ, దేశంలో సైన్యాన్ని ఉపయోగిస్తున్నారు. పెద్ద ఫిరంగిదళాలు, ట్యాంకులను ఉపయోగిస్తున్నారు. సాయుధ విప్లవకారులను భౌతికంగా నిర్మూలించడంలో ఇది కొంతవరకు విజయవంతం కావచ్చు. కానీ విప్లవ ఆలోచనలను తొలగించడం సాధ్యం కాదు.

## ఆపరేషన్ కగార్'తో..ఊచకోత

'ఆపరేషన్ కాగర్' పేరుతో జరుగుతున్న ఈ ఊచకోత వెనుక ప్రభుత్వం నిజమైన ఉద్దేశ్యాన్ని అర్థం చేసుకోవాలని మేము దేశ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాము. మన దేశాన్ని, దేశ సంపదను, పర్యావరణాన్ని కాపాడటానికి తమ ప్రాణాలను త్యాగం చేసే నిజమైన దేశభక్తుల ఆలోచనలు, రాజకీయాలకు మద్దతు ఇవ్వాలని కోరుతున్నాం. దేశాన్ని, దాని ఆస్తులను అమ్మేస్తున్న వారికి వ్యతిరేకంగా సంఘటితమవుదాం.

## ఉగ్రవాదులతో చర్చలా.? ఉద్యమకారులను ఎన్ కౌంటర్ లా.?

భారత ప్రభుత్వం పాకిస్తాన్ ఆర్మీ అధికారులు, ఉగ్రవాదులు కలిసి ఉన్నట్లు ఆధారాలను ప్రదర్శిస్తోంది. ఇది నిజమని మనం నమ్మితే%ా% పాకిస్తాన్ డిజిఎంఓ ఆదేశాల మేరకు కాల్పుల విరమణ వెంటనే ఎలా అమల్లోకి వచ్చింది.? మన దేశంలోని ప్రజాస్వామ్య, విప్లవ ప్రజలు శాంతి చర్చల ద్వారా సమస్యను పరిష్కరించడానికి కాల్పుల విరమణ కోసం చేసిన విజ్ఞప్తులను వినకుండా ప్రభుత్వం వందలాది గిరిజన ప్రజలను, విప్లవకారులను హత్య చేయడానికి ప్రణాళికను అమలు చేస్తోంది. ఇలా ఎందుకు జరుగుతోంది.? పాకిస్తాన్ తో కాల్పుల విరమణ అంశంపై మోడి నోరు మూయించిన శక్తి ఏది.? ఏ విజయం సాధించామని తిరంగ యాత్ర నిర్వహిస్తున్నారు.? ప్రజలను తప్పుదోవ పట్టించామనా.? ఇలా చెప్పడమంటే మనం పాకిస్తాన్ తో యుద్ధం కోరుకుంటున్నామని కాదు. దేశంలో అధికారంలో ఉన్న వ్యక్తులు, బడా కార్పొరేట్లు, సామ్రాజ్యవాదుల మధ్య ఉన్న సంబంధాన్ని అర్థం చేసుకోండి. వాళ్లకు అవసరమైనప్పుడల్లా, ఇలాంటి వాతావరణాన్ని సృష్టిస్తూనే ఉంటారు.

**గమనిక: విప్లవోద్యమంలో అమరవీరులైన సహచరుల త్యాగాల గురించి మా కేంద్రకమిటీ ఒక చిన్న పుస్తకాన్ని విడుదల చేస్తుంది.**

వికల్ప్‌జి, అధికార ప్రతినిధి,
దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ
భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)
మే 25, 2025

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..

శుక్రవారం
23 మే 2025



# నింగికెగిసినారా.. నేలతారలారా..

**8 మంది మావోయిస్టుల మృతదేహాలకు భద్రతా బలగాలు అంత్యక్రియలు**

**మరో 20 మంది మావోయిస్టుల మృతదేహాలను బంధువులకు అప్పగింత**

**చివరి చూపుకు కూడా నోచుకోని మావోయిస్టుల కుటుంబ సభ్యులు- బంధువులు**

**అంత్యక్రియల మృతదేహాల్లో మావోయిస్టు ప్రధాన కార్యదర్శి బసవరాజు కూడా**



**నేటి సాక్షి, తెలంగాణ బ్యూరో చీఫ్ (రాధారపు నర్సయ్య):** విప్లవకారుల మృతదేహాలు జన నినాదాలవుతాయి.. ఊరేగింపులవుతాయి.. ఎర్రపూల వనాలవుతాయి. అగ్నిపర్వతాలవుతాయి.. సూర్యోదయానికి హామీ పడతాయి. ఆనాడు బ్రిటిష్ వాళ్ళు విప్లవ వీరుడు భగత్ సింగ్ ను ఉరి తీసిన తర్వాత కూడా ఆయనంటే భయంతో వాణికి పోయారు. అందుకే ఆయన మృతదేహాన్ని కుటుంబానికి ఇవ్వలేదు. పోలీసులే కాల్చేశారు.! భగత్ సింగ్ మృతదేహం ఆ రోజు బ్రిటిష్ వాళ్లను భయపెట్టినట్టుగానే ఇవ్వాళ్ళ మావోయిస్టు పార్టీ నాయకుడు నంబల్ల కేశవరావు అలియాస్ బసవరాజ్ కూడా బతికున్నపుడే కాదు మరణించాక కూడా పాలకులను వణికించాడు. అందుకే ఆయన మృతదేహాన్ని కుటుంబానికి ఇవ్వలేదు. ఎన్కౌంటర్లో.. అసువులు బాసిన 28 మంది మావోయిస్టుల్లో..20 మంది మావోయిస్టుల మృతదేహాలను వారి కుటుంబ సభ్యులకు అప్పజెప్పగా.. మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి బసవరాజు అలియాస్ నంబళ్ల కేశవ్ రావు' మృతదేహాన్ని ఆయనతోపాటు జంగ్ పత్రిక ఎడిటర్ నవీన్ అలియాస్ సజ్జా నాగేశ్వరరావు,భూమిక అలియాస్ విజయలక్ష్మి,మరో ఐదుగురు కీలక నేతల మృతదేహాలకు నారాయణ పూర్ లో సోమవారం సాయంత్రం భద్రతా బలగాలు కోర్టు ఆదేశాల మేరకు అంత్యక్రియలు పూర్తిచేశారు.

## అంత్యక్రియలు పూర్తి..

కుద్మెల్-కల్హాజా-జట్లూర్ ఎన్కౌంటర్లో మరణించిన 27 మంది నక్సలైట్లలో 20 మంది మృతదేహాలను క్లెయిమ్ ధృవీకరించిన తర్వాత వారి కుటుంబాలకు అప్పగించారు.మరణించిన మావోయిస్టు కార్యకర్తల 20 కుటుంబాలలో, మావోయిస్టు కార్యకర్తల కోసి ఏ హంగి కుటుంబం మే 26న నారాయణపూర్ చేరుకుని మృతదేహాన్ని తీసుకొని వెళ్లి, మృతదేహం వల్ల అంటు వ్యాధులు వ్యాప్తి చెందే



అవకాశం ఉన్నందున, నారాయణపూర్ ప్రధాన కార్యాలయంలోనే మృతదేహాన్ని దహనం చేయాలని అభ్యర్థించింది. అదే సమయంలో, మిగిలిన 7 మంది నక్సలైట్ల మృతదేహాలకు స్పష్టమైన చట్టపరమైన హక్కు లేదు, వాటిలో సిపిఐ మావోయిస్ట్ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి బసవరాజు మృతదేహం కూడా ఉంది.ఈ 8 మృతదేహాలను కుటుంబం దహనం చేసిన కోసి ఏ హంగి మృతదేహంతో సహా ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ ఆదేశాల ప్రకారం నారాయణపూర్లో సరైన పద్ధతిలో దహనం చేశారు.కాగా, మావోయిస్టు చీఫ్ నంబాల కేశవరావు అంత్యక్రియలను సోమవారం సాయంత్రం పూర్తి చేశారు.

## కుటుంబ సభ్యులకు అప్పగించకుండానే..

మాడ్ ప్రాంతంలో ఇటీవల జరిగిన ఎన్కౌంటర్లో నంబర్ల కేశవరావు చనిపోయిన విషయం తెలిసిందే. కేశవరావు మృతదేహాన్ని అప్పగించాలంటూ బలగాలని కుటుంబ సభ్యులు కోరారు. కేశవ్రావు మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించకుండా భద్రతా బలగాలు అంత్యక్రియలు పూర్తిచేశారు. అబూజ్మడ్ ఎన్కౌంటర్లో మరణించిన నక్సలైట్లకు పోలీసులు అంత్యక్రియలు నిర్వహించారు. నాలుగు రోజులుగా మృతదేహాన్ని అప్పగించాలని కుటుంబ సభ్యులు డిమాండ్ చేశారు. నక్సల్ చీఫ్ బసవ రాజుతో సహా ఎనిమిది మంది నక్సలైట్ల మృతదేహాలను భద్రతా బలగాలు అంత్యక్రియలు పూర్తి చేశారు.

## మృతదేహాలను కాల్చినట్లు వస్తున్న వార్త నిజం కాదు.

మావోయిస్టుల మృతదేహాలను తాజాగా నారాయణపూర్లో కాల్చినట్లు కొన్ని టీవీల్లో స్క్రోలింగ్ వార్తలు వచ్చాయి. ఆ విషయం తెలిసి తాను ఇప్పుడే కేశవరావు అన్న ఢిల్లీశ్వర్రావు మని కాంటాక్ట్ చేశాం.. అది నిజం కాదని వారు చెప్పారు. నారాయణపూర్లో వున్న తన మరో తమ్ముడైన రామ్ప్రసాద్ని కూడా కాంటాక్ట్ చేశారు. అందులో నిజం లేదని స్పష్టం చేశారు. పైగా ఇంతకుముందే నారాయణపూర్ జిల్లా కలెక్టర్ ని కూడా మృతుల బంధువులు కలిసినట్లు కూడా చెప్పారు. వారు చెప్పిన సమాచారాన్ని వెల్లడి చేస్తున్నాను..అని పిపి ప్రసాద్ రాత్రి 9 గంటల ప్రాంతంలో మీడియాకు సమాచారం అందించినప్పటికీ.. అప్పటికే.. కుటుంబ సభ్యులకు.. ఇతరులకు ఏమాత్రం గుట్టుచప్పుడు కాకుండా మావోయిస్టుల మృతదేహాలకు అంత్యక్రియలు పూర్తిచేశయడం ఎన్నో అనుమానాలకు తావిస్తోంది.ఒక దేశ అత్యున్నత అగ్రనేతనూ.. మరికొందరు కీలక నేతల అంత్యక్రియలు అనాధశవాల్లా కాల్చేశారన్న సమాచారం విప్లవ సానుభూతి పరుల గుండెలను కాల్చేస్తోందనడంలో అతిశయోక్తి లేదు!





# ఎన్కౌంటర్ మృతుల పార్థివదేహాలను బంధువులకు వెంటనే అప్పగించాలి

### మానవ హక్కుల వేదిక పత్రికా ప్రకటన

నేటి సాక్షి, తెలంగాణ బ్యూరో చీఫ్ (రాధారపు నర్సయ్య): ఈ నెల 21వ తేదీ బుధవారం ఉదయం ఛత్తీస్గఢ్అబూజ్ మడ్ ప్రాంతంలో జరిగిన 'ఎన్కౌంటర్'లో 27 మంది మావోయిస్టులు చనిపోయిన వారి మృతదేహాలను వారి కుటుంబ సభ్యులకు అందించాలని మానవ హక్కుల వేదిక ఒక పత్రిక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ ఎన్కౌంటర్ లో మావోయిస్టు పార్టీ కేంద్ర కార్యదర్శి నంబాల కేశవరావుతో పాటు తెలుగు రాష్ట్రాలకు చెందిన సజ్జ వెంకట నాగేశ్వరరావు (రాజన్న), వన్నాడ విజయలక్ష్మి (భూమిక), గోనెగండ్ల లలిత (సంగీత), బుర్ర రాకేష్ (వివేక్ ) ఉన్నారు. తెలుగు రాష్ట్రాలకు చెందిన అమరవీరుల మృతదేహాల కోసం గురువారం నాడు చత్తీస్ ఘడ్ వెళ్ళిన వారి కుటుంబ సభ్యులు నారాయణపూర్ జిల్లా పోలీసు స్టేషన్, ఆసుపత్రిల ముందు ఐదు రోజులుగా పడిగాపులు గాస్తున్నారు. అవసరమైన అన్ని పత్రాలను అధికారులకు సమర్పించినప్పటికీ సోమవారం వరకు మృతదేహాలను పోలీసులు అప్పగించలేదు. పొద్దున ఇస్తాం, సాయంత్రం ఇస్తా అంటూ రోజులు గడుపుతున్నారే తప్ప మృతదేహాలను మాత్రం అప్పగించటం లేదు. ఇప్పటికి ఆరు రోజులు దాటుతున్నది. మృతదేహాలను కోల్డ్ స్టోరేజ్ లో కాకుండా మార్చురీలో ఓపెన్ గా పడవేసి ఉంచారని తెలుస్తున్నది. మృతదేహాలకు అంత్యక్రియలు నిర్వహించునే హక్కు వారి బంధువులకు ఉంటుందని, అలాగే మృతదేహాలకు కూడా గౌరవప్రదంగా చూడబడే హక్కు ఉంటుందని సుప్రీంకోర్టు అనేకసార్లు చెప్పి ఉన్నది. కానీ, అక్కడి ప్రభుత్వం, పోలీసులు ఇవేవీ పాటించటం లేదు. రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను సైతం కాలరాస్తూ, దురుద్దేశపూర్వకంగా మృతదేహాలను అప్పగించడంలో తీవ్ర ఆలస్యం చేయటం అన్యాయమే కాక మానవత్వం లేని విధానం అవుతుంది. ఇది ఎవరూ అంగీకరించలేని పాశవికత్వం. కాబట్టి, మృతదేహాలను వారి వారి కుటుంబ సభ్యులకు వెంటనే అప్పగించాలని, చనిపోయిన వారికి గౌరవప్రదంగా అంత్యక్రియలను జరుపుకునే వారి బంధువుల హక్కును గుర్తించాలని మానవ హక్కుల వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు ఆత్రం భుజంగరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్.ఎస్.తిరుపతయ్యలు కేంద్ర ప్రభుత్వాన్ని, ఛత్తీస్గఢ్రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# శవాన్ని ఇవ్వలేం!

- మావోయిస్టు విజయలక్ష్మి శవం కుళ్లింది
- శవాన్ని అప్పజెప్పలేమని చేతులెత్తేసిన పోలీసులు
- అక్కడే అంత్యక్రియలు చేస్తామని తేల్చి చెప్పిన ఉన్నతాధికారి
- ఛత్తీస్గఢ్లో విజయలక్ష్మి బంధువుల ఆవేదన
- బూటకపు ఎన్ కౌంటర్ కాబట్టే శవాన్ని అప్పజెప్పలేదని బంధువుల ఆందోళన



**నేటి సాక్షి, తెలంగాణ బ్యూరో చీఫ్(రాధారపు నర్సయ్య):** రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలం వేముల నర్వ గ్రామానికి చెందిన మావోయిస్టు విజయలక్ష్మి అలియాస్ భూమిక శవం పూర్తిగా కుళ్లిపోయిందని, ఈ పరిస్థితుల్లో శవాన్ని బంధువులకు అప్పజెప్పలేమని ఛత్తీస్ గఢ్ప్రభుత్వం, పోలీసు శాఖ చేతులెత్తేసింది. అంతేకాదు.. భూమిక అంత్యక్రియలు జరుపబోతున్నట్లు పోలీసు అధికారి ఒకరు మృతురాలు విజయలక్ష్మి బంధువులకు తేల్చి చెప్పడంతో వారు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. భూమిక దూరపు బంధువు కేశంపేట మండలం కొండారెడ్డిపల్లి చెందిన ప్రేమ్ కుమార్ గౌడ్ ఇది అన్యాయమని, శవాన్ని అప్పజెపుతామని చెప్పి, అన్ని ఆధారాలు గుర్తింపు పత్రాలు తీసుకొని, ఇప్పుడు కావాలని శవాన్ని బంధువులకు అప్పజెప్పడం లేదని, ఇందులో పోలీసు శాఖ కుట్ర ఉందంటూ ప్రేమ్ కుమార్ గౌడ్ స్థానిక మీడియాకు ఫోన్ చేసి విషయం చెప్పాడు. బూటకపు ఎన్కౌంటర్ చేసినందుకే శవాన్ని బంధువులకు అప్పజెప్పడం లేదని, బూటకపు ఎన్కౌంటర్ఆనవాళ్లు గుర్తించే అవకాశం ఉంది కాబట్టి, శవాలను బంధువులకు అప్పజెప్పడం లేదని, ఇది దుర్మార్గపు చర్య అని ప్రేమ్ కుమార్ గౌడ్ మీడియాకు వెల్లడించారు. నిన్న, మొన్న శవాన్ని అప్పజెప్తామని చెప్పి, శవాన్ని ఫ్రీజర్ లో పెట్టకుండా కుళ్లిపోయేలా చేశారని, ఒక పథకం ప్రకారం కుట్ర చేసి భూమిక శవాన్ని ఇతర మావోయిస్టుల శవాలను అప్పగించలేదని ప్రేమ్ కుమార్ గౌడ్ అనుమానం వ్యక్తం చేస్తున్నారు. బూటకపు ఎన్కౌంటర్లు ఆపాలని, ఇలా చివరిసారిగా కడసారి నివేదన కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం పూర్తి దుర్మార్గమని ప్రేమ్ కుమార్ గౌడ్ కన్నీటిపర్యంతమయ్యాడు. ఇది దుర్మార్గమైన చర్య అని ఏ ప్రభుత్వాలు తమను పట్టించుకోలేదని, చనిపోయాక కూడా కర్కశంగా శవాలపై రాజకీయాలు చేయడం తగదని ప్రేమ్ కుమార్ గౌడ్, భూమిక తండ్రి బాధితుడు సాయిల్ గౌడ్ స్థానిక మీడియాకు ఫోన్ చేసి పరిస్థితిని వివరించారు. దాదాపు శవం ఇచ్చే ప్రసక్తి లేదని చెబుతున్నారని, ఇప్పటికే అంత్యక్రియలకు ఏర్పాట్లు కూడా అక్కడే చేశారని తెలిపారు. కనీసం తెలంగాణ నుండి తమ బంధువులను ఇక్కడికే చివరి చూపుల కోసం పిలుచుకుంటామని చెప్పినా కూడా వినడం లేదని, మరి కొద్ది సేపట్లో శవాలను దహనం చేస్తున్నట్లు ఓ పోలీస్ అధికారి వచ్చి తమకు చెప్పాడని తీవ్ర నిరసన వ్యక్తం చేశారు.



# శ్రేయస్‌కు అన్ని ఫార్మాట్లు ఆడే సత్తా ఉంది

## శ్రేయస్ ఎంపిక చేయకపోవడంపై సెహ్వాగ్
## సెలక్షన్ కమిటీపై సెహ్వాగ్ ప్రశ్నల వర్షం

**ముంబై:** వచ్చే నెలలో ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లనున్న ఆటగాళ్ల జాబితాను బీసీసీఐ ప్రకటించింది. రోహిత్ శర్మ స్థానంలో టెస్టు సారథిగా శుభ్‌మన్ గిల్ పేరును ప్రకటించారు. ఫాం కోల్పోయి తంటాలు పడుతున్న రిషబ్ పంత్‌పై మేనేజ్మెంట్ నమ్మకం ఉంచి వైస్ కెప్టెన్సీ ఇచ్చింది. మరోవైపు భారత్ నుంచి రెండో ట్రిపుల్ సెంచరీ వీరుడు కరుణ్ నాయర్‌కు 8 ఏళ్ల తర్వాత జట్టు నుంచి పిలుపు వచ్చింది. యంగ్ ఓపెనర్ సాయి సుదర్శన్ సహాలు పలువురు యువ ఆటగాళ్లను జట్టులో చేర్చారు. అయితే, అనూహ్యంగా స్టార్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్‌కు ఇంగ్లాండ్ పర్యటించిన జట్టులో చోటు దక్కలేదు. అతడు అత్యుత్తమంగా ఆడుతున్నా ఎందుకు ఎంపిక చేయలేదని ప్రశ్నలు తలెత్తున్నాయి. అజిత్ అగర్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీని అభిమానులు, మాజీ క్రికెటర్లు సైతం అయ్యర్‌ను ఎంపిక చేయకపోవడంపై ప్రశ్నిస్తున్నారు. తాజాగా వీరేంద్ర సెహ్వాగ్ సైతం అయ్యర్ కు మద్దతుగా నిలిచి ప్రశ్నలు లేవనెత్తాడు. ఇంగ్లాండ్ పర్యటన నుంచి శ్రేయస్ అయ్యర్‌ను మినహాయించడంపై మాజీ క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్ బీసీసీఐని ప్రశ్నించాడు. టెస్ట్ జట్టులో అయ్యర్‌ను ఎంపిక చేయకపోవడంపై క్రికబజ్‌తో సెహ్వాగ్ మాట్లాడుతూ, "ఖచ్చితంగా అతనికి ఎక్కువ గుర్తింపు దక్కలేదు. పంజాయ్ జట్టును ఐపీఎల్ లో ముందుండి నడిపిస్తున్నాడు. గత సీజన్లో కోల్‌కతాను విజేతగా నిలిపాడు అయ్యార్. ఐపిఎల్ సీజన్ లో రాణించకపోవడంతో రిషబ్ పంత్‌కు కెప్టెన్సీ దక్కలేదని మనోజ్ తివారి అన్నాడు. కానీ శ్రేయర్ అయ్యర్ సీజన్ అద్భుతంగా ఉంది. ఇటీవల భారత జట్టులో కం బ్యాక్ ఇచ్చాక మంచి ఇన్నింగ్స్ ఆడాడు. ఇప్పుడు ఐపీఎల్‌లో అతను పంజాబ్ కెప్టెన్ కూడా. అలాంటి బ్యాటర్ టెస్ట్ క్రికెట్‌లో మాత్రం ఎందుకు ఆడలేదు? అతను ఖచ్చితంగా మూడు ఫార్మాట్లలోనూ ఆడగల ప్లేయర్" అని అన్నారు. ఐపిఎల్ సీజన్ 18లో అత్యుత్తమ ఫామ్‌లో ఉన్న బ్యాట్స్‌మెన్లలో శ్రేయస్ అయ్యర్ ఒకరు. ఈ సీజన్‌లో 13 మ్యాచ్‌ల్లో 488 పరుగులు చేశాడు. 2014 తర్వాత సుదీర్ఘ కాలానికి మొదటిసారిగా పంజాబ్ కింగ్స్ ప్లేఆఫ్స్‌కు చేరుకుంది. అది అయ్యర్ కెప్టెన్సీలోనే జరిగింది. కనుక అయ్యర్‌ను ఇంగ్లాండ్ పర్యటనకు ఎంపిక చేయాల్సి ఉండేదన్నారు. మంచి ఫామ్‌లో ఉ న్నప్పుడు, ఆటగాళ్లను ఆ పర్యటనకు తీసుకెళ్లడం మంచిది. అప్పుడు వారు మంచి ప్రదర్శన చేసే అవకాశం ఉంది. తాను అయ్యర్‌ను అతన్ని టెస్ట్ జట్టులో ఉండాలని భావిస్తున్నను. ఇలాంటి ఇద్దరు, ముగ్గురు ఆటగాళ్లు ఉంటే,



ప్రత్యర్థి జట్టు టెన్షన్, భయం కలుగుతుంది. ఇంగ్లాండ్ ఓవర్ కు 6, 7 పరుగుల వేగంతో ఆడుతుంది. భారత జట్టు 4-5 పరుగులతో ఆడినా, వారిపై ఒత్తిడి తెచ్చే అవకాశం ఉందని సెహ్వాగ్ అన్నాడు. అయ్యర్ 2021లో టెస్ట్‌లో అరంగేట్రం చేశాడు. ఫిబ్రవరి 2024లో ఇంగ్లాండ్‌తో తన చివరి టెస్ట్ ఆడాడు. ఈ మధ్యలో అతను 14 టెస్ట్ మ్యాచ్‌లు ఆడాడు, వాటిలో 36.86 సగటుతో 811 పరుగులు చేశాడు. ఈ ఫార్మాట్‌లో అతను ఒక శతకం, 5 అర్ధశతకాలు చేశాడు.

### ఇంగ్లాండ్ పర్యటనకు టీమ్ ఇండియా ఆటగాళ్లు

శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రిషబ్ పంత్ (వికెట్ కీపర్/వైస్ కెప్టెన్), సాయి సుదర్శన్, యశస్వి జైస్వాల్, కెఎల్ రాహుల్, అభిమన్యు ఈశ్వరన్, నితీష్ కుమార్ రెడ్డి, కరుణ్ నాయర్, రవీంద్ర జడేజా, ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, శార్దూల్ ఠాకూర్, ఆకాశ్ దీప్, జస్ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, అర్షదీప్ సింగ్.



# చివరి దశకు ధోనీ కెరీర్

**చెన్నై:** చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోని రిటైర్మెంట్ వార్త మరోసారి హాట్ టాపిక్ అవుతోంది. రవిశాస్త్రి అడిగిన ప్రశ్నకు బదులిస్తూ.. ప్రతి సంవత్సరం మైదానంలోకి తిరిగి దిగడం ఒక సవాలుగా మారిందన్నాడు ధోనీ. అతడి సారథ్యంలో చెన్నై జట్టు 5 ఐపీఎల్ ట్రోఫీలు సాధించింది. చెన్నై సూపర్ కింగ్స్, గుజరాత్ టైటాన్స్ మధ్య IPL 2025లో 66వ మ్యాచ్ జరుగుతోంది. ఈ మ్యాచ్‌లో టాస్ కోసం GT కెప్టెన్ శుభ్‌మన్ గిల్, CSK కెప్టెన్ ధోని కూడా వచ్చారు. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ధోని ఫస్ట్ బ్యాటింగ్ చేయాలని నిర్ణయించుకున్నారు. ధోని టాస్ సమయంలో పిచ్, వాతావరణం గురించి మాట్లాడిన తర్వాత తన జట్టు గురించి వివరించాడు. సీజన్ తో ముగిసినట్లేనా అని అడిగిన ప్రశ్నకు ధోనీ బదులిస్తూ.. తన శరీరం ఇంకా సహకరిస్తోందని, కానీ ప్రతి సంవత్సరం తిరిగి రావడానికి ఒక కొత్త సవాలు ఎదురవుతుంది. బాడీ మెయింటెనెన్స్ చాలా అవసరం. కెరీర్ చివరి దశలో ఉన్నానని నాకు తెలుసు. ఈ సమయంలో ఏ ఆటగాడికైనా ఇలాగే ఉంటుంది. జాతీయ జట్టుకు ప్రాతినిథ్యం వహించాను, 18 ఏళ్లు ఐపీఎల్ ఆడాను. అయతే శరీరం సహకరించేందుకు తన ఫిట్ నెస్ గురించి చూసుకున్న వారికి ధన్యవాదాలు తెలిపాడు. ఈ సీజన్‌లో మొదట రుతురాజ్ గైక్వాడ్ చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్‌గా ఉన్నాడు. రుతురాజ్ గాయంతో ఐపీఎల్ సీజన్ మధ్యలోనే వైదొలగడంతో ధోనీ చేతికి సీఎస్కే పగ్గాలు వచ్చాయి. వచ్చే సీజన్‌లో రుతురాజ్ మళ్ళీ CSK కెప్టెన్‌గా కనిపించవచ్చు. ధోనీ వచ్చే సీజన్ ఆడినా కెప్టెన్ గా మాత్రం అతడు ఉండడు. రుతురాజ్ లేక మరో ప్లేయర్ కెప్టెన్‌గా వ్యవహరిస్తారు. అందుకే సీఎస్కే కెప్టెన్‌గా ధోనీ చివరి మ్యాచ్ ఆడేశాడని భావించవచ్చు.ఎంఎస్ ధోని వచ్చే ఐపీఎల్ సీజన్‌లో ఆడతాడా లేదా అనే దాని గురించి ఇంకా ఎటువంటి ప్రకటన చేయలేదు. తన శరీరం సహకరిస్తే వచ్చే సీజన్లో మళ్లీ మైదానంలో కనిపిస్తా అని ఇటీవల చెప్పాడు. మరో సీజన్ అంటే 8 నెలలు టైం ఉంటుందని, అప్పటికీ శరీరం సహకరిస్తే సీఎస్కే మేనేజ్‌మెంట్‌కు తన పరిస్థితి తెలియజేస్తానని ధోనీ స్పష్టం చేయడం తెలిసిందే.



# పూరీలో బోట్ బోల్తా..

### ప్రమాదం నుంచి బైటపడ్డ సౌరభ్ గంగూలీ ఫ్యామిలీ

**ఒడిషా:** సౌరభ్ గంగూలీ సోదరుడు , ఆయన భార్య ఒడిషాకు వెళ్లారు. అక్కడ స్పీడ్ బోట్ లో ఎక్కి సముద్రంలోకి వెళ్లారు. ఇంతలో స్పీడ్ బోట్ కాస్త బోల్తా పడింది. ఈ ఘటనతో ఒక్కసారిగా కుటుంబం టెన్షన్ కు గురైంది. సమయానికి లైఫ్ జాకెట్ ఉండటం వల్ల ప్రాణాలతోబైటపడ్డారని చెప్పుకొవచ్చు. వివరాల్లోకి వెళితే, స్నేహాశీష్ గంగూలీ, ఆయన భార్య అర్పిత పూరీ సముద్ర తీరంలో వాటర్ గేమ్స్ ఆడుతున్నారు. దీనిలో భాగంగా స్పీడ్ బోట్ ఎక్కి అక్కడ సర్ఫింగ్ చేస్తున్నారు. ఇంతలో ఒక్కసారిగా బోట్ బోల్తా పడింది. దీంతో బోట్ లో ఉన్న గంగూలీ సోదరుడు,ఆయన భార్య ఇద్దరు కూడా నీళ్లలోకి పడిపోయారు. కానీ వారు లైఫ్ జాకెట్ వేసుకుని ఉండటం వల్ల ప్రాణాలతో బైటపడ్డారు. వెంటనే అక్కడున్న మిగత బోట్ వారు వేగంగా స్పందించి, అక్కడకు రావడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఈ ప్రమాదానికి బోటు నిర్వాహకుల నిర్లక్ష్యమే కారణమని అర్పిత ఆగ్రహం వ్యక్తం చేశారు. ఘటన జరిగినప్పుడు బోటులో తగినంత మంది ప్రయాణికులు లేరని ఆమె ఆరోపించారు. ఈ సందర్భంగా అర్పిత మాట్లాడుతూ, "సముద్రంలో అలల తీవ్రత ఎక్కువగా ఉందని, ఒక్కో స్పీడ్‌బోటులో 10 మంది ప్రయాణికులు ఉండాలన్నారు . కానీ డబ్బులకు కక్కుర్తి పడి తక్కువ మందితొ బోట్ ను తీయడం వల్ల.. తెలికైన బోట్ అలల తాకిడికి తిరగబడిందని చెప్పుకొచ్చింది.





# హ్యాట్రిక్ విజయంతో టోర్నీ ముగించిన సన్‌రైజర్స్

**కోల్‌కతా:** ఐపీఎల్ 2025లో భాగంగా కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ విజృంభించింది. బ్యాటింగ్‌తో భారీ టార్గెట్‌ను నిర్దేశించి బౌలింగ్‌లో కూడా అదరగొట్టింది. దీంతో కొండంత లక్ష్యాన్ని చేరుకోలేక కోల్‌కతా చతికలపడింది. 168 పరుగులకే ఆలౌట్ అయింది. 110 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. అయితే ఇప్పటికే రెండు జట్లు కూడా ప్లేఆఫ్స్ రేసు నుంచి వైదొలిగిన విషయం తెలిసిందే. హ్యాట్రిక్ విజయంతో టోర్నీని ముగించింది సన్?రైజర్స్ జట్టు. తొలుత సన్‌రైజర్స్ హైదరాబాద్ నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 278 పరుగులు చేసింది. హెన్రిచ్ క్లాసెన్ (105లిబీ 39 బంతుల్లో 6 ఫోర్లు, 9 సిక్సులు) శతకంతో దుమ్మురేపాడు. ట్రావిస్ హెడ్ (76బీ 40 బంతుల్లో 6 ఫోర్లు, 6 సిక్సులు) అదరగొట్టాడు. అభిషేక్ శర్మ (32బీ 16 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్సులు) క్రీజులో ఉన్నంతసేపు కూడా మెరుపులు మెరిపించాడు. ఇషాన్ కిషన్ (29బీ 20 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్) ఆకట్టుకున్నాడు. కోల్‌కతా బౌలర్లలో సునీల్ నరైన్ 2, వైభవ్ అరోరా ఒక వికెట్ పడగొట్టారు. కొండంత లక్ష్యఛేదన కోసం బరిలో దిగిన కోల్‌కతా నైట్‌రైడర్స్ జట్టు, 18.4 ఓవర్లలో 168 పరుగులకు ఆలౌటైంది. మనీశ్ పాండే (37) టాప్ స్కోరర్‌గా నిలిచాడు. హర్షిత్ రాణా (34లి) పరుగులు రాబట్టాడు. ఓపెనర్ సునీల్ నరైన్ (31బీ 16 బంతులలో 3 ఫోర్లు, 3 సిక్సులు) కాస్త దూకుడుగా ఆడినా దాన్ని భారీ ఇన్నింగ్స్‌గా మాత్రం మలచలేకపోయాడు. అజింక్య రహానె (15), అంగ్‌క్రిష్ రఘువంశీ (14), రమణ్‌దీప్ సింగ్ (13), క్వింటన్ డాకాక్ (9), రింకు సింగ్ (9) తమ ఇన్నింగ్స్‌తో నిరాశపరించారు. రస్సెల్ గోల్డెన్ డకౌటయ్యాడు. సన్‌రైజర్స్ బౌలర్లలో జయదేవ్ ఉనద్కత్, ఇషాన్ మలింగ, హర్ష్ దూబే తలో మూడు వికెట్లు పడగొట్టారు. తమ జుట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు.



# 2025లో అద్భుతమైన ఫామ్‌లో రోహిత్ శర్మ

### మరిన్ని భారీ రికార్డులకు అడుగు దూరం



ముంబై ఇండియన్స్ స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ ఐపీఎల్ 2025లో అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. ఇప్పటివరకు ఆడిన 12 మ్యాచ్‌ల్లో రోహిత్ శర్మ 150 కంటే ఎక్కువ స్ట్రైక్ రేట్‌తో 305 పరుగులు చేశాడు. ఇందులో మూడు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఈ సీజన్‌లో ముంబై తరఫున అత్యధిక పరుగులు చేసిన మూడో ఆటగాడిగా రోహిత్ శర్మ నిలిచాడు. రోహిత్ కంటే ముందు ర్యాన్ రికెల్టన్(361), సూర్యకుమార్ యాదవ్(583) మాత్రమే ఉన్నారు.పంజాబ్ కింగ్స్ జట్టుతో జరగబోయే మ్యాచ్‌లో రోహిత్ శర్మ రెండు భారీ రికార్డులపై కన్నేశాడు. ఆ మ్యాచ్‌లో రోహిత్ శర్మ మరో 67 పరుగులు చేస్తే ఐపీఎల్‌లో 7000 పరుగుల మార్కును చేరుకుంటాడు. రోహిత్ ఆ ఘనతను సాధించిన రెండో బ్యాటర్ అవుతాడు. ఐపీఎల్‌లో విరాట్ కోహ్లీ మాత్రమే ఈ అరుదైన ఘనతను సాధించాడు. విరాట్ కోహ్లీ ఖాతాలో 8552 పరుగులు ఉండగా.. రోహిత్ శర్మ ఖాతాలో 6933 పరుగులు ఉన్నాయి. విరాట్, రోహిత్ తర్వాత క్యాష్ రీచ్ లీగ్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాళు ్గా శిఖర్ ధావన్(6769), డేవిడ్ వార్నర్(6565), సురేష్ రైనా(5528) ఉన్నారు. ఈ చారిత్రాత్మక విజయానికి చేరువలో ఉన్న రోహిత్ శర్మ ఐపీఎల్ 2025 ప్లేఆఫ్ మ్యాచ్‌లలో కూడా ఈ రికార్డును సాధించే అవకాశం ఉంది. ఎందుకంటే ముంబై ఇండియన్స్ ఇప్పటికే ప్లేఆఫ్స్‌లో తన స్థానాన్ని నిర్ధారించుకుంది. ఇది కాకుండా, రోహిత్ శర్మ ఐపీఎల్‌లో 300 సిక్సర్లు కొట్టిన రెండో ఆటగాడిగా నిలిచేందుకు కేవలం 3 సిక్సర్ల దూరంలో ఉన్నాడు. హిట్‌మ్యాన్ తన ఐపీఎల్ కెరీర్‌లో 297 సిక్సర్లు కొట్టాడు. ఐపీఎల్ చరిత్రలో అత్యధిక సిక్సర్లు కొట్టిన రికార్డు క్రిస్ గేల్ పేరిట ఉంది, అతను 357 సిక్సర్లు కొట్టాడు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..




# అంజలి టాలెంట్‌ను గుర్తించని టాలీవుడ్

హీరోయిన్ అంజలి గురించి పరిచయం అక్కర్లేదు. తెలుగు అమ్మయి అయినప్పటికి తమిళంలో స్టార్ హీరోయిన్‌గా ఎదిగింది. టాలీవుడ్‌లో మాత్రం ఎప్పడూ ఛాన్సుల కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి. వెంకీ, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, రామ్ చరణ్ వంటి స్టార్ హీరోలు జతకట్టిన.. అవకాశాలు మాత్రం దక్కడం లేదు. ఆమె మంచి నటిగా గుర్తింపు పొందినా పెద్దగా పట్టించుకోవడం లేదు. ప్రజెంట్ ఆమె చేతిలో ఒక్కటంటే ఒక్క తెలుగు సినిమా కూడా లేదు. గీతాంజలి మళ్లీ వచ్చింది, గేమ్స్ ఆఫ్ గోదావరి, గేమ్ ఛేంజర్ లాంటి వరుస ప్లాపులు ఆమెకు ఛాన్సులు లేకుండా చేస్తున్నాయి. గ్లామర్ షో చేస్తూ టాలెంట్ ఉన్నప్పటికి.. టాలీవుడ్ దర్శకులు ఆమెను కన్సిడర్ చేయడం లేదు. కానీ..తెలుగు ఇండస్ట్రీ కాదంటున్నా.. తమిళ చిత్ర పరిశ్రమ అంజలికి ఎప్పడూ ఛాన్సులు ఇస్తూనే ఉంది. రీసెంట్‌గా 'మదగజరాజా'తో బ్లాక్ బస్టర్ అందుకున్న ఈ తెలుగమ్మాయి.. ప్రస్తుతం కోలీవుడ్‌లో రెండు సినిమాలు చేస్తోంది. 'ఈగై' తో పాటు- 'పరందు పో' అనే మూవీ చేస్తోంది. పరాయి ఇండస్ట్రీ హీరోయిన్స్ ని కోట్లు పెట్టి తీసుకుంటారు.. కానీ తెలుగు టాలెంటెడ్ యాక్టర్స్ ను మాత్రం గుర్తించరు అనే అపవాదు ఎప్పటి నుంచో ఉంది. ఇక అంజలి విషయంలో ఇదే జరుగుతుంది.




# 28న మిరాయ్ మూవీ టీజర్

హనుమాన్' మూవీతో తేజ సజ్జా మార్కెట్ ఎలా పెరిగిందో తెలిసిందే. ఒక్కసారిగా పాన్ ఇండియా హీరో అయ్యాడు. తెలుగు సూపర్ హీరోగా మారిపోయాడు. దీంతో తన తదుపరి ప్రాజెక్ట్‌లు ఆచితూచి ఎంచుకుంటూ వస్తున్న తేజ, ప్రస్తుతం 'మిరాయ్' అనే చిత్రంలో ఫుల్ బిజీగా ఉన్నాడు. సూపర్ యోధ పాత్ర కోసం మరోసారి కంప్లీట్‌గా మేకోవర్ అయ్యారు తేజ. మనోజ్ మంచు విలన్‌గా, రీతికా నాయక్ కథానాయికగా నటిస్తున్న ఈ సినిమాకు సంబంధించి ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, స్పెషల్ గ్లింప్స్ సినిమాపై భారీ అంచనాలు పెంచాయి. ఇక తాజాగా ఇప్పడు మూవీ టీం నుంచి అప్డేట్ అయితే వచ్చింది. మే 28న టీ-జర్ రాబోతున్నట్లు- ప్రకటించారు. మిరాయ్ టీజర్ వచ్చిన తర్వాత లెక్క వేరేలా ఉంటు-ందని టీ-ం హైప్ పెంచేస్తోంది. కాగా ఈ ప్రకటనలో భాగంగా ఓ పోస్టర్ కూడా రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ లో తేజ రన్నింగ్ - ట్రైన్ పై వెళ్తు కనిపించాడు. ఇక వీరికి తగ్గట్టు-గా రానా కూడా మిరాయ్ మీద అంచనాలు పెంచే పనిలో పడ్డారు. కాగా ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా 8 భాషల్లో, 2డీ, 3డీ ఫార్మాట్లలో గ్రాండ్‌గా విడుదల చేయబోతున్నారు.



# కన్నప్పలో ప్రభాస్ పాత్ర అమోఘం

## ప్రమోషన్ కార్యక్రమంలో మంచు విష్ణు

కన్నప్ప ప్రమోషన్లు జోరుగా సాగుతున్నాయి. జూన్ 27న వస్తున్న ఈ సినిమాపై అంచనాలు రోజురోజుకూ పెంచేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రభాస్, కాజల్, అక్షయ్ కుమార్, మోమన్ లాల్ కీలక పాత్రల్లో చేస్తున్న సంగతి తెలిసిందే కదా. అయితే ప్రభాస్ పాత్ర గురించి పెద్ద చర్చ జరుగుతోంది. ఇప్పటికే ప్రభాస్ పాత్ర గురించి మంచు విష్ణు రకరకాల కామెంట్లు- చేస్తూ వస్తున్నాడు. తాజాగా ప్రభాస్ పాత్ర కన్నప్పలో ఎంత టైమ్ ఉంటుందో చెప్పి అందరినీ ఆశ్చర్యానికి గురి చేశాడు. ఈ సినిమాలో ప్రభాస్ ను అతిథి పాత్ర కోసం తీసుకోవాలని ముందుగా అనుకున్నాం. కానీ తర్వాత 30 నిముషాల వరకు ప్రభాస్ పాత్రను పెంచేశాం. చివరి 50 నిముషాలు ప్రభాస్ ను ప్రేక్షకులు చూసి ఎంజాయ్ చేస్తారు. నాకు తెలిసి ఈ పాత్ర ప్రభాస్ లైఫ్ లో ది బెస్ట్ అవుతుందని నేను అనుకుంటు-న్నాను. పాత్ర అద్భుతంగా వచ్చింది.ప్రభాస్ హైట్, ఫేస్ కట్ అవన్నీ దృష్టిలో పెట్టు-కుని డిజైన్ చేశాం. ప్రభాస్ కు మా నాన్న మోహన్ బాబుకు మధ్య వచ్చే సీన్లు అద్భుతంగా ఉంటాయి. ఇందులో మోహన్‌లాల్ పాత్ర 15 నిమిషాలు, అక్షయ్ కుమార్ 10 నిమిషాలు కనిపిస్తారు. సినిమా మొత్తం3 గంటల 10 నిమిషాలు ఉంటుంది. ప్రభాస్ పాత్ర మూవీపై మంచి ఇంపాక్ట్ చూపిస్తుంది' అంటూ చెప్పారు విష్ణు.

# పవన్‌కల్యాణ్ సినిమాలు ఆపే దమ్ము ఎవరికీ లేదు

- హరిహర వీరమల్లు విషయంలో తప్పగా వెళ్లింది
- థియేటర్ల బంద్ అన్నది లేనేలేదు
- మంత్రి దుర్గేశ్‌కు ఇదే విషయం చెప్పా
- మీడియా సమావేశంలో నిర్మాత దిల్ రాజ్



**హైదరాబాద్, మే 26:** పవన్ కళ్యాణ్ సినిమాలు నడవకుండా ఆపే దమ్ము ఎవరికీ లేదని, థియేటర్ల మేసివేత జరగదని నిర్మాత దిల్‌రాజ్ స్పష్టం చేశారు. గొడలవలతో అనవసరంగా థియేటర్ల మూత అంశం ప్రచారం జరిగిందన్నారు. థియేటర్ల వివాదం అంశం మీద అనేక చర్చలు జరుగుతున్న క్రమంలో నిన్న అల్లు అరవింద్ తర్వాత సోమవారం దిల్ రాజు మీడియా ముందుకు వచ్చారు. నిర్మాతలందరం ఎగ్జిబిటర్ల సమస్యలపై చర్చించాం. 'హరిహర వీరమల్లు' విషయంలో తప్పుగా వెళ్లింది. పవన్‌కల్యాణ్ సినిమాలను ఆపే దమ్ము, ధైర్యం ఎవరికీ లేదు. మంత్రి దుర్గేష్కు ఫోన్ చేస్తే థియేటర్లు మూసివేయరని స్పష్టంగా చెప్పా. తప్పుడుగా సమాచారం వచ్చిందని ఆయనకు వివరించా. జూన్ నెలంతా పెద్ద సినిమాలున్నాయి. ఈ సమయంలో సినీ పరిశ్రమను ఎలా కాపాడుకోవాలనేదే అందరి తపన అని అన్నారు. జూన్, జులై, ఆగస్టు సినిమాలకు కీలక సీజన్. ఈస్ట్ గోదావరిలో ఓ వ్యక్తితో మొదలైన సమస్య తెలంగాణకు ఆపాదించారు. సినిమా వాళ్లకు రెండూ ప్రభుత్వాలు చాలా ముఖ్యం. సినీ పరిశ్రమకు, ప్రభుత్వానికి మధ్యలో అనుసంధానంగా ఉండాలనే సీఎం రేవంత్‌రెడ్డి నన్ను ఎఫ్‌డీసీ ఛైర్మన్‌గా పెట్టారు. కళ్యాణ్‌గారు చెప్పాక పక్కంటికి వెళ్లినంత సులభంగా వెళ్లి పేపర్ పట్టుకొని టికెట్ ధరలు పెంచుకొని వస్తున్నారు. అందరం కలిసి ఐక్యంగా ఉండాలనే ఆలోచన మా దగ్గర తక్కువ. ఉత్తరాంధ్రలో మాకు డిస్ట్రిబ్యూషన్ ఆఫీసు ఉంది, అక్కడ 20 థియేటర్లు ఉన్నాయి. రెండు ప్రభుత్వాలు సినీ పరిశ్రమకు అండగానే ఉన్నాయి. ఛాంబర్‌లోనే కొట్టుకుంటారు. ఐక్యత లేదు. ఈ ఎపిసోడ్‌తో ఇప్పటికైనా తెర దించుదాం అని దిల్‌రాజు అన్నారు. ఇకపోతే అసలు ఈ వివాదం ఎక్కడ మొదలైంది అనే విషయం మీద ఆయన క్లారిటీ ఇచ్చారు. ఈ అంశం ఎక్కడ మొదలైంది అంటే ఏప్రిల్ 19వ తేదీన ఈస్ట్ గోదావరి డిస్ట్రిబ్యూటర్స్ ఎగ్జిబిటర్స్ అందరూ ఒక మీటింగ్ పెట్టుకున్నారు. అప్పుడు ఆ మీటింగ్ లో ఎగ్జిబిటర్లు వాళ్లకున్న సమస్యలు చెప్పుకొని రెంటల్ విధానాల్లో సినిమాలు ఆడిస్తే మాకు వర్కౌట్ కావడం లేదు కాబట్టి మాకు పర్సంటేజీ విధానం ఉంటే బాగుంటుందని డిస్ట్రిబ్యూటర్లకు చెప్పడం జరిగింది. ఈరోజు ప్రతి సినిమా సంవత్సరంలో 150 సినిమాలు రిలీజ్ అయితే 90 సినిమాలు అందరూ పర్సంటేజ్ విధానంలోనే రిలీజ్ చేస్తున్నారు. కొన్ని సినిమాలు మాత్రమే రెంట్ ఆర్ పర్సంటేజ్ విధానాల్లో ఆడుతున్నారు. అక్కడే ఎగ్జిబిటర్లకు కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. ఈ క్రమంలోనే ఈస్ట్ గోదావరిలో డిస్ట్రిబ్యూటర్లు ఎగ్జిబిటర్లు మీటింగ్ పెట్టుకుని వారు ఈ విధానం తీసుకురావాలని కోరడం జరిగింది. అయితే డిస్ట్రిబ్యూటర్లు ఆ విషయాన్ని ఒప్పుకోలేదు. అదే విషయం మా హైదరాబాదులో ఉన్న నిర్మాతల దృష్టికి వచ్చింది. ఏప్రిల్ 26వ తేదీన నిర్మాతల గిల్డ్ మీటింగ్ జరిగింది. ఆ మీటింగ్ సమయానికి ఒకవేళ జూన్ 1వ తేదీకి వారు కోరుకున్న విధంగా పర్సంటేజీ విధానంలో సినిమాలు ఆడించకపోతే సినిమా థియేటర్లో ఆపాలమే నిర్ణయం తీసుకున్నట్లు మా దృష్టికి తీసుకువచ్చారు. ఇది ఎగ్జిబిటర్లు డిస్ట్రిబ్యూటర్లు మధ్య ఈస్ట్ గోదావరి జిల్లాలో జరిగిన సంఘటన.. అది మా గిల్డ్ దృష్టికి వచ్చినప్పుడు గిల్డ్ లో ఉన్న నిర్మాతలు అందరూ అసలు వాళ్ళకి ఎందుకు వర్కౌట్ కావడం లేదు అని ఆలోచించి, ఒక ఆరు నెలలు వారికి అవుతున్న ఖర్చు ఏమిటి వారికి వస్తున్న ఆదాయం ఏమిటి అనే విషయాలు బేరీజు వేసి వారికి ఎందుకు వర్కౌట్ అవడం లేదు అనేది పరిశీలించడం కోసం వారిని స్టేట్‌మెంట్స్ తీసుకురావాలని అడుగుదామనుకున్నాం. వచ్చినప్పుడు డిస్కషన్ లో పెట్టి నిజంగా ఎగ్జిబిటర్లకు సమస్య ఉందా లేదా అనేది పరిశీలించాలి అనుకున్నాం. నిజానికి నేను డిస్ట్రిబ్యూటర్ గా దాదాపు అన్ని ఏరియాలో కవర్ చేస్తున్నాను. ఎగ్జిబిటర్ల కష్టాలు కూడా మాకు తెలుసు. మేము నిర్మాతలుగా లేదా డిస్ట్రిబ్యూటర్లుగా బాగా డబ్బులు వస్తుంటే మొదటి వారం రెంట్ ఇస్తున్నాం రెండోవారం పర్సంటేజీ విధానం ఇస్తున్నాం. ఇది వాళ్లకు నిజంగా ఇబ్బందికరమైన విషయమే. దానికి సొల్యూషన్ మేము చాలా రోజుల నుంచి అనుకుంటు-న్నాం కానీ ఉన్న పరిస్థితుల కారణంగా నిర్మాతలు కూడా హ్యాపీగా లేరు. కాబట్టి ఆ సొల్యూషన్ రావడం లేదు. అని ఆయన అన్నారు.

# వారం రోజులలో పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్..!

- ఏడాదిగా గ్రామాలలో పంచాయతీ కార్యదర్శుల పాలన
- సర్పంచులు లేనందువల్ల గ్రామాలలో కొంటూబడిన పాలన



**నేటి సాక్షి, నారాయణపేట,మే 26, ( ఇమామ్ సబ్ ) :** ఏడాది నుంచి గ్రామాలలో పరిపాలన కొంటుపడిపోయిందని పలు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, లాగే సీతమ్మ ఇతర మంత్రులు ఎన్నికల నోటిఫికేషన్ నున్నదని పలుమార్లు చెబుతూనే వస్తున్నారు. వారం పది రోజుల్లో గా సర్పంచ్, ఎంపిటిసి, జెడ్పిటిసి, ఎంపీపీ ఎన్నికలు రావచ్చని అధికార పార్టీ నాయకులు తీవ్రతరం చేస్తున్నారు. అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన గ్రామాలలో సమన్వయకర్తలుగా వ్యవహరిస్తూ ఇప్పటికే నారాయణపేట జిల్లాలోని పలు గ్రామాలలో పక్షంగా ప్రచారం తీవ్రతరం చేస్తున్నారు. పడి నుండి పలు గ్రామాలలో సర్పంచ్ అభ్యర్థులుగా ఎవరిని ఎవరిని నిలబెట్టాల్లో వేట మొదలైంది. టిఆర్ఎస్ పార్టీ విషయానికి వస్తే గ్రామాలలో ఎల్ల మీద లెక్కపెట్టే ప్రధాన నాయకుడు మాత్రమే కనిపిస్తున్నాడని పలువురు చర్చించుకుంటున్నారు. ఇక కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి విషయానికి వస్తే గ్రామాలలో ఆ పార్టీకి తగినంత నాయకులు లేరని మొత్తం మీద ప్రజలు అధికార కాంగ్రెస్ పార్టీ మరియు పదేండ్ల అధికారంలో ఉండి రాష్ట్రంలో అధికారం కోల్పోయిన టిఆర్ఎస్ ముఖ్య నాయకులే పరోక్షంగా శాసనసభ, పార్లమెంటు ఎన్నికల్లో బిజెపికి ఓటు పరోక్షంగా టిఆర్ఎస్ ఆరోపణలు ఉన్నాయని పలువురు అంటున్నారు. ఇప్పటిలో రాష్ట్రంలో టిఆర్ఎస్ బలం పుంజుకోలేక చతికిల పడిపోయిందని యువకులు అంటున్నారు. జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో టిఆర్ఎస్ నాయకులు ఎటు వైపు మొగ్గు చూపాలను తెలియని అయోమయం పరిస్థితులలో పడిపోయారని చెప్పవచ్చు. గ్రామాలలో కొంతమేరకు ప్రజలు పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారని వదంతులు ఉన్నాయి. ఈ విధంగా తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా మారనున్నాయి. టిఆర్ఎస్ తమ అభ్యర్థులు లేనిచోట బిజెపికి మద్దతు ఇస్తారని గుసగుసలు వినిపిస్తున్నాయి. గత ఏడాదిన్నర కాలంలో అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామాలలో తమ పరిపాలన కొనసాగిస్తున్నారు. గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ఆ పార్టీ సమన్వయకర్తలు, ఇందిరమ్మ కమిటీలు, నూతన కమిటీలు ఎన్నికలు కూడా పూర్తి చేయడం జరిగింది. గ్రామాలలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులను కలుపుకుంటూ పోతూ గ్రామాలలో పర్యటిస్తున్నారు. నియోజకవర్గ, జిల్లా నాయకులు, ఆ పార్టీ ఎమ్మెల్యేలు గ్రామాలలో పర్యటిస్తూ స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ సత్తా విజయం సాధించాలని గ్రామాలలో పర్యటిస్తున్నారు. కార్యకర్తల ద్వారా ప్రజల్లోకి తీసుకువెళ్లి స్థానిక సంస్థలు ఎన్నికల్లో విజయం సాధించేందుకు నాయకులు కార్యకర్తలు గ్రామ గ్రామాన పర్యటిస్తున్నారు. ఇక సిపిఐ సిపిఐ ఎంఎల్ వామపక్షాలు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏ పార్టీకి మద్దతిస్తారో వేసి చూడాల్సి ఉంది.

# తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బడిబాట

## ప్రజలకు వద్దకు బడిబాట కార్యక్రమం

**నేటి సాక్షి,నారాయణపేట,మే 26 :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బడిబాట కార్యక్రమం స్కూల్ ఆఫ్ డైరెక్టర్ హైదరాబాద్ గారి ఆదేశానుసారంగా ప్రజలకు వద్ద బడిబాట కార్యక్రమం సోమవారం అంగన్వాడి టీచర్ మరియు మహిళా సంఘ సభ్యులతో జాజాపూర్ లో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయురాలు భారతి మాట్లాడుతూ విద్యార్థులను అంగన్వాడి సెంటర్ లో మరియు పాఠశాలల్లో మీ విద్యార్థులు అధిక సంఖ్యలో చేర్పించాలని అన్ని వసతులతో ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని ప్రతి సంవత్సరము విద్యార్థులకు ఉచిత నోట్ బుక్స్ ఉచిత పుస్తకాలు రెండు జతల దుస్తులు రాగి జావా విద్యార్థిగా అందించడం జరుగుతుందని ప్రైవేట్ పాఠశాలల కన్నా ప్రభుత్వ పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉంటారని తెలియజేశారు ప్రభుత్వ పాఠశాలలో చదివేటువంటి విద్యార్థులకు వివిధ ఎంట్రన్స్ లలో ప్రాధాన్యత ఉంటుందని తెలియజేశారు మీ విద్యార్థులను అధిక సంఖ్యలో అడ్మిషన్ చేయాలని తెలియజేశారు పాఠశాల ఉపాధ్యాయబృందం




విజయ హెచ్ భాను ప్రకాష్ మరియు అంగన్వాడీ టీచర్స్ మధుసూదన్ రావు అనంతమ్మ సంయుక్త కమల అంగన్వాడి సహాయకులు చైతన్య రాధిక మరియు విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పహల్గామ్ హత్యలపై విచారణ జరపాలి

## సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ నాయకులు. జమ్మిచేడు కార్తీక్, బీరెల్లి దానయ్య

**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** పహల్గామ్ హత్యలపై పూర్తి స్థాయిలో విచారణ జరపాలని సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ గద్వాల జిల్లా నాయకులు జమ్మిచెడు కార్తీక్, బీరెల్లి దానయ్య, డిమాండ్ చేశారు. సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ కార్యాలయంలో విలేకలా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నెలలో కాశ్మీర్ లోయలో ఉగ్ర దాడి జరిగిందని, దాడి చేసిన వారిని ఇప్పటికి వరకు కేంద్ర ప్రభుత్వం గుర్తించి పట్టుకోలేదని, ఆపరేషన్ సింధూర్లో యుద్ధం ఆర్ధాంతరంగా ముగింపును అమెరికా అధ్యక్షుడు ట్రంపు ప్రకటించడంలో అంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. అమెరికా సామ్రాజ్యవాద అధినేతకు అధికారం ఎవరిచ్చారని ఆయన నిలదీశారు. ప్రపంచంలో అతి పెద్ద దేశమైన మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ భారత పార్లమెంటులో కానీ, దేశంలోని విపక్ష రాజకీయ పార్టీల సమావేశం ఏర్పాటు చేసి కానీ, చర్చించకుండా నేరుగా యుద్ధ విరమణ ప్రకటన ట్రంపు చేయడం, నరేంద్ర మోడీ మౌనవ్రతం పాటించడం పరిశీలిస్తే నరేంద్ర మోడీ ప్రభుత్వం అమెరికా అధ్యక్షుడు ట్రంప్కు లొంగిపోయి మోకరిల్లినట్లుగా ఉందని ఆయన అన్నారు. ఆపరేషన్ సింధూర్ పేరుతో భారత ప్రజల దేశభక్తికి పరీక్ష పెట్టిన, నరేంద్ర మోడీ సర్కార్ అనుసరిస్తున్న విధానంపై అనేక అనుమానాలు ఏర్పడుతున్నాయని ఆయన అన్నారు. పాకిస్తాన్ సరిహద్దుకు 180 కిలోమీటర్ల దూరంలో ఉన్న పహల్గాం యాత్రికులపై టెర్రరిస్టులు అతికిరాతంగా దాడి చేసి హత్య చేసి, మాయం కావడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుందని ఆయన అన్నారు. పటిష్టమైన నిఘా విభాగం, సైన్యం కలిగి యున్న ఎందుకు ఇలా జరుగుతుందని ఆయన ప్రశ్నించారు. దేశంలో ప్రజలు శాంతిగా ఉండాలంటే ప్రజల మౌలిక సమస్యలు పరిష్కరించబడాలని, నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను విస్మరించి, ప్రజల నిరసనను భరించలేక పోతుందని, వారి పక్షాన గొంతెత్తి న వారిని రకరకాల ముద్ర వేసి హత్య చేస్తుందని ఆయన అన్నారు. పహల్గామ్ హత్యలపై పూర్తి స్థాయిలో విచారణ జరపాలని, ఆపరేషన్ సింధూర్లో దాగి ఉన్న నిజాలతో అన్ని కోణాలను బహిర్గతం చేయాలని, అదేవిధంగా మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి నంబాల కేశవరావు తదితరుల హత్యలపై సిట్టింగ్ జడ్జి చే న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గంజిపేట కోళ్ల అంజి, జమ్మిచెడ్ రామకృష్ణ, ఎం సుధాకర్ , భరత్, గౌతమ్, తదితరులు పాల్గొన్నారు.




# చరిత్రలో నిలిచిపోయేలా మహానాడు జరగనుంది

## కడపలో మహానాడు ఏర్పాట్లను పరిశీలించిన చిత్తూరు పార్లమెంటుసభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు.

**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) చిత్తూరు (కడప) :** చరిత్రలో నిలిచిపోయేలా కడపలో మహానాడును నిర్వహించనున్నట్లు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలిపారు. కడప వేదికగా ఈనెల 27, 28, 29 జరగనున్న మహానాడు ఏర్పాట్లను సోమవారం చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు టీడీపీ శ్రేణులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కడపలో జరిగే ఈ మహానాడుకు ఓ ప్రత్యేకత ఉందన్నారు. టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు , మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా నిర్వహిస్తున్న మహానాడుకు గొప్ప చారిత్రక నేపథ్యం ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహానాడును ఏటా ప్రతిష్టాత్మకంగా నిర్వహించడం తెలుగు దేశం పార్టీకి, పార్టీ శ్రేణులకు గర్వకారణంగా నిలుస్తోందని ఆయన తెలియజేశారు. కడప గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిచెప్పేలా మహానాడును జయప్రదం చేయడమే తమ



లక్ష్యమని చెప్పారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు.

# చురుగ్గా కొనసాగుతున్న శ్రీ శ్రీ శ్రీ కట్ట మైసమ్మ దేవత మరమ్మత్తు పనులు



**నేటి సాక్షి,నారాయణపేట, మే 26 :** పేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో మహబూబ్నగర్ వెళ్లే రోడ్డు పక్కనున్న పెద్ద చెరువు ఉన్న శ్రీ శ్రీ శ్రీ కట్టమైసమ్మ పనులు చురుగ్గా మొదలయ్యాయి, కావున గ్రామస్తులు, రాజకీయ నాయకులు యువతీ య-ువకులు, వివిధ సంఘం నాయకులు, కలిసికట్టుగా ఈ కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని, అమ్మవారి ఆశీస్సులు పొందాలని, అందరు కూడా కలిసికట్టుగా ముందుకు సాగాలని, కోరుతున్నారు.

# జాతీయ స్థాయి నెట్ బాల్ పోటీలకు గురుకులం క్రీడాకారులు



**నేటి సాక్షి, నారాయణపేట, మే 26 :** ఈనెల 28నుండి30 వరకు మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని అల్ఫన్ అకాడమీ ఇండోర్ సిటీలో జరిగే 3 వ ఫాస్ట్5 జాతీయస్థాయి సబ్ జూనియర్ బాలబాలికల నెట్ బాల్ పోటీలో తెలంగాణ రాష్ట్రం తరఫున పాల్గొనుటకు గాను స్థానిక కొండాపూర్ విరిగిన గురుకులంలో 10వ తరగతి చదువుతున్న శివ 9వ తరగతి చదువుతున్న అరుణ్ ఎంపికయ్యారని వీరు ఈనెల 16 నుండి 17 వరకు జనగాం జిల్లాలో జరిగిన 4వ తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ బాల బాలికల ఫాస్ట్ 5నెట్ బాల్ పోటీలలో నారాయణపేట జిల్లా ప్రతినిత్యం వహించి ప్రతిభ కనబరిచి ఈ పోటీలకు ఎంపికయ్యారని కోచ్ డాక్టర్ ఎం రామ్మోహన్ గౌడ్ తెలిపారు మీరు ఎంపిక పట్ల గురుకులం ప్రిన్సిపాల్ ఎం రాజారాం వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ సాంబయ్య నాయక్ పి ఈ టి ఆంజనేయులు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# నూతన తహసీల్దార్ గా సంధ్యారాణి



**నేటి సాక్షి,వేమనపల్లి :**వేమనపల్లి మండల నూతన తహసీల్దార్గా ఎ.సంధ్యారాణి సోమవారం బాధ్యతలు స్వీకరించారు.దండేపల్లి మండలం నుండి ఆమె బదిలీపై వేమనపల్లికి వచ్చారు.ఈ సందర్భంగా తహసీల్దారు మాట్లాడుతూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటు రెవెన్యూ పరమైన సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.అనంతరం సిబ్బంది నూతన తహసీల్దార్ కు పుష్పగుచ్చాన్ని అందించి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ పోచయ్య,సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ఈశ్వర్ యాదవ్ జన్మదిన వేడుకలు



**నేటి సాక్షి, నారాయణపేట, మే 26 :** బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ ఈశ్వర్ యాదవ్ గారి జన్మదిన వేడుకలను సోమవారం నాడు మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి గారి నివాసంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు ఈ సందర్భంగా వారిని పూలమాల శాలువా కప్పి సత్కరించి కేకు కట్ చేయించడం జరిగినది కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి నరసింహ గౌడ్ పట్టణ అధ్యక్షుడు చిన్న హనుమంతు మాజీ కౌన్సిలర్లు అన్వర్ హుస్సేన్ జగ్గలి రాములు ఎరుకలీ మొగిలప్ప మాజీ ఎంపిటిసి ఆసిరెడ్డి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జుట్ల శంకరు సుదర్శన్ గౌడ్ రామకృష్ణారెడ్డి ఎలిగండ్ల బాలప్ప ఎండి మనఆన్ పారేవుల లక్ష్మణు నర్సింహులు హనుమంతు కర్ని వెంకటయ్య ఇతరులు పాల్గొన్నారు.

# కరెంటు కోసం రైతుల ధర్నా



**నేటి సాక్షి,గన్నేరువరం,(బుర్ర అంజయ్య గౌడ్):** విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో తన వ్యవసాయ మోటార్ కు కరెంటు లేకుండా పోయిందని నీళ్లు లేక పాడి పశువులు అల్లాడుతున్నాయని ఓ రైతు దంపతులు సోమవారం కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలం గునుకుల కొండాపూర్ పెట్రోల్ బాంక్ వద్ద గేదెలతో రోడ్డుపైన బయటాయించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా రైతు కొరివి పోచయ్య,సుశీల, దంపతులు మాట్లాడుతూ గునుకుల కొండాపూర్ నుండి కరీంనగర్ కు వెళ్ళే ప్రధాన రహదారిపై నెల రోజులక్రితం ఐకెపి ధాన్యము తరలించే లారీ తగిలి విద్యుత్ వైర్లు తెగి రోడ్డుపై పడిపోవడంతో విద్యుత్ అధికారులు వైర్లను తొలగించరని అప్పటినుండి తన వ్యవసాయ బావికి కరెంటు లేక పశువులకు నీళ్లు పెట్టడానికి నానాపాట్లు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ అధికారులకు కరెంటు సరఫరా చేయాలని అనేకసార్లు వేడుకున్నప్పటికీ కరెంటు కనెక్షన్ ఇవ్వడం లేదని సామాగ్రి కొనుగోలుకు ఐదువేల రూపాయలు ఖర్చవుతాయని అవి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారని ఆరోపించారు. విద్యుత్ శాఖ ఉన్నంత అధికారులు తక్షణం స్పందించి కరెంటు కనెక్షన్ పునర్దించి ఆదుకోవాలని రైతు దంపతులు వేడుకున్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
మంగళవారం
27 మే 2025


# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు 37 వినతులు

## కమిషనర్ ఎన్.మౌర్య



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు 37 వినతులు వచ్చాయని కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఫోన్ ద్వారా పది మంది తమ సమస్యలు తెలుపగా, 27 మంది నేరుగా వచ్చి వినతులు సమర్పించారు. తమ వార్డుల్లో సమస్యలు పరిష్కరించాలని డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, ఆర్.సి.మునికృష్ణ, కార్పొరేటర్లు శైలజ, నరసింహ ఆచారి, నరేంద్ర లు కమిషనర్ ను కోరారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రైల్వే స్టేషన్, తదితర ప్రాంతాల్లో కుక్కల బెడద ఎక్కువగా ఉందని, నెహ్రూవీధిలో ఇంటి కొళాయి తొలగించినా బిల్లు వస్తోంది పరిష్కరించాలని, వైఎస్ఆర్ మార్గ్ లో టిడిఆర్ బాండ్ ఇప్పించాలని, శ్రీకృష్ణ నగర్ లో చర్చి నుండి వచ్చే శబ్దాల వలన ఇబ్బందులు పడుతున్నాము పరిష్కరించాలని, రాఘవేంద్ర నగర్ నందు వీధి దీపాలు ఏర్పాటు చేయాలని, రవీంద్ర నగర్ , వెంకటేశ్వర కాలని నందు సిసి రోడ్లు, నీటి సౌకర్యం కల్పించాలని, జగనన్న కాలనీలో తనకు ఇచ్చిన స్థలం రాళ్ళ మధ్యలో ఉంది వేరొక చోట ఇప్పించాలని, మధురానగరిలో కొద్దిపాటి వర్షానికే నీరు చేరుతున్నాయి పరిష్కరించాలని, కోరమేనుగుంటలో అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని, చంద్రశేఖర్ కాలనిలో యు డి ఎస్ ఓవర్ఫ్లో అవుతున్నది అరికట్టాలని, చెన్నారెడ్డి కాలనిలో పారిశుద్ధ్యం మెరుగ్గా చేపట్టాలని, సాయి విష్ణు లే ఔట్ లో ఆక్రమణలు నివారించాలని కోరారని తెలిపారు. ఆయా సమస్యలను విభాగాల వారికి పంపి వెంటనే పరిష్కరించాలని ఆదేశించామని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, డీసీపీ మహాపాత్ర, ఫైర్ డి.ఈ.లు, ఏసిపి లు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు ఉన్నారు.

# నిలువు దోపిడీ చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలు

## ప్రైవేట్ పాఠశాల ఫీజులు నియంత్రించాలని తాసిల్దార్ అమర్నాథ్ కృష్ణ వినతి పత్రం



**నేటి సాక్షి, నారాయణపేట, మే 26 :** నారాయణ పేట్ పట్టణంలో నిర్వహిస్తున్న ప్రైవేటు పాఠశాలలలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్నారు, పాఠశాలలోనే పాఠ్యపుస్తకాలు, స్కూల్ డ్రెస్సులు అమ్ముతూ విద్యార్థుల తల్లిదండ్రులను నిలువు దోపిడీ చేస్తున్నారు, కొన్ని పాఠశాలలో నిబంధనలకు విరుద్ధంగా ప్లేగ్రౌండ్ లేకుండా ఫస్ట్ ఫ్లోర్ పై నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న పాఠశాలలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని , అలాగే ఫీజులను నియంత్రించి, నిరుపేదలకు 25% ఉచిత విద్య అందించేలా ప్రైవేట్ పాఠశాలల యా జమాన్యాలను ఒప్పించాలని లేనియెడల ఆందోళన కార్యక్ర మాలు నిర్వహిస్తాం అని బీసీ జాగ్రత్త సేన ఆధ్వర్యంలో నారాయణపేట మండల తాసిల్దార్ అమర్నాథ్ కృష్ణ వినతిపత్రం అందజేసిన బిసి సేన నాయకులు ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా అధ్యక్షులు ఎడ్ల కుర్మయ్య, అసెంబ్లీ అధ్యక్షులు బొడ్డు గణేష్, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి గూని అశోక్ యాదవ్, సాయిలు తదితరులు పాల్గొన్నరు.

# ప్రజా ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

## పేట జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్



**నేటి సాక్షి,నారాయణపేట, మే 26 :** ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ గారుల జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 08 మందిలో 02 ఆస్తి తగదాలకు సంబంధించిన ఫిర్యాదులు రాగా, 03 భూ తగాధలకు సంబంధించినవి,02 ఫ్యామిలీ గొడవలు,1) డబ్బులకు సంబంధించినవి రావడం జరిగింది. అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై మొదటగా నమోదు చేయాలని అనంతరం క్షేత్ర స్థాయిలో బాధితుల గ్రామాలకు వెళ్లి విచారించి తదుపరి చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని ఎస్పి గారు తెలిపారు. భూతగాధలకు సంబంధించిన ఫిర్యాదులను రెవెన్యూ అధికారులతో కలిసి సమన్వయంతో పనిచేసి త్వరితగతిన కేసులను పరిష్కరించాలని అధికారులకు తెలిపారు. ఎస్పీ ఆఫీస్ కి, పోలీస్ స్టేషన్ కి వచ్చే ఫిర్యాదు దారులు మధ్యవర్తులని తీసుకురావద్దని బాధితులు మాత్రమే వచ్చి ప్రత్యక్షంగా కలిసి ఫిర్యాదుకు సంబంధించిన విషయాలు తెలపాలని ఎస్పి గారు తెలిపారు.

# రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలని డిమాండ్



## తిరుపతి జిల్లా మామిడి రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలని డిమాండ్ చేస్తూ సోమవారం తిరుపతి జిల్లా కలెక్టరేట్ ఎదుట నిరసన

**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :**తిరుపతి జిల్లా మామిడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేస్తూ సోమవారం తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట మామిడి రైతులు నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరుపతి జిల్లా మామిడి రైతులమైన మేము ప్రభుత్వ సలహాలు, సూచనలు మేరకే జిల్లాల విస్తారంగా, విజయవంతంగా మామిడి పంటను సాగు చేశామని, మామిడి సాగులో సంరక్షణ కొరకు కాపలా, దుక్కిదున్ను వాహనాల డీజిల్, ఎరువులు, క్రిమిసంహారక మందుల వినియోగం, కాపు కోత కూలీలు మొదలగు ఖర్చులతో రైతులు దివాలా తీస్తున్నారని ఆవేదన చెందుతున్నారు అన్ని ఓర్చి పంటకోసి విక్రయించినప్పటికి ధరలు ఆశాజనకంగా లేదని ధరలు లేక కాయలు కోయకపోతే కాయలు పాడైపోతున్నాయని మార్కెట్లు దళారులు అందరూ సిండికేట్ అయ్యి రైతులను నిలువునా ముంచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తోతాపూరి మామిడికి రూ. 15/- కనీస మద్దతుధర కల్పించాలని, మార్కెట్ యాజమాన్యం రోజు వారి రేట్లు డిస్ ప్లే చేయలని కోరారు. హెచ్చరించారు స్థానిక ఎమ్మెల్యే పులివర్తి నాని మామిడి రైతులకు గిట్టుబాటు ధరలు కలిపిస్తామని మాటిచ్చి మాట తప్పారని చెప్పారు న్యాయం కోసం కడపలో జరుగు మహానాడులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి మా సమస్యలు వివరిస్తామని తెలిపారు తిరుపతి జిల్లా మామిడి తోటల రైతులు తిరుపతి జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ ని కోరి వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వం చొరవ తీసుకొని మామిడి రైతులకు కనీస గిట్టుబాటు ధర కల్పించాలని అలా చేయకపోతే మామిడి రైతులు ఆత్మహత్యకు చేసుకునేందుకు సిద్ధమని హెచ్చరించారు మా మరణానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని రైతులు తెలిపారు ఈ కార్యక్రమంలో మామిడి రైతులు జింకలమిట్ట చంద్రశేఖర్, మనోహర్ రెడ్డి, బాల శంకర్, నాగిరెడ్డి, రమేష్, చంద్రబాబు, మధు నాయుడు, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గన్నేరువరం కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మృతి



**నేటి సాక్షి,గన్నేరువరం,(బుర్ర అంజయ్య గౌడ్) :** గన్నేరువరం మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొలుపుల రవీందర్ ఇటీవల రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం కొదు-రుపాక నాంపల్లి మధ్యలో రహదారిపై రోడ్డు ప్రమాదం జరిగింది. హుటాహుటిన అంబులెన్స్ లో కరీంనగర్ ప్రైవేట్ ఆసుపత్రి కి తరలించారు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాదు కు తరలించారు.చికిత్స పొందుతుండగా గుండెపోటు రావడంతో రవీందర్ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతునికి ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు ఉన్నారు. మృతుని కుటుంబానికి సీనియర్ జర్నలిస్ట్ బుర్ర రాజ్ కోటి గౌడ్ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ



**నేటిసాక్షి ప్రతినిధి చందుర్తి (సతీష్) :** బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి పార్లమెంట్ సభ్యులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సహకారంతో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద NREGS సోమవారం చందుర్తి మండలం లింగంపేట గ్రామం లో బూత్ అధ్యక్షులు బందెల వెంకటేష్ ఆధ్వర్యంలో 5 లక్షల నిధులతో సిసి రోడ్డు భూమి పూజ చేసి ప్రారంభించడం జరిగింది. సహకరించిన జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి నియోజకవర్గ ఇంచార్జి వికాస్ చేన్నమనేని, మాజీ జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ కు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో మడిపెల్లి రాజిరెడ్డి, కముటం శ్రీను, దుమాల కరుణాకర్, దుమాల నరేష్, ఈగ శ్రీధర్,సూత్రం సాగర్, ప్రభాకర్ దినేష్,భూమయ్య, అక్షయ్, అజయ్, శెంకర్ మరియు బీజేపీ నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

# రోహిణి కార్తె ప్రారంభం.. రోళ్లు పగిలే ఎండల్లేవు!



**నేటి సాక్షి,గన్నేరువరం,(బుర్ర అంజయ్య గౌడ్) :** క్రమం తప్పకుండా కురుస్తున్న వర్షాలకు పరిస్థితులే మారిపోయాయి. నేటి నుంచి రోహిణి కార్తె ప్రారంభమైంది. సాధారణంగా రోహిణి కార్తెలో రోళ్లు (బండలు) పగిలేలా ఎండలు ఉంటాయని నానుడి. నైరుతి రుతుపవనాలు కేరళను తాకడంతో ఇప్పుడు ఆ పరిస్థితి లేనట్లే కనిపిస్తోంది.మరోవైపు కాలం ముందే వచ్చేసిందని, ఆ తర్వాత వర్షాలు ముఖం చాటేస్తాయే మోనని కొందరు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు..

# దశదిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :**రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జనప్రియ విలాస్‌లో నివాసం ఉండే స్వర్గీయ కాటమోని సుదర్శన్ గౌడ్ దశదిన కార్యక్రమం సోమవారం నాడు ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పాల్గొని గౌడ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.కార్యక్రమంలో సుర్ణకంటి అర్జున్, పెద్దబావి ఆనంద్ రెడ్డి, శ్రీనివాస్ రాజ్, పెద్దబావి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా...




## జాతరలతో ఆధ్యాత్మిక శోభ..!

### ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి



**నేటిసాక్షి, త్రిపురారం :** కోరిన కోరికలు తీర్చే భక్తుల కొంగుబంగారమై విరసిల్లుతున్న శ్రీ శ్రీ శ్రీ సావిత్రి బంగారు మైసమ్మ జాతర మండలంలోని లోక్య తండాలో సోమవారం అంగరంగ వైభవంగా జాతర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ మర్యాదలతో పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముడిమల్ల బుచ్చిరెడ్డి, అనుముల శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్ నాయక్, దానావత్ వెంకటేశ్వర్లు, అనేకమంది భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి శ్రీ శ్రీ శ్రీ సావిత్రి బంగారు మైసమ్మ తల్లిని భక్తిశ్రద్ధలతో పూజించి, జాతర వేడుకను తిలకించారు.

## ఇందిరమ్మ రాజ్యంలోనే పేదోడికి న్యాయం జరుగుతుంది



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కందుకూరు మండలం కొలనుగూడ గ్రామం లో కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల ప్రోసిడింగ్ పత్రాలను గ్రామ కమిటీ సభ్యులు బండరాజు గ్రామ సెక్రటరీ శ్రీనివాస చారి , ఇందిరమ్మ కమిటీ సభ్యులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇండ్ల నిర్మాణాల ప్రొసీడింగ్స్ అందజేసి భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు బండ రాజు, కాంగ్రెస్ పార్టీ గ్రామ ఉపాధ్యక్షులు వి, చంద్రశేఖర్ యాదవ్, సీనియర్ నాయకులు బండ కృష్ణయ్య, ఆదార్ల బాలరాజు, శంకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు , లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ ఘనంగా ప్రారంభం



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం నల్ల చెరువు తండా గూడెం మరియు మాణిక్యము గుడా గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ,గ్రామ శాఖ అధ్యక్షులు లోకేశ్వర్ రెడ్డి, ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు వడ్డేమోని దావీదు, అర్చన నాయక్,ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు మహిళలు, నిబంధనల ప్రకారం ఎంపికైన లబ్ధిదారులతో కలిసి భూమి పూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు నూతన ఆశలు చిగురించాయి. ఇండ్ల నిర్మాణం ద్వారా నిస్సహాయులకు నూతన జీవనాధారాన్ని కల్పించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది.

# మృతదేహాలను తక్షణమే బంధువులకు అప్పగించాలి

- కేశవరావు శవాన్ని చూసి భయపడుతున్న ప్రభుత్వాలు
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పీ హరినాద్ రెడ్డి డిమాండ్




**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** సిపిఐ మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు తో సహా ఆ పార్టీ నాయకులు ఆదివాసీల్ని హత్య చేసిన మోడీ ప్రభుత్వ ఫాసిస్ట్ చర్యను ఖండిస్తూ ఆ మృతదేహాలను వారి బంధువులకు వెంటనే అప్పగించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి హరినాధ రెడ్డి డిమాండ్ చేశారు సోమవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో దళిత ఆదివాసీలను హత్యలు చేస్తూ మావోయిస్టులను అంతం చేస్తున్నామని వేడుకలు జరుపుకుంటూ బాధ్యత కలిగిన ప్రధాని మనుషులు చంపడాన్ని అభినందించడం అంటే అది ఆటవిక చర్యగా ఆయన అభివర్ణించారు . చత్తీస్గడ్ లో నారాయణపూర్ మారణకాండ తో సహా అడవుల్లో సాగిస్తున్న మరణ హోమంపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని ఆపరేషన్ కగార్ ను తక్షణమే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు ఖనిజ సంపదలతో కూడిన అడవులను బడా కార్పొరేట్లకు అప్పగించే ప్రయత్నంలో భాగమే ఈ ఆపరేషన్ కగారని ఆయన స్పష్టం చేశారు ఆపరేషన్ కగార్ పేరుతో మనుషులను సంపగలరేమో కానీ మావోయిస్టుల ఆలోచన విధానాన్ని వారి సిద్ధాంతాలను చంపలేరని ఆయన సూచించారు ప్రభుత్వాలకు చిత్తశుద్ధి ఉంటే మావోయిస్టులు ఏ సమస్యలపై పోరాటం చేస్తున్నారో ఆ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడుతూ శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు మావోయిస్టులు కాల్పుల విరమణ ప్రకటించిన శాంతి చర్చలకు పోకుండా చంపడమే పనిగా పెట్టుకోవడం రాజ్యాంగ విరుద్ధమని అప్రజాస్వామిక చర్యలు ఎక్కువ కాలం మనగడ కొనసాగించలేవని హెచ్చరించారు గత మూడు రోజులుగా కేశవరావు తమ్ముడు రాంప్రసాద్ మరో మావోయిస్టు నేత నాగేశ్వరరావు బంధువులు నంద్యాల జిల్లాకు చెందిన సంగీత బంధువులు మృతదేహాల కోసం పడి కాపులు కాయడం ఏంటని ప్రశ్నించారు అంటే నేడు మృతదేహాలు కూడా ప్రభుత్వాలను భయపెడుతున్నాయని దీనిబట్టి తెలుస్తుందన్నారు హైకోర్టు అనుమతులు ఇచ్చిన మృతదేహాలను బంధువులకు అప్పగించకపోవడంపై కోర్టు ధిక్కరణ కింద పోలీసులపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మావోయిస్టుల శవాలకు భయపడుతున్నట్లుగా కనిపిస్తున్నదని ఆయన అన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజల పట్ల ప్రజాస్వామ్యం పట్ల ఏ మాత్రం విశ్వాసం ఉంటే తక్షణమే మావోయిస్టులు శవాలను వారి బంధువులకు అప్పగించడానికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు లేకుంటే భవిష్యత్తులో ప్రజలే తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు ఈ విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య కే రాధాకృష్ణ , వి ఉదయ్ కుమార్, ఎ ఐ టి యు సి జిల్లా నాయకులు అల్లబక్షు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ కేసులను న్యాయఅధికారుల సమన్వయంతో పరిష్కరించాలి

### పేట జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్




**నేటి సాక్షి, నారాయణపేట,మే 26 :** సోమవారం సాయంత్రం జిల్లా పోలీసు కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్లో ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ గారులి జిల్లా పోలీస్ అధికారులు, కోర్టు డ్యూటి అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి రానున్న జాతీయ లోక్ అదాలత్ లో న్యాయ అధికారుల సమన్వయంతో క పెండింగ్ లో ఉన్న కేసులను ఆన్లైన్లో ప్రొజెక్టర్ ద్వారా వివరించి ఎక్కువ మొత్తంలో పరిష్కరించాలని సూచించారు. జిల్లా పరిధిలో సైబర్ నేరాలకు సంబంధించి రకరకాల బ్యాంక్ లలో అమౌంట్ ఫ్రిజ్ అయి ఉన్నాయి అలాంటి కేసులను బ్యాంకు అధికారులతో మాట్లాడి బాధితులకు సంబందించిన అమౌంట్ క్లెయిమ్ అయ్యే విధంగా చూసి లోక్ అదాలత్ లో పరిష్కరించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ.. ప్రతి కేసులో నాణ్యమైన ఇన్వెస్టిగేషన్ను త్వరితగతిన పూర్తి చేసి, నిర్ణీత సమయంలో కేస్ ఫైల్ కోర్టు కు పంపేవిధంగా చూడాలని పోలీసు అధికారులకు సూచించారు. కోర్ట్ డ్యూటి అధికారులు చార్జ్ షీట్ దాకలు మొదలుకొని, తీర్పు వెలువడే వరకు ఫిర్యాది, బాదితులకు అండగా ఉంటూ, నిందితులు సాక్షులను ఇబ్బందులు కలిగించకుండా చూడాలన్నారు. వీలైనన్ని ఎక్కువ కేసులో దోషులకు శిక్ష పడేలా చూడాలని, పోక్సో, అత్యాచార కేసులలో దోషులు తప్పించుకోవడానికి వీలులేదు అన్నారు. చట్టం ముందు దోషులకు శిక్ష పడినప్పుడే తిరిగి నేరం చేయడానికి వెనకడుగు వేస్తారని, ప్రజలలో పోలీసుల పై నమ్మకం పెరుగుతుందని అన్నారు. కోర్ట్ డ్యూటి అధికారులు కోర్ట్ అధికారులతో మంచి కమ్యూనికేషన్ సమన్వయం కలిగి వివిధ కేసులలో ఎలాంటి పెండింగ్ లేకుండా చూడాలని, శిక్ష పడేలా ఫిర్యాది, సాక్షులకు గైడ్ చేయాలని అన్నారు. అనంతరం సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ.. కోర్ట్ డ్యూటి పోలీసు అధికారులు వారానికి ఒక్కసారి సంభందిత యస్.హెచ్.ఓ లతో కో-ఆర్డినేషన్ మీటింగ్ పెట్టుకొని, వివిధ కేసులల్లో సమన్స్, కేసు ప్రాపర్టీ వంటి అంశాల గురించి చర్చించాలని అన్నారు. డ్యూటి పరంగా ఎలాంటి సమస్యలున్న నేరుగా నా దృష్టికి తీసుకురావాలని సూచిస్తూ.., విధి నిర్వహణలో అలసత్వం చూపరాదని అన్నారు. వివిధ కేసులలో సైంటిఫిక్, ఎలక్ట్రానిక్ సాక్షాదారాలు చాలా కీలకం అని, ఈ సాక్షాదారణ వలన నిందితులను తప్పించుకోవడానికి అవకాశం లేదని ప్రతి కేసులో సైంటిఫిక్ వీడియో ఫోటోగ్రఫీ చాలా కీలకమన్నారు. అవన్నీ చూపించు కోర్టులో నేరస్తులకు శిక్ష పడే విధంగా చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో సిఐ లు రామ్ లాల్, రాజేందర్ రెడ్డి, సైదులు, ఎస్సై లు, కోర్ట్ డ్యూటి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే



**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** సోమవారం గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు గద్వాల టౌన్ వివిధ వార్డ్ లకు మరియు మల్దకల్ మండల పరిధిలోని వివిధ గ్రామానికి సంబంధించిన లబ్ధిదారులకు సీఎం సహాయ నిధికి నమోదు చేసుకున్న వారికి సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. సువర్ణమ్మ w/o వెంకట్రామి రెడ్డి (చికిత్స) నిమిత్తం 60000 రూపాయల చెక్కును. సువర్ణమ్మ w/o వెంకట్రామి రెడ్డి (చికిత్స) నిమిత్తం 60000 రూపాయల చెక్కును. కుర్వ పెద్ద ఎర్రన్న s/o గుండన్న (చికిత్స) నిమిత్తం 60000 రూపాయల చెక్కును. సుజాత w/o రవి కు (చికిత్స) నిమిత్తం 36,000 రూపాయల చెక్కును. షానాజ్ బేగం w/o సయ్యద్ పాషా కు (చికిత్స) నిమిత్తం 34000 రూపాయల చెక్కును. నీరిక్షమ్మ s/o చిన్న ఎర్రన్న (చికిత్స) నిమిత్తం 25500 రూపాయల చెక్కును. బాబు s/o ఉషాన్న (చికిత్స) నిమిత్తం 20000 రూపాయల చెక్కును. మాలిక్ రియాజ్ అహ్మద్ s/o మాలిక్ రియాజ్ అహ్మద్ కు (చికిత్స) నిమిత్తం 20000 రూపాయల చెక్కును. జయమ్మ s/o యేసన్న (చికిత్స) నిమిత్తం 19000 రూపాయల చెక్కును. ఆంజనేయులు s/o తిమ్మన్న (చికిత్స) నిమిత్తం 16000 రూపాయల చెక్కును. జరీనా బేగంw/o నవాబ్ సబ్ కు (చికిత్స) నిమిత్తం 13500 రూపాయల చెక్కును. పార్వతమ్మ s/o బ్రహ్మయ్య చారి (చికిత్స) నిమిత్తం 13000 రూపాయల చెక్కును. సువర్ణమ్మ w/o వెంకట్రామి రెడ్డి (చికిత్స) నిమిత్తం 6000 రూపాయల చెక్కును. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్ జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు జిల్లా సీనియర్ నేత గడ్డం కృష్ణారెడ్డి, ఆలయం కమిటీ చైర్మన్ బోయ వెంకటరాములు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి, నర్సింహులు ,గాంధీ, వీరేష్, పరశురాముడు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆహారపు అలవాట్లు మార్చుకోండి

### మూఢ నమ్మకాలను విడనాడండి జన విజ్ఞాన వేదిక



**నేటిసాక్షి మిర్యాలగూడ రూరల్ :** మనిషి మనుగడకు ఆహారపు అలవాట్లు ప్రధాన కారణమని, ఆహారపు అలవాట్లు మార్చుకుంటే ఆయుః ప్రమాణాన్ని పెంచుకొనే అవకాశం ఉందని జన విజ్ఞాన వేదిక సీనియర్ నాయకులు పాధురి రమణా రెడ్డి అన్నారు. సోమవారం వేములపల్లి మండలం ఆమనగల్ గ్రామం లో ఉపాధి హామీ పనులు చేసే వారి వద్దకు వెళ్లి ఆరోగ్య విషయాలు చెబుతూ, ఉపాధి హామీ పనుల నాణ్యత పెంచాలని, వేసవి దృష్టిలో ఉంచుకొని వీలయినంత వరకు ఉదయం తొందరగా వెళ్లి పనులు చేసుకొని ఎండ సమయానికి ముగించుకోవాలని సూచించారు. పక్షవాతము, మూర్చలు, బీపీ, షుగర్ వ్యాధి ఉన్న నిరుపేదలకు మిర్యాలగూడ హౌసింగ్ బోర్డు లోని నవ జ్యోతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు ప్రముఖ నరాల వైద్యులు గోపాలం శివన్నారాయణ చే పరీక్షించి, రోగినుండి నెలకు 75 రూపాయలు, నాలుగు నెలలకు కలిపి 300 రూపాయలు నామమాత్రంగా తీసుకొని దాతల సహకారం తో 4 నెలలకు వారికి అవసరమయ్యే మందులు అందజేస్తున్నామని, ఇట్టి అవకాశాన్ని ఉపయోగించు కోవాలని విజ్ఞప్తి చేశారు. జెవివి సీనియర్ నాయకులు సత్యనారాయణ రావు, జిల్లా అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, శీతల పానీయలు అయిన కూల్ డ్రింక్స్ ఎక్కువ కాలం నిల్వ ఉండటానికి, తియ్యధనం కోసం దానిలో రసాయన పాదర్ధాలు వాడుతున్నారని, వాటిని తాగడం వలన అల్సర్ లు, కాలేయ సంభతిత రోగాలు వచ్చే అవకాశం ఉందని వాటిని త్రాగడం మానివేసి సహజ పానియాలు అయిన పళ్ళ రసాలు, మజ్జిగ, షర్బత్ వంటి వాటిని సేవించాలని, వీలయినంత వరకు ఎక్కువ నీటిని తీసుకొని వడ దెబ్బ ప్రమాదానికి గురికాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి హామీ పథకం సేవకులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలుగా..
మంగళవారం
27 మే 2025


# ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

## గుడ్డెం దొడ్డి రిజర్వాయర్ పేస్ 1 నుంచి సాగునీరు విడుదల చేసిన ఎమ్మెల్యే





**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** సోమవారం గద్వాల నియోజకవర్గం ధరూర్ మండల పరిధిలోనీ గుడ్డెందొడ్డి గ్రామ సమీపంలో నెట్టెంపాడు ఎత్తిపోతల పథకం పేస్-1 పంపూహౌస్ నుండి గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పంప్ హౌస్ ను స్విచ్ ఆన్ చేసి సాగు నీటిని విడుదల చేశారు .అనంతరం గంగమ్మ పూజ చేసి నీటిని ప్రారంభించారు జరిగినది.రిజర్వాయర్ నీటిని విడుదల చేసి కాలువల ద్వారా చెరువులు, కుంటలకు నీరు నింపి రైతులకు వ్యవసాయానికి ఉపయోగించడానికి సాగునీటిని విడుదల చేయడం జరిగినది.

**ఎమ్మెల్యే మాట్లాడుతూ....**

ఈ సంవత్సరం ముందస్తుగా వర్షాలు రావడంతో కృష్ణా నదిలో నీళ్లు సామర్థ్యం పెరగడంతో గుడ్డెం దొడ్డి రిజర్వాయర్ ద్వారా నీటిని విడుదల చేయడం జరిగింది. ఈ సంవత్సరం రైతులకు రెండు పంటలకు నీళ్లను అందించడం జరుగుతుంది. అధికారుల సహకారంతో రైతులు రెండు పంటలు కూడా పండించుకోవడం జరిగినది. రైతులు పండించిన వరి ధాన్యమును ప్రభుత్వమే కొనుగోలు చేయడం జరిగింది ఇప్పటివరకు 80% వరి ధాన్యములు ప్రభుత్వం కొనుగోలు చేసిన ఇంకా మిగిలిన వరి ధాన్యంలో 20% వరకు ప్రభుత్వమే కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా ర్యాలంపాడు రిజర్వాయర్లు నాలుగు టీఎంసీల సామర్థ్యం గల రిజర్వాయర్లు ప్రస్తుతం రెండు టీఎంసీల నీళ్లు నిలువ ఉండడం జరుగుతుంది. రెండు టీఎంసీ లు లో కొంత ఇబ్బందిగా ఉన్నది వాటిని వెంటనే ప్రభుత్వం దృష్టికి నీటిపారుదల శాఖ మంత్రివర్యులు దృష్టికి అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి త్వరలోనే రిజర్వాయర్ పనులను పూర్తి చేసి వచ్చే సంవత్సరానికి ర్యాలంపాడు రిజర్వాయర్లు నాలుగు టిఎంసిల నీళ్లు నిలువ ఉంచి రైతులకు రెండు పంటలకు చివరి ఆయకట్టు వరకు సాగునీటిని అందించడానికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులు సమన్వయంతో నీటిని వినియోగించుకోవాలి వృధా చేయకూడదని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్ జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడు జిల్లా సీనియర్ నేత గడ్డం కృష్ణారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీలు సుదర్శన్ రెడ్డి, రామకృష్ణ నాయుడు, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ కురువ హనుమంతు ఆలయం కమిటీ చైర్మన్ బోయ వెంకటరాములు, మాజీ సర్పంచ్ రఘువర్ధన్ రెడ్డి, నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి, డి.ఆర్ విజయ్, విజయ్ రెడ్డి, మహబూబ్, నవీన్ రెడ్డి,డి.వై రామన్న, రాఘవేంద్ర రెడ్డి, హనుమంతు రెడ్డి, శ్రీరాములు, రంగస్వామి, గోవిందు, అంజి సాగర్ రవి సాగర్, నీటిపారుదల శాఖ జిల్లా అధికారులు , అధికారులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తాసిల్దార్ కార్యాలయం ఎదట దళితుల నిరసన



**నేటి సాక్షి,నారాయణపేట,మే 26 :** పేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని తీలేరు గ్రామం దళితవాడపై, సిపిఐ మండల కార్యదర్శి పగిడాల రాముపై కక్షపూరితకంగా కుల దురంకార దాడి అత్యాయత్నం చేసిన పులగుర్ల శివ రాములు, వెంకట్రాములు, ఆనంద్ నిందుతులను తక్షణమే అరెస్టు చేయాలని సిపిఐ ఉమ్మడి జిల్లా నేత పి. సురేష్ డిమాండ్ చేశారు. తీలేరు గ్రామంలో నిన్న రాత్రి జరిగిన దాడిన ఘటన నేపథ్యంలో సోమవారం దళితులు, సిపిఐ, సిపిఎం, దళిత సామాజిక సంఘాల నేతలు బాధితులతో కలిసి మరికల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసి, అనంతరం మరికల్ తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపి దళితులపై దాడి చేసిన నిందితులను తక్షణ చేయాలని దళితులకు రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా సిపిఐ నేత పి.సురేష్ మాట్లాడుతూ:- మండల కేంద్రానికి కూత పెట్టు దూరంలో ఉన్న తీలేరు గ్రామంలో మరోసారి కుల రక్కసి బుసలు కొడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఆదివారం దళిత సామాజిక వర్గానికి చెందిన సిపిఐ నేత రాము సోదరుడు కలిసి గ్రామ మాజీ సర్పంచ్ రేవతమ్మ నివాసంలో అదే గ్రామానికి చెందిన రైతుతో కౌలు విషయం చర్చిస్తుండగా అదే గ్రామానికి ముదిరాజ్ వర్గానికి చెందిన పులగుర్ల శివరాములు, వెంకట్రాములు, శ్రీనివాసులు,ఆనందు, శ్రీను కులం పేరుతో దూషిస్తూ పరుష పదజాలంతో అవమానించారని అన్నారు. అయినా దళితులు ఒక్క మాట కూడా మాట్లాడకునే ఇంటికి వెళ్లిపోయారని అన్నారు. నిందితులు సాయంత్రం మద్యం సేవించి దళితవాడపై మారణ ఆయుధాలతో అత్యాయత్నం కుట్రతో దాడికి వెళ్లారని మండిపడ్డారు. దళిత మహిళలని కూడా చూడకుండా మాటల్లో చెప్పారానంతగా నానాభూతులు తిడుతూ అగౌరవ పాలు చేశారని అన్నారు.మాదిగ జాతి కొడుకులు కాలి చెప్పులతో సమానమని హీనంగా రెచ్చగొట్టే విధంగా మాట్లాడుతూ ఊగిపోయారని దళితులను చంపి ఎన్ని కోట్లయినా దండగ కడతామని సవాలు విసిరారంటే దళితులపై ఎంత విద్వేషముందో అర్థమవుతున్నదని దళితుల ఎదుగుదలను చూసి ఓర్వలేకే ఇలాంటి దాడులు దౌర్జన్యాలు కొనసాగిస్తున్నారని అన్నారు. నిందితులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు, దళిత మహిళ మానలను అగౌరపరిచినందున నిర్భయ చట్టం కింద కేసు నమోదుచేసి తక్షణ అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. వీరికి సంఘీభావంగా సిపిఎం జిల్లా నేత బలరాం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బాలప్ప పాల్గొని మద్దతిచ్చి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నారాయణపేట జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.సంతోష్ కుమార్, సిపిఐ జిల్లా నేత ,మాజీ ఉపసర్పంచ్ భీసంమోల్ల నాగరాజ్, సిపిఐ నేతలు ప్రజాసంఘాల నాయకులు దళితులు రాము రాజు దేవదాస్ కురుమన్న లక్ష్మణ్ బాలు అశాన్న, పెద్ద కుర్మన్న మొగిలన్న కిష్టప్ప రాములు శేఖర్ శ్రీను కృష్ణ వెంకటేష్ చిన్న ఆంజనేయులు మైబు వీరేశ్ వెంకటప్ప చిన్న పెంటన్న చిన్న వెంకటన్న ఆంజనేయులు బూలేటి మొగిలి, దేవమ్మ చిట్టెమ్మ మొగులమ్మ రేణుక మాసనమ్మ బాలమణి తదితరులు పాల్గొన్నారు.

# బీసీ నేతల కీలక సమావేశంలో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**నేటి సాక్షి,నారాయణపేట, మే 26 :** న్యూ ఢిల్లీ: ఓబీసీ నేతల కీలక సమావేశంలో తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ , హన్మంత్ రావ్ , అంజన్ కుమార్ యాదవ్ గారు, మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు డా. వాకిటి శ్రీహరి , ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ , మెట్టు సాయి మరియు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మన ప్రియతమ నాయకుడు రాహుల్ గాంధీ దేశంలో కులగణన చేపట్టాలని ఒత్తిడి తీసుకురావడం వల్లే కేంద్రం జనాభా లెక్కలతో పాటు కులగణన కూడా చేపట్టాలని నిర్ణయం తీసుకున్నదని అన్నారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ గారికి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే గారికి, కేసి వేణుగోపాల్ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం దేశంలో కులగణన చేపట్టిన తర్వాత తీసుకోవాల్సిన కార్యచరణ గురించి సమావేశంలో చర్చించారన్నారు. ఈ కార్యక్రమంలో దేశంలోని కాంగ్రెస్ పార్టీ ఓబీసీ మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మరియు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ అంత్యక్రియలలో పాల్గొన్న మాజీ మంత్రి

## పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళు లర్పించి కుటుంబ సభ్యులకు ప్రగడ సానుభూతిని తెలియ జేసిన సబితా ఇంద్రారెడ్డి





**నేటి సాక్షి ప్రతినిధి, మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం దుబ్బచర్ల గ్రామ మాజీ సర్పంచ్ కీర్తిశేషులు నేనవత్.వెంకట్ రాములు నాయక్ స్వర్గస్తులైన విషయం తెలుసుకున్న మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసన సభ్యురాలు పి.సబితా ఇంద్రారెడ్డి దుబ్బచర్ల గ్రామం చేరుకుని వెంకట్ రాములు నాయక్ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగడ సానుభూతిని తెలియ జేసి అంతిమ యాత్రలో పాల్గొన్నారు..మహేశ్వరం మండల పి.ఎ.సి.ఎస్ చైర్మన్, రంగారెడ్డి జిల్లా డి.సి.ఎం.ఎస్ డైరెక్టర్ మంచే. పాండు యాదవ్, పి.ఎ.సి.ఎస్ డైరెక్టర్ కాడమోని ప్రభాకర్, మాజీ సర్పంచ్లు సిల్వా రెడ్డి,మంత్రి. రాజేష్, జాటోత్ మోతిలాల్ నాయక్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు...

# పక్షవాతంతో బాధపడుతున్న వ్యక్తికి ఆర్థిక సహాయం



**నేటి సాక్షి గోదావరిఖని (రమేష్) :** రామగుండం నియోజకవర్గం 33వ డివిజన్ పరిధిలోని పరశురాం నగర్ కు చెందిన దొంతరాజు అకస్మాత్తుగా పక్షవాతం బారిన పడ్డాడు. టీఎంఎస్ ట్రీట్మెంట్ తీసుకుంటే పూర్తిగా కోలుకోవచ్చని వైద్యులు చెప్పారు కానీ ఆ వైద్యం ఖర్చుతో కూడుకున్నది. కొంతవరకు స్థానికులు, మిత్రుల సహకారంతో చికిత్స జరుగుతుంది. ఇంకా వైద్య ఖర్చులకోసం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వారి పరిస్థితి తెలుసుకొని వీహెచ్ఆర్ ఫౌండేషన్ ఫౌండర్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ఎన్ఆర్ఐ వ్యాల్ల హరీష్ రెడ్డి స్పందించారు. తక్షణ వైద్య ఖర్చుల నిమిత్తం రూ.10 వేలను రాజుకు అందించాల్సిందిగా వీహెచ్ఆర్ టీం సభ్యులకు ఆదేశించారు. ఆదేశంతో ఫౌండేషన్ ఇంచార్జ్ సిగిరి రాము ఆధ్వర్యంలో ఫౌండేషన్ సభ్యులందరూ రాజు ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి డివిజన్ వీహెచ్ఆర్ ఫౌండేషన్ ఇంచార్జ్ గడ్డం ప్రశాంత్ చేతుల మీదుగా ఆ మొత్తాన్ని అందించారు. ఈ సందర్భంగా డివిజన్ స్థానికుడు ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేష్ మాట్లాడుతూ... ఎక్కడో అమెరికాలో ఉండి కూడా రామగుండం నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలకు చేతనైన సాయాన్ని అందిస్తున్న హరీష్ రెడ్డికి డివిజన్ తరపున, అలాగే రామగుండం నియోజకవర్గ ప్రజలందరి తరపున కృతజ్ఞతలు తెలియ జేస్తున్నామన్నారు. తప్పకుండా రాజు భవిష్యత్తులో పూర్తిగా కోలుకున్న తర్వాత హరీష్ రెడ్డిని కలిసి వారి కృతజ్ఞతలు తెలియ జేస్తారని, రానున్న రోజుల్లో నిరుపేదలకు ఇలాంటి ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ఫౌండేషన్ ముందు కెళ్లాలని, తప్పకుండా సమాజం కోసం మంచి చేసే కార్యక్రమంలో నాతో పాటు అందరం వీహెచ్ఆర్ ఫౌండేషన్ కు పూర్తి సహకారాన్ని అందిస్తామని, త్వరలో రామగుండంకు రాబోతున్న హరీష్ రెడ్డికి 33వ డివిజన్ తరపున ముందస్తుగా స్వాగతాన్ని తెలియజేస్తున్నామని, అలాగే అభాగ్యులకు అవసరమైన సాయాన్ని వీహెచ్ఆర్ ఫౌండేషన్ ద్వారా అందిస్తున్న హరీష్ రెడ్డికి స్థానికంగా ఉన్న రామగుండం వీహెచ్ఆర్ టీం సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిజేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు ముత్యాల ప్రవీణ్, రావుల నరేష్, అనిల్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కొండ సురేష్, పోయిల రవితో పాటు స్థానికులు పాల్గొన్నారు.

# మహానాడులో వడ్డెరలను ఎస్టిలో చేరుస్తామన్న హామీని ప్రకటించాలి



**నేటి సాక్షి అన్నమయ్య జిల్లా ప్రతినిధి భక్త కుమార్ :** వడ్డెర్ల ఏకైక నినాదమైన ఎస్టీ రిజర్వేషన్ హామీని కడపలో ప్రతిష్టాత్మకంగా జరుగు తున్న 43వ మహానాడులో ప్రక టించి కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు వడ్డెర్లకిచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఆంధ్రప్రదేశ్ వడ్డెర మేధావుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ కుర్రపోతుల జీవానందం సోమవారం కుల సంఘం నాయకు లతో కలిసి ఇచ్చిన ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కులసంఘ నా యకులు టిడిపి నియోజకవర్గ నాయకులు పల్లపు శ్రీనివాసులు కుంచపు ప్రతాప్,ఈశ్వరయ్య తో కలిసి ఆయన మాట్లాడుతూ ఎన్ని కల ముందు నారా లోకేష్ నిర్వ హించిన యువగళం పాదయాత్రలో భాగంగా వడ్డెర కులస్తులు ఏర్పా టుచేసిన వివిధ సభలు సమావేశా లలో సత్యపాల్ కమిటీ సిఫార్సు లను పరిగణలోకి తీసుకుని ఎస్టీ జాబితాలో చేర్చడానికి అంకిత భా వంతోపనిచేస్తామని ఇచ్చిన హామీ ని నిలబెట్టుకోవాలని అన్నారు. ఎన్నికల ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ తో కలిసి పా ల్గొన్న ఒక బహిరంగసభలో చట్ట సభల్లో వడ్డెరలకు ప్రాతినిధ్యం కల్పించి ఆదుకుంటామన్న హామీ ఎస్టీ హెూదా తోనే సాధ్యమని ఆయన అన్నారు.మహానాడులో ప్రకటన చేస్తే వడ్డెర కులస్తులు కూటమి ప్రభుత్వాన్ని గుండెల్లో పెట్టుకుని కలకాలం గుర్తుంచు కుంటారని అన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంలోనే....పేదోడికి న్యాయం



**నేటి సాక్షి,వేమనపల్లి :** కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పట్టాలని బెల్లంపల్లి ఎంఎల్ఎ గడ్డం వినోద్ ఆదేశాల మేరకు మాజీ జడ్పీటీసీ ఆర్.సంతోష్ కుమార్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ సాబీర్ అలీ ఎంపిడిఓ కుమారస్వామి తో కలిసి వేమనపల్లి, సుంపుటం,దాస్నాపూర్, గొర్లపల్లి,నీల్వాయి, క్యాతనపల్లి, ముల్కలపేట వివిధ గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇండ్ల నిర్మాణాల ప్రొసీడింగ్స్ అందజేసి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలోనే పేదోడికి న్యాయం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిఓ శ్రీనివాస్ రెడ్డి,ఏఈ డేవిడ్ భాస్కర్,నాయకులు ఒడిల రాజన్న,తోకల రామచందర్,కుర్రు వెంకటేశం,గాలి మధు,ఆకుల లింగగౌడ్,చెన్నూరి పురుషోత్తం,కుబిడే కిస్టయ్య,దందేర మహేష్,తాళ్ల వెంకటేష్ గౌడ్,కొమరం రమేష్,తాళ్ల తిరుమలేష్ గౌడ్,మూల రమేష్,ఇగురం జగన్,నిక్కూరి జనార్ధన్,కోట్రంగి శ్రీనివాస్,తుమ్మిడె లచ్చయ్య,కామెర గణేష్,ఆవులమరి పున్నం,డోబ్బల పోషం,గురుండ్ల ఓల్లేష్,పూర్ణచందర్ రెడ్డి,తిరుపతి రెడ్డి,వినోద్ రెడ్డి,కాయిత తిరుపతి,కుమ్మరి శ్రీనివాస్,కుడుకల రాజారాం,కోడూరి దుర్గయ్య పాల్గొన్నారు.

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా...




## టీజేఎఫ్ రజతోత్సవ సభలను విజయవంతం చేద్దాం

**జిల్లా అధ్యక్షులు గుండగోని జయశంకర్ గౌడ్**



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** ఈనెల 31న హైదరాబాద్ జలవిహార్ లో నిర్వహించనున్న టీజేఎఫ్ రజతోత్సవ సభలను విజయవంతం చేద్దామని టీయూడబ్ల్యూజే (హెచ్-143) జిల్లా అధ్యక్షులు గుండగోని జయశంకర్ గౌడ్ అన్నారు. సోమవారం పట్టణంలోని ఎంపిడివో కార్యాలయ సమావేశ మందిరంలో యూనియన్ సర్వ సభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన పాల్గొని, మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యమ సంస్థగా టీజేఎఫ్ కీలకపాత్ర పోషించిందన్నారు. అనంతరం టీయూడబ్ల్యూజే (హెచ్-143) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు అన్నెబోయిన మట్టయ్య మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ సార్ నేతృత్వంలో ఏర్పడిన తెలంగాణ జర్నలిస్టుల ఫోరం అన్ని రాజకీయ పార్టీల నాయకులను ఏకతాటిపైకి తీసుకువచ్చి బలమైన ఉద్యమాన్ని నిర్మించి, గల్లీ నుంచి ఢిల్లీ దాకా పోరాటాలు కొనసాగించిందన్నారు. నాటి పోరాట ఘట్టాలు ఎంతో స్ఫూర్తిదాయకంగా నిలిచాయని వివరించారు. జల విహార్ లో నిర్వహించనున్న జర్నలిస్టుల జాతరకు అధిక సంఖ్యలో జర్నలిస్టులు తరలివచ్చి రజతోత్సవ సభలను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం టీజేఎఫ్ రజతోత్సవ మహాసభ పోస్టర్ ను ఆవిష్కరించారు. సమావేశం లో టీయూడబ్ల్యూజే (హెచ్-143) మిర్యాలగూడ నియోజకవర్గ కమిటీ, మిర్యాలగూడ పట్టణం మండల కమిటీ నూతన కార్యవర్గాలను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (హెచ్-143) జిల్లా ప్రధాన కార్యదర్శి శేషరాజుపల్లి వీరస్వామి, జిల్లా సహాయ కార్యదర్శి దండ భాస్కర్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మల్లె నాగిరెడ్డి, విరగని లక్ష్మీనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యుడు బొంగరాల మట్టయ్య, తదితరులు పాల్గొన్నారు. టీయూడబ్ల్యూజే హెచ్-143 మిర్యాలగూడ నియోజకవర్గ నూతన కార్యవర్గం ఎన్నిక :టీయూడబ్ల్యూజే (హెచ్-143) గౌరవ అధ్యక్షులుగా వల్లాల వేణు (ఈటీవీభారత్), లీగల్ అడ్వైజర్లుగా బి. వేణుగోపాల్ రావు (ఈనాడు-లీగల్), జె. శ్రీనివాస్ (ఆంధ్రజ్యోతి-లీగల్), అధ్యక్షులుగా జంగా లక్ష్మణ్ యాదవ్ (వార్త), ఉపాధ్యక్షులుగా దైద రవిందర్ (సూర్య దిశ), కుంచం వెంకట్ T న్యూస్), ఎం. రామానుజాచారి (నమస్తే తెలంగాణ), ప్రధాన కార్యదర్శిగా కోయ సునీల్ R-TV, సహాయ కార్యదర్శులుగా మంద.లక్ష్మణ్ (నేటిసాక్షి), కాట్రాజ్ అశోక్ (స్వతంత్ర టీవీ), దైద వెంకటేశ్వర్లు (ప్రజాలహరి), బొంగర్ల సైదులు (మన సాక్షి), కోశాధికారిగా ఎం. రామకృష్ణ V6 News, కార్యవర్గ సభ్యులుగా కొలిపాక నాగేందర్ (దిశ), పుట్టల నగేష్, జెర్రిపోతుల ప్రసాద్, కందుకూరి సుదర్శన్, చిట్యాల సురేందర్, ములుకూరి వినయ్, దైద నాగరాజు (గని) తదితరులు ఎన్నికయ్యారు. టీయూడబ్ల్యూజే (హెచ్-143) మిర్యాలగూడ టౌన మండల కమిటీ ఎన్నిక : గౌరవ అధ్యక్షులుగా .రెడ్డి (సీనియర్ జర్నలిస్టు), అధ్యక్షునిగా ధనావత్ రమేష్ నాయక్ (స్టూడియో ఎన్), ఉపాధ్యక్షులుగా ఎస్ డి. రోషన్ (ఆర్గాన్ న్యూస్), ప్రధాన కార్యదర్శిగా నడ్డి. శివకృష్ణ V3 న్యూస్), సహాయ కార్యదర్శులుగా వరకాల సురేష్, ఇండ్ల గణేష్ (లోకల్ కేబుల్), కోశాధికారిగా కడియం కరుణాకర్, కార్యవర్గ సభ్యులుగా తిరందాసు విష్ణు, పగడాల నగేష్ తదితరులు ఎన్నికయ్యారు. ఈసందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని శాలువాలతో సత్కరించి, పలువురు జర్నలిస్టులు అభినందనలు తెలియజేశారు.

## నేరేడు పండ్లు తింటే షుగర్ దూరం: నిపుణులు



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** ప్రతి రోజు ఉదయాన్నే ఖాళీ కడుపుతో నేరేడు పండ్లు తింటే ఆరోగ్యానికి చాలా మంచిదని నిపుణులు చెబుతున్నారు. నేరేడు పండ్లను తినడం వల్ల జ్ఞాపకశక్తి మెరుగవుతుంది. బ్లడ్ షుగర్ లెవెల్స్ కంట్రోల్‌లో ఉంటాయి. వీటిలో ఉండే విటమిన్ సి వల్ల హిమోగ్లోబిన్ పెరుగుతుంది. బరువు నియంత్రణలో ఉంటుంది. అయితే నేరేడు పండ్లను అధికంగా తినడం వల్ల జ్వరం, గొంతు సమస్యలు వస్తాయి. శ్వాస సమస్యలు వచ్చే అవకాశం కూడా ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు....

## మహేశ్వరం ఏసిపిగా నూతన బాధ్యతలు చేపట్టిన జానకి రెడ్డి



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం ( చిక్కిరి. శ్రీకాంత్) :** హైదరాబాద్: రాచకొండ కమిషనరేట్ పరిధిలోని మహేశ్వరం జోన్‌కు కొత్త అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఎసిపి)గా జానకి రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. గతంలో సరూర్నగర్ సీఐగా సేవలందించిన ఆయన, తన సమర్థ వంతమైన సేవలతో మంచి పేరును సంపాదించారు. జానకి రెడ్డి పోలీస్ విభాగంలో నిజాయితీకి ప్రతీకగా నిలుస్తూ, నిబంధనల ప్రకారం కట్టుబాటుతో విధులు నిర్వహించడంలో ఖ్యాతి పొందారు.లా అండ్ ఆర్డర్ నిర్వహణలో ఆయనకు ఉన్న అనుభవం, న్యాయపరమైన నిర్ణయాల్లో మేధావితనం, రాజకీయ ఒత్తిళ్లకు తలవంచకుండా విధుల నిర్వహణపై ఆయనకు ఉన్న కట్టుబాటు ఎంతో ప్రశంసనీయమని పలువురు ప్రజాప్రతినిధులు, సామాన్య ప్రజలు అభిప్రాయపడ్డారు.

# ప్రేక్షకులను ఆకట్టుకున్న "సినీ స్వరాభిషేకం"



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** పట్టణ కళావేదిక ఆధ్వర్యంలో సోమవారం స్థానిక "శ్రీ సీతారామాంజనేయ స్వామి" దేవాలయంలో నటసార్వభౌముడు ఎన్టీఆర్ జయంతి మే 28 ని పురస్కరించుకొని సినీ స్వరా భిషేకం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం కళాభిమానులను ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ సందర్భంగా కళావేదిక సభ్యులు మాట్లాడుతూ, సాంఘిక, పౌరాణిక సినిమాలలో అనేక పాత్రల ద్వారా ఎన్టీఆర్ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయాడని, ముఖ్యంగా పౌరాణిక సినిమాలలో రాముడు గా భీముడుగా కృష్ణుడుగా కర్ణుడుగా అనేక పాత్రలు తన నట విశ్వరూపానికి నిదర్శనమని ప్రతి సంవత్సరం ఎన్టీఆర్ జయంతి సందర్భంగా మిర్యాలగూడ కళావేదిక ఆధ్వర్యంలో స్వరాభిషేకం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. గొప్ప కళాకారులను స్మరించుకోవడమే కళావేదిక ఉద్దేశమని అన్నారు. స్థానిక గాయనీ, గాయకులు ఏలే సత్యనారాయణ, ఎం సత్యనారాయణ చారి, జె. శ్రీనివాస చారి, కందుకూరి సుదర్శన్, గుంటోజు సత్యనారాయణ చారి, కే.శ్రీనివాస్, ఆర్వి ప్రతాప్, ఎస్ సత్యనారాయణ, ఆదిమల్ల ఎల్లయ్య,శేఖర్, సరస్వతి అండాలు, వి నాగమణి, మైథిలి,యం నాగమణి, తదితరులు ఎన్టీఆర్ నటించిన చిత్రాల్లోని పాటలు పాడి సభికులను అలరించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ పాలకవర్గం జి సాయిలు, మందడి లక్ష్మమ్మ, మాధవరావు, రవీందర్, జనార్ధన్, ఉమాకర్ రెడ్డి సైదులు, వెంకటాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# మంచి ఆలోచనలతో విశ్వ విజేతలుగా మారొచ్చు

## మానసిక, శారీరకంగా ధృఢంగా ఉండాలి :కెఎల్ఆర్

**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం రావిరాల గ్రామంలో మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ... దేశంలో ఉన్న యువతీయువకుల ఆలోచన విధానంలో మార్పులు వస్తే అనుకున్న లక్ష్యాన్ని సాధించడం పెద్ద కష్టమేమి కాదని లీడ్ ఇండియా, ట్రస్టు అధినేత, మాజీ లెక్చరర్ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి తెలిపారు.మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ రావిర్యాల శ్రీ గాయత్రి యోగా ఆశ్రమంలో రెండు రోజుల పాటు లీడిండియాప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ... విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభ, నైపుణ్యాలను వెలికి తీసేందుకు లీడ్ ఇండియా టీమ్ కృషి చేస్తోందని అన్నారు. సమాజం, తల్లిదండ్రులను గౌరవిస్తూ. వ్యక్తిగతంగా ఉన్నతంగా ఎలా బతకాలో శిక్షణలో పలు అంశాలపై శిక్షణ ఇస్తారు. ధైర్యసహసాలతో... గొప్ప ఆలోచనలు, ఏపీజే అబ్దుల్ కలాం స్ఫూర్తితో ముందుకెళ్తే విశ్వనాయకత్వం వహించే మార్పు వస్తుందని లక్ష్మారెడ్డి చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి వచ్చిన చిన్నారులకు పలు అంశాలపై పాఠాలు చెప్పిన కిచ్చెన్నతో కలిసి కింద కూర్చుని ఫోటోలు దిగారు. ఈకార్యక్రమంలో యోగా ఆశ్రమ నిర్వాహకులు, లీడ్ ఇండియా టీమ్, కెఎల్ఆర్ ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.



# గల్లి క్రికెటర్ లే.... రేపటి ఢిల్లీ క్రికెటర్లు

- నవతరం ప్రీమియర్ లీగ్ సీజన్ 5
- క్రికెటర్లకు అండగా నవతరం యూత్

**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా నియోజకవర్గం మహేశ్వరం కందుకూర్ మండల కేంద్రంలో గల వైఎస్ఆర్ మినీస్టేడియం లో ఆదివారం సాయంత్రం నిర్వహించడం జరిగింది..మొదటి బహుమతి కింద శివ గౌడ్ ధోని టీమ్ కి సౌడపు శేఖర్ గౌడ్ 30,000 లతో మరియు రెండవ బహుమతి తాళ్ల అఖిల్ సోను టీమ్ కి ఢిల్లీ కృష్ణ ముదిరాజ్ 17,000 రూపాయలు మరియు నిర్వాహకులు విజేతలకు మరియు రన్నర్సప్ కి షీల్డ్స్ మరియు మెడల్స్ అందజేయడం జరిగింది..ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ..నవతరం యూత్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఈ టోర్నమెంట్ ఘనంగా నిర్వహించి యువకుల్లో ఉత్సాహం నింపడం జరుగుతుంది అని అన్నారు.రాబోయే రోజుల్లో మండల కేంద్రం లో నవతరం యూత్ ఆధ్వర్యంలో స్వచ్ఛంద కార్యక్రమాలు చేయడం జరుగుతుంది అని అన్నారు. నవతరం యూత్ అధ్యక్షుడు మంచన రాజశేఖర్ గుప్తా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్పాన్సర్స్ సౌడపు శేఖర్ గౌడ్,ఢిల్లీ కృష్ణ ముదిరాజ్,యూత్ మాజీ అధ్యక్షులు సౌడపు వెంకటేష్ గౌడ్,తాళ్ల కార్తీక్,బొక్క దీక్షిత్ రెడ్డి, నిరంజన్, అజీజ్ ,వెంకటేష్, శివ గౌడ్, సోను, శ్రీనివాస్ గౌడ్ నాయకులు సంజీవ రెడ్డి, ఖదీర్, రవిందర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, నిర్వాహకులు మల్లేష్, వంశీ, ప్రశాంత్, మహేందర్, టిల్లు, నాగార్జున, శ్యామ్ బాబు, సల్మాన్, ముఖిం, బాషి,శ్రీధర్, శ్రవణ్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.



# బూటకపు ఎన్కౌంటర్ కాబట్టే శవాన్ని అప్పజెప్ప లేదు

- మావోయిస్టు విజయలక్ష్మి శవం కుళ్ళింది
- బంధువులకు శవాన్ని అప్పజెప్పలేమని చేతులెత్తేసిన పోలీసులు
- ఛత్తీస్ ఘడ్ లో విజయలక్ష్మి బంధువుల ఆవేదన
- కేశంపేటకు చెందిన బంధువు ప్రేమ్ కుమార్ గౌడ్ ఆందోళన

**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలం వేముల నర్వ గ్రామానికి చెందిన మావోయిస్టు విజయలక్ష్మి అలియాస్ భూమిక శవం పూర్తిగా కుళ్ళిపోయిందని ఈ పరిస్థితుల్లో శవాన్ని బంధువులకు అప్పజెప్పలేమని ఛత్తీస్ గడ్ ప్రభుత్వం అదేవిధంగా, పోలీసు శాఖ చేతులెత్తేసింది. అంతేకాదు భూమిక అంత్యక్రియలు జరుపబోతున్నట్లు పోలీసు అధికారి ఒకరు మృతురాలు విజయలక్ష్మి బంధువులకు తెల్పి చెప్పడంతో వారు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. భూమిక దూరపు బంధువు కేశంపేట మండలం కొండారెడ్డిపల్లి చెందిన ప్రేమ్ కుమార్ గౌడ్ ఇది అన్యాయమని శవాన్ని అప్పజెపుతామని చెప్పి అన్ని ఆధారాలు గుర్తింపు పత్రాలు తీసుకొని ఇప్పుడు కావాలని శవాన్ని బంధువులకు అప్పజెప్పడం లేదని ఇందులో పోలీసు శాఖ కుట్ర ఉందంటూ ప్రేమ్ కుమార్ గౌడ్ స్థానిక మీడియాకు ఫోన్ చేసి విషయం చెప్పాడు. బూటకపు ఎన్కౌంటర్ చేసినందుకే శవాన్ని బంధువులకు అప్పజెప్పడం లేదని, బూటకపు ఎన్కౌంటర్ ఆనవాళ్లు గుర్తించే అవకాశం ఉంది కాబట్టి శవాలను బంధువులకు అప్పజెప్పడం లేదని ఇది దుర్మార్గపు చర్య అని ప్రేమ్ కుమార్ గౌడ్ మీడియాకు వెల్లడించారు. నిన్న మొన్న శవాన్ని అప్పజెప్తామని చెప్పి శవాన్ని ఫ్రీజర్ లో పెట్టకుండా కుళ్లిపోయేలా చేశారని ఒక పథకం ప్రకారం కుట్ర చేసి భూమిక శవాన్ని ఇతర మావోయిస్టుల శవాలను అప్పగించలేదని ప్రేమ్ కుమార్ గౌడ్ అనుమానం వ్యక్తం చేస్తున్నారు. బూటకపు ఎన్కౌంటర్లు ఆపాలని ఇలా చివరిసారిగా కడసారి నివేదన కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం పూర్తి దుర్మార్గమని ప్రేమ్ కుమార్ గౌడ్ కన్నీటి పర్యంతమయ్యాడు. ఇది దుర్మార్గమైన చర్య అని ఏ ప్రభుత్వాలు తమను పట్టించు కోలేదని చనిపోయాక కూడా కర్కశంగా శవాలపై రాజకీయాలు చేయడం తగదని ప్రేమ్ కుమార్ గౌడ్ అదేవిధంగా భూమిక తండ్రి బాధితుడు సాయిల్ గౌడ్ తదితర బాధితులు నారాయణపూర్ ప్రాంతం నుండి స్థానిక మీడియాకు ఫోన్ చేసి పరిస్థితిని వివరించారు. దాదాపు శవం ఇచ్చే ప్రసక్తి లేదని చెబుతున్నారని ఇప్పటికే అంత్యక్రియలకు ఏర్పాట్లు కూడా అక్కడే చేశారని తెలిపారు. కనీసం తెలంగాణ నుండి తమ బంధువులను ఇక్కడికే చివరి చూపుల కోసం పిలుచుకుంటామని చెప్పినా కూడా వినడం లేదని మరి కొద్ది సేపట్లో శవాలను దహనం చేస్తున్నట్లు ఓ పోలీస్ అధికారి వచ్చి తమకు చెప్పాడని తీవ్ర నిరసన వ్యక్తం చేశారు..



# జగనన్న స్ఫూర్తితో మనం పోరాటాలు సాగించాలి

## తిరుపతి రూరల్ మండల పంచాయతీ పార్టీ అధ్యక్షులకు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సూచన



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయి నుంచి సంస్థాగతంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా పంచాయతీ పార్టీ అధ్యక్షులు పనిచేయాలని చంద్రగిరి నియోజక వర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి స్పష్టం చేశారు. తిరుపతి రూరల్ మండలం పరిధిలోని పంచాయతీలకు పార్టీ అధ్యక్షులుగా కొత్తగా నియమితులైన వారితో సోమవారం తుమ్మలగుంటలో సమావేశం నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు మునీశ్వర్ రెడ్డి ఏర్పాటు చేసుకున్న ఈ సమావేశంకు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి హాజరై మాట్లాడుతూ ఇకపై గ్రామ పంచాయతీ అధ్యక్షులకు పార్టీ కార్యక్రమాల్లో అత్యంత ప్రాధాన్యత కలిగించేలా చూస్తామన్నారు. ప్రతి పంచాయతీలో పార్టీ కార్యక్రమాలు జరిగేలా చూడాలని, మండలం స్థాయిలో జరిగే పెద్ద కార్యక్రమాలకు గ్రామ పంచాయతీల నుంచి అధ్యక్షులు అందరూ హాజరు కావాలన్నారు. గ్రామ స్థాయి నుంచి పార్టీ కమిటీల నియామకం మొదలు పెట్టి రాష్ట్ర కార్యవర్గం ఏర్పాటుతో ఆ ప్రక్రియను ముగించాలని పార్టీ అధినేత జగనన్న నిర్ణయించడం పార్టీ పురోభివృద్ధికి శుభ పరిణామం అన్నారు. ప్రతి పంచాయతీలో పార్టీని బలపరిచేలా కష్ట పడాలని, పార్టీ ప్రతి పక్షంలో ఉన్నపుడు అండగా నిలబడ్డ ఏ ఒక్కరికీ అధికారం వచ్చాక అన్యాయం జరగకుండా చూసే బాధ్యత తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు. పంచాయతీలో ఒక కార్యకర్తకు కష్టం వస్తే మండలంలో ఉన్న పార్టీ నేతలు అందరూ ఏకం కావాలని, అక్కడ జరిగే అన్యాయాన్ని ఎదురించడానికి ఐక్యతతో గట్టిగా నిలబడలన్నారు. అప్పుడే పోలీసులు, అధికారులు చట్టాన్ని అతిక్రమించి పని చేయడానికి ఆలోచన చేస్తారన్న విషయం అందరూ గుర్తు పెట్టుకోవాలని సూచించారు. గ్రామాలల్లో పార్టీ కార్యకర్తల మధ్య ఏదేనీ విద్వేషాలు ఉన్నట్లయితే వాటిని పూర్తిగా పక్కన పెట్టి పార్టీ బలోపేతానికి అందరూ ఏకతాటిపైకి రావాలన్నారు. అలాగే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి పార్టీ అధ్యక్షులుగా నియమితులైన వారందరికీ అభినందనలు తెలిపారు. ఈ ప్రత్యేక సమావేశంలో రాష్ట్ర పార్టీ నాయకులు ఉపేంద్ర రెడ్డి, ఎంపీపీ మూలం చంద్రమోహన్ రెడ్డి, వైస్ ఎంపీపీ విడుదల మాదవ రెడ్డి, జడ్పీటీసీ రత్నమ్మ, పలువురు సర్పంచ్ లు, ఎంపీటీసీ లు హాజరయ్యారు.

# రైతులు అధైర్యపడద్దు.. అండగా ఉంటాం..!

- కాంగ్రెస్ ప్రభుత్వం.. రైతు ప్రభుత్వం
- గతం కంటే వరి అధిక దిగుబడి
- మాజీ మంత్రి జీవన్ రెడ్డి



**నేటిసాక్షి, రాయికల్ :** అకాల వర్షంతో తడిసిన ధాన్యానికి ఏలాంటి ఆంక్షలు లేకుండా కొనుగోలు చేస్తామని రైతులు అధైర్య పడవద్దని తమ ప్రభుత్వం అండగా ఉంటుందని మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు. రాయికల్ మండలంలోని బోర్నపల్లి గ్రామంలో సోమవారం ఆయన పర్యటించారు. అకాల వర్షంతో తడిసిన ధాన్యాన్ని రైతులతో కలిసి పరిశీలించారు. రైతులు ధాన్యం ఆరబెట్టగా తూకం వేయడానికి సిద్ధంగా ఉందని మళ్లీ వర్షం వచ్చే అవకాశం ఉండడంతో తూకం వేసి లారీలు తెప్పించి ధాన్యాన్ని మిల్లర్లకు తరలించాలని అధికారులను ఆదేశించారు. తమ సమస్యను తెలుసుకొని అండగా ఉన్న జీవన్ రెడ్డికి రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జీవన్రెడ్డి మాట్లాడుతూ రైతులకు ఒక్క రూపాయి నష్టం జరగకుండా చూస్తామని, ధాన్యం తడిసి పోకుండా జాగ్రత్త పడాలని రైతులకు సూచించారు. గతం కంటే ఈసారి రైతులు వరి పంటను అధికంగా పండించారని అందుకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సన్న వరి సాగుకు ప్రభుత్వం రూ.500 బోనస్ అందించి ప్రోత్సహిస్తుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద గాని రైస్ మిలర్ల దగ్గర కానీ ఎక్కడ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువస్తే సమస్యను పరిష్కరిస్తానని రైతులకు భరోసా ఇచ్చారు. కొనుగోలు కేంద్రాల్లో దాన్యం తూకం వేసే వరకు వేచి ఉండి తూకాన్ని ప్రారంభించడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్, కాంగ్రెస్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కొడిపెల్లి ఆంజనేయులు, యూత్ మండల అధ్యక్షులు ఏలేటి జలంధర్ రెడ్డి, మండ రమేష్, అత్తినేని గంగారెడ్డి, తలారి నాగమణి రాజేష్, కొయ్యేడి మహిపాల్ రెడ్డి, ఉప్పు లక్ష్మణ్, సత్యం, జలపతి రెడ్డి, కొసరి మహేష్ , మధు, పాదం రాజు, జలందర్, నాగరాజు ,సాగర్, సంతోష్,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా ధాన్యం కొనుగోలు- డీఆర్డీఓ శేషాద్రి

- జిల్లాలో పలుచోట్ల కావాలని కొందరు ధర్నాలు చేస్తున్నారు..
- సీరియల్ ప్రకారం రైతుల నుంచి సేకరిస్తున్నాము
- మరో రెండు రోజుల్లో కొనుగోలు పూర్తి చేస్తాం



**నేటిసాక్షిప్రతినిధి చందుర్తి (సతీష్) :** చందుర్తి మండలంలోని రైతుల నుంచి పారదర్శకంగా ధాన్యం కొనుగోలు చేస్తున్నామని డీఆర్డీఓ శేషాద్రి ఒక ప్రకటనలో తెలిపారు. చందుర్తి లో కొందరు వ్యక్తులు కావాలనే ధర్నా చేశారని పేర్కొన్నారు. చందుర్తి మండలంలో సరస్వతి గ్రామ సంఘం ఆధ్వర్యంలో 14- 04- 2025 వ తేదీన ఐకేపీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించామని గుర్తు చేశారు. కేంద్రంలో ప్రతిరోజు నాలుగు కాంటాల ద్వారా ధాన్యాన్ని సేకరిస్తున్నామని వివరించారు. ఇప్పటివరకు 283 మంది రైతుల నుంచి 31,150 క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేశామని తెలిపారు. దీనిలో 29, 349 క్వింటాళ్లు రైస్ మిల్లులకు తరలించామని స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రం పరిధిలో దాదాపు 20 మంది రైతుల ధాన్యం ఇంకా సేకరించాల్సి ఉందని తెలిపారు. మరో రెండు రోజుల్లో దాన్యం సేకరణ పూర్తి చేసి రైస్ మిల్లుకు తరలించి కేంద్రాన్ని మూసివేయనున్నామని అక్కడి ఐకేపీ చందుర్తి మండల బాధ్యులు పీ మమత, ఎం మంజుల, ఎం వినోద తెలిపారని వివరించారు. సోమవారం చందుర్తి మండల కేంద్రంలో కొనుగోలు కేంద్రాల్లో దాన్యం కొనుగోలు పూ-ర్తయిన చోట మొలకెత్తిన కొంత ధాన్యం, కొందరు రైతులను తీసుకెళ్లి చందుర్తి ఎమ్మార్వో ఆఫీస్ వద్ద ధర్నా చేశారని తెలిపారు. ఇప్పటికే పలుమార్లు ఇలాగే చేశారని గుర్తు చేశారు. తాము ఎలాంటి తప్పు చేయలేదని స్పష్టం చేశారు. ప్రకారంగా సీరియల్ ప్రకారంగానే రైతుల నుంచి ధాన్యం సేకరిస్తున్నామని తెలిపారు. జిల్లాలో సజావుగా ధాన్యం కొనుగోళ్లు జిల్లాలో యాసంగి సీజన్ ధాన్యం సేకరణ సజావుగా సాగుతుందని, ఎలాంటి ఇబ్బందులు లేవని డీఆర్డీఓ తెలిపారు. జిల్లాలో మొత్తం 242 కేంద్రాల్లో 35,902 మంది రైతుల నుంచి 2,40,695 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని వెల్లడించారు. రూ. 558 కోట్ల విలువైన ధాన్యం సేకరించామని తెలిపారు.

# శ్రీ మారుతి నగర్‌లో బ్యాడ్మింటన్ టోర్నీకి హుళ్లూరిన చిన్నారులు

- క్రీడా అభివృద్ధికి ప్రతి కాలనీలో కోచింగ్ శిబిరాలు అవసరం-సూర్ణగంటి అర్జున్
- పిల్లల్లో క్రీడా స్ఫూర్తి పెంచడమే మా లక్ష్యం
- కాలనీ అధ్యక్షుడు నరేష్



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పెట్ లో 26:బడంగ్‌పేట్ మున్సిపాలిటీ 28వ డివిజన్‌లోని శ్రీ మారుతి నగర్ కాలనీలో వెంకట్ బ్యాడ్మింటన్ అకాడమీలో నిర్వహించిన సమ్మర్ కోచింగ్ ఇంటర్నల్ టోర్నమెంట్ శనివారం ఉదయంతో ఘనంగా ముగిసింది. ఈ టోర్నమెంట్‌లో 8 నుంచి 12 సంవత్సరాల వయస్సు గల బాలబాలికలు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. విజేతలకు బహుమతులు అందజేసే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ కార్పొరేటర్ సూర్ణగంటి అర్జున్, కాలనీ అధ్యక్షుడు కర్ణకోట నరేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన మాజీ కార్పొరేటర్ అర్జున్ మాట్లాడుతూ, “చిన్నతనం నుంచే క్రీడల్లో పాల్గొనడం వలన పిల్లల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. భవిష్యత్‌లో రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహించే క్రీడాకారులు ఇక్కడినుంచే ఎదగాలి. ప్రతి కాలనీలో ఇలాంటి శిక్షణా శిబిరాలు కొనసాగాలి” అని ఆకాంక్షించారు. కాలనీ అధ్యక్షుడు కర్ణకోట నరేష్ మాట్లాడుతూ, “శ్రీ మారుతి నగర్ నుంచి చిన్నారులు క్రీడా రంగంలో ముందుకు రావడం గర్వంగా ఉంది. ఇటువంటి కార్యక్రమాలకు కాలనీ సంఘం తరపున ఎల్లప్పుడూ సహకారం అందిస్తాం” అని పేర్కొన్నారు. ఈ టోర్నీలో పి. ప్రసన్న, ఎన్. మేఘన విజేతలుగా నిలిచి బహుమతులు అందుకున్నారు. ఈ టోర్నమెంట్‌కు నీలం వెంకట్ మల్లూ నేతృత్వంలోని కోచ్‌ల బృందం శిక్షణ అందించింది. కార్యక్రమంలో నీలం స్వరూప్, నీలం నిశాంత్ శివ, కిట్టు, మకట్ లాల్ తదితరులు పాల్గొన్నారు. చివరిగా, ఆటలు ఆరోగ్యానికి మేలు చేస్తాయని, పిల్లల్లో క్రమశిక్షణ, పోటీ భావం, సహనంతో కూడిన వ్యక్తిత్వ వికాసానికి దోహదపడతాయని అతిథులు అభిప్రాయపడ్డారు.

# ఏ సి పి కూతురు మేఘన ను ఘనంగా సన్మానించిన సిపి

## అంతర్జాతీయ పిస్టల్ షూటింగ్ పోటీల్లో పోలీస్ అధికారి కుమార్తె మేఘన



**నేటి సాక్షి గోదావరిఖని(రమేష్) :** ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ స్థాయిలో నిర్వహించిన పిస్టల్ షూటింగ్ పోటీల్లో రాణించి కాంస్య పతకం సాధించిన ఏసీపీ సాదుల సారంగ పాణి గారి కుమార్తె మేఘన ఈరోజు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, మర్యాద పూర్వకంగా కలవగా సీపీ ఘనంగా సత్కరించారు. వివరాల్లోకి వెళితే. టిజిపిఎ హైదరాబాద్ లో విధులు నిర్వహిస్తున్న ఏసీపీ సారంగపాణి కుమార్తె గత కొన్ని సంవత్సరాలుగా పిస్టల్ షూటింగ్‌లో ISSF జూనియర్ ప్రపంచ కప్ 2023, జర్మనీ, జట్టు బంగారు పతకం, ఆసియా ఛాంపియన్‌షిప్ 2023, దక్షిణ కొరియా, జట్టు వెండి పతకం, ISSF ప్రపంచ ఛాంపియన్‌షిప్, దక్షిణ కొరియా 2023లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించారు. 3 జాతీయ ఛాంపియన్‌షిప్ పతకాలు మరియు బహుళ తెలంగాణ రాష్ట్ర ఛాంపియన్‌షిప్ పతకాలు జూనియర్ వ్యక్తిగత కాంస్య, జూనియర్ సివిలియన్ కాంస్య, సీనియర్ జట్టు వెండి, ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ కాంస్య పతకం సాధించడం జరిగింది. విలువిద్యలో జాతీయ స్థాయి పోటీల్లో తన సత్తా చాటడం జరిగింది, ఈ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ తన కార్యాలయములో సాదుల మేఘన ని ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ... తమ పిల్లలను క్రీడల్లో వున్న ఆసక్తి గమనించి వారిని ప్రోత్సహించాలని, ముఖ్యంగా నిరంతరం విధులు నిర్వహించే పోలీసులు సైతం తమ పిల్లలను ఉన్నత చదువులు చదివిమచడంతో పాటు క్రీడల్లో రాణించేందుకు పూర్తి సహకారం అందించడం సంతోషదాయకమని పోలీస్ కమిషనర్ తెలిపారు.

# బేగంపేట వర్ధిని స్వయం సహాయక సంఘంపై విచారణ



**నేటి సాక్షి, బెజ్జంకి:** బెజ్జంకి మండలంలోని బేగంపేట గ్రామంలో ఉన్న స్వాతి వివో పరిధిలో పనిచేస్తున్న వర్ధిని స్వయం సహాయక సంఘంపై వచ్చిన ఫిర్యాదు మేరకు సోమవారం జిల్లా స్థాయి అధికారుల విచారణ జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ విద్యాసాగర్ బేగంపేటకు విచ్చేసి సంఘ కార్యకలాపాలపై విచారణ జరిపారు. సభ్యుల వివరాల ప్రకారం, వర్ధిని సంఘానికి చెందిన వివో రూ. 2 లక్షలు వాడుకొని, పూర్తి వడ్డీతో కలిపి తిరిగి చెల్లించిందని తెలిపారు. విచారణ సందర్భంగా విద్యాసాగర్ మాట్లాడుతూ, “మిగిలిన స్వయం సహాయక సంఘాలు పొందిన బ్యాంకు లోన్లు మరియు శ్రీనిధి లోన్లను చిన్న సంఘాల వారిగా ఆడిట్ చేసి, పూర్తి స్థాయి నివేదికను డి.ఆర్.డి.ఓ కు సమర్పిస్తామని వెల్లడించారు. ఈ సమావేశంలో ఉమ్మడి బెజ్జంకి మండల ఎంపీపీ చింతలపల్లి రవీందర్ రెడ్డి,తాజా మాజీ సర్పంచ్ చింతలపల్లి సంజీవరెడ్డి, ఏపిఎం నర్సయ్య, సిసి సారయ్య, తిరుపతి, వివో లు, వివో అధ్యక్షులు, వర్ధిని సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# రౌడీయిజాన్ని తలపిస్తున్న రేవంత్ రెడ్డి సర్కార్

## మానకొండూర్ సోషల్ మీడియా ఇన్‌ఛార్జ్ ఏల శేఖర్ బాబు



**నేటి సాక్షి, బెజ్జంకి:** రాష్ట్రంలో పాలన చేయలేని స్థితిలో ఉన్న రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రజల దృష్టిని మరల్చేందుకు “డైవర్షన్ పాలిటిక్స్” ను ఆశ్రయిస్తోందని మానకొండూర్ బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇన్చార్జ్ ఏల శేఖర్ బాబు విమర్శించారు. సోమవారం సిరిసిల్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై కాంగ్రెస్ కార్యకర్తలు దాడికి దిగడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేక, ఇలాంటి దాడులతో ప్రజాస్వామ్యాన్ని కూని చేయడం ఈ ప్రభుత్వ ఉద్దేశమని ఆరోపించారు. “రాహుల్ గాంధీ ఎంపీగా ఉన్న ఆఫీసులో ప్రధాని మోదీ ఫోటో ఉందా?” అంటూ ప్రశ్నించిన శేఖర్ బాబు, కేటీఆర్ గారి కార్యాలయంపై దాడి చేసిన కాంగ్రెస్ నేతల ధోరణి దుర్మార్గమని అభివర్ణించారు. దాడికి దిగిన కాంగ్రెస్ గుండాలను అడ్డుకున్న బీఆర్ఎస్ కార్యకర్తలపై పోలీసులు అమానుషంగా లాఠీ ఛార్జ్ చేయడం అత్యుత్సాహ చర్య అని అభివర్ణించారు. కాంగ్రెస్ కార్యకర్తలపై కేసులు నమోదు చేసి జైలుకు పంపాలని,లాఠీ ఛార్జ్ లో గాయపడిన బీఆర్ఎస్ కార్యకర్తలకు మెరుగైన వైద్యం కల్పించాలన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
15
మంగళవారం
27 మే 2025

# ఆపరేషన్ సింధూర్ ని విజయవంతం చేసిన సైనికులకు సెల్యూట్

- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుదినెల్లి శ్రీవర్ధన్ రెడ్డి..
- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షాద్ నగర్ నియోజకవర్గం ఇంచార్జి అందే బాబయ్య



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) :** భారత ప్రధాని మోడీ సమర్థ నాయకత్వములో ఆపరేషన్ సింధూర్ విజయవంతం చేసిన భారత సైనిక దళాలకు వందనం తెలుపుతు 28 మే బుధవారం నాడు షాద్ నగర్ పట్టణం లో నిర్వహించబోయే తిరంగా ర్యాలీకి సంబంధించిన ప్రిపరేషన్ మీటింగ్ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షాద్ నగర్ నియోజకవర్గం ఇంచార్జి అందే బాబయ్య ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్యం అతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి వెంకటేష్ గుప్త, ప్యాట అశోక్, వంశీ కృష్ణ, మల్చలం మురళి, ఇసునాతి శ్రీనివాస్,మోటే శ్రీను,పట్టణ అధ్యక్షులు హరి భూషణ్, పిట్టల సురేష్, రాధికా, లక్ష్మీకాంత్ రెడ్డి, మహేందర్ రెడ్డి, ఎదిర రాజు, రణధీర్ గౌడ్ మరియు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్ ని విజయవంతం చేసిన భారత సైనికులకు అభినందనలు తెలుపుతూ 28 నాడు షాద్ నగర్ లో జరగబోయే తిరంగా ర్యాలీ లో పార్టీలకు మతాలకు అతీతంగా పెద్ద సంఖ్య లో పాల్గొని విజయవంతం చేయాలని, సైనికులకు ఆత్మ స్థర్యాన్ని నింపాలని అన్నారు. పహల్గామ్ దాడికి దీటైనా చర్యగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ లో భాగంగా భారత సైన్యం పాక్ లోని ఉగ్రవాదుల 9 స్థావరాలపై దాడి చేసి, చాలా మంది ఉగ్రవాదులను మట్టుపెట్టిందని అన్నారు.వీర వనితలు పుట్టిన నేల భారతదేశం అని, ఆపరేషన్ సింధూర్ లో తొలిసారి ఆర్మీ మహిళలు పాల్గొని త్రివిద దళాల సాక్షిగా మిస్సైళ్ల రూపంలో దూసుకెళ్లి ఉగ్రమూకలను మట్టుబెట్టారని అన్నారు. ఇప్పటికైనా భారత్ పై పాక్ తీవ్రవాద దాడులను ఆపాలని అన్నారు. భారత్ మిస్సైల్ల ముందు పాకిస్తాన్ అమెరికా చైనా మిస్సైళ్లు పని చేయలేదని,భారత్ శక్తి వంత మైన దేశంగా నిలిచించని అన్నారు. ఈ సందర్భంగా అందే బాబయ్య మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్ విజయవంతం ప్రపంచానికి భారత్ శక్తి సామర్థ్యాలు ఎంత గొప్పవని తెలిసిందని,అదే కాకుండా శత్రు దేశాల మిస్సైల్ అన్ని రకాల దాడులను భరత్ సమర్తవంతముగా తిప్పి కొట్టి ప్రపంచానికి మన శాస్త్ర సాంకేతిక ఆయుధాల శక్తిని చూపిందని దేశమంత ఒక్కటి గా ఐక్యత ప్రదర్శిందని అన్నారు.28నాడు షాద్ నగర్ పట్టణం లో అంబెడ్కర్ విగ్రహం నుండి శివాజి విగ్రహం వరకు ర్యాలీ ఉంటుంది.అదేవిదంగా తిరిగి అంబెడ్కర్ విగ్రహం వద్ద సభ ఉంటుంది ఇందులో భాగంగా పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమం లో జె నర్సింహా బోయ కుర్మయ్య,రొళ్ళ రఘురామ్ గౌడ్,బోయ శంకర్,కంచుకోట నర్సింలు, మహేష్ ,మిద్దె గణేష్ హన్మంత్ శ్రీనివాస్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## కిట్స్ వరంగల్ మెకానికల్ ఇంజినీరింగ్ విభాగపు అసిస్టెంట్ ప్రొఫెసర్ హరి కుమార్ అందెం కి డాక్టరేట్



**నేటి సాక్షి /ఉమ్మడి వరంగల్ :** వరంగల్ లోని కాకతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (కిట్స్‌డబ్ల్యూ) లో మెకానికల్ ఇంజినీరింగ్ (యం ఈ) విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్న హరి కుమార్ అందెం కు హైదరాబాద్ లోని ఉస్మానియా విశ్వ విద్యాలయం (ఓయూ) పరీక్షల నియంత్రణ అధికారి పీహెచ్‌డీ డిగ్రీని ప్రదానం చేసినారు అని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి తెలిపారు.సోమవారం విడుదల చేసిన ప్రెస్ నోట్‌లో, కిట్స్ వరంగల్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఎ. హరి కుమార్ “డెవలప్మెంట్ ఆఫ్ అల్యూమినియం కాంపోజిట్ ఫోమ్ అభివృద్ధి అనలిటికల్ , న్యూమరికల్ అండ్ ఎక్సపెరిమెంటల్ క్యారెక్టరయిజేషన్” అనే సాంకేతిక అంశం పై థీసిస్ ను ఉస్మానియా యూనివర్సిటీ పరీక్షల విభాగానికి కి సమర్పించినారు. ఆయన హైదరాబాద్ లోని ఉస్మానియా విశ్వ విద్యాలయం లోని యం ఈ డి సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ పి. రమేష్ బాబు పర్య వేక్షణలో తన పరిశోధనను విజయ వంతంగా కొనసాగించారు అని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.తన పరిశోధనలో అల్యూమినియం కాంపోజిట్ ఫోమ్‌ల తయారు చేయడానికి మరియు వాటి యొక్క వివిధ ప్రాపర్టీస్ ను వర్గీకరించడానికి హరి కుమార్ పూర్తి క్రమబద్ధమైన సాంకేతికతను అభివృద్ధి చేశారు. ఇది ప్యాకేజింగ్, ఆటోమోటివ్, ఏరోస్పేస్ పరిశ్రమలో విస్తృత ఇంజనీరింగ్ అనువర్తనాలను కలిగి ఉన్నాయి ఆయన నిర్ధారించారు. ఈ సందర్భంగా కిట్స్ కళాశాల యాజమాన్యం, ఫార్మర్ రాజ్య సభ ఎం.పి. కిట్స్ వరంగల్ చైర్మన్, కెప్టెన్ వి. లక్ష్మీకాంత రావు, కోశాధికారి పి. నారాయణ రెడ్డి అండ్ ఫార్మర్ హుస్నాబాద్ యం యల్ ఏ, కిట్స్ వరంగల్ అదనపు కార్యదర్శి వొడితల సతీష్ కుమార్, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అశోక రెడ్డి, సంయుక్తంగా ప్రస్తుత పరిశ్రమ అవసరాలకు మరింత వర్తించే వాస్తవ ప్రపంచ సమస్యలకి అవసరమైన పరిశోధనలు చేసినందుకు ఎ. హరి కుమార్ నీ శుభాకాంక్షలతో అభినందించారు. ఈ కార్యక్రమంలో కిట్స్ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ యం కోమల్ రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రొ. పి. రమేష్ రెడ్డి, యం ఈ విభాగపు హెడ్, ప్రొఫెసర్ శ్రీకాంత్ పబ్బ, సెంటర్ ఫర్ ఐస్వ్యార్ అర్ ఈ-హెడ్, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగపు ప్రొఫెసర్ కె. రాజ నరేందర్ రెడ్డి, యం ఈ విభాగపు ప్రొఫెసర్. కె. శ్రీధర్, వివిధ విభాగాల డీన్ లు అండ్ విభాగాధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది మరియు కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్ పి. ఆర్. ఓ, డాక్టర్ డి. ప్రభాకరాచారి ఉస్మానియా విశ్వ విద్యాలయం నుంచి పిహెచ్‌డి నీ పొందడం పట్ల హరి కుమార్ ను అభినందించి శుభాకాంక్షలు తెలిపి మిఠాయిలు పంచుకున్నారు.

## ఈ నెల 31 న ఛలో వరంగల్

**రుద్రపోగు సురేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు**



**నేటి సాక్షి/ఉమ్మడి వరంగల్ :** భారత అత్యున్నత పౌర పురస్కారమైన పద్మశ్రీ పురస్కారాన్ని భారత రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకొని ఈనెల 31న వరంగల్ నగరానికి ఢిల్లీ నుండి విచ్చేయుచున్న పద్మశ్రీ మంద కృష్ణ మాదిగకి ఘన స్వాగతం పలకడానికి ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల శ్రేణులు జాతీయ స్థాయిలో పెద్ద ఎత్తున ఉదయం 10 గంటలకు వరంగల్ రైల్వే స్టేషన్ కు తరలి రావాలని ఎమ్మార్పీఎస్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు రుద్రపోగు సురేష్ మాదిగ అన్నారు. సోమవారం హసన్ పర్తి మండల కేంద్రములో యం యస్ పి జిల్లా ఉపాధ్యక్షులు రాజారపు బిక్షపతి మాదిగ అధ్యక్షతన ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా రుధ్రపోగు సురేష్ మాదిగ హాజరై మాట్లాడుతూ హనుమకొండ లోని కాళోజి కళా క్షేత్రంలో ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల జాతీయ కార్య వర్గ సదస్సు జరుగుతుందని తెలిపారు.హసన్ పర్తి మండలం లోని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మరియు అనుబంధ సంఘాల నాయకులు కవులు కళాకారులు విద్యార్థులు మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో యం యస్ పి జాతీయ నాయకులు ఆరెపల్లి పవన్ మాదిగ యం యస్ పి రాష్ట్ర నాయకులు మంద రాజు మాదిగ, ఏమ్మర్పిస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జన్ను దినేష్ మాదిగ యం యస్ పి జిల్లా అధ్యక్షులు బండారి సురేందర్ మాదిగ ఏమ్మార్పిస్ మాజీ మండల అధ్యక్షులు రేణుకుంట్ల దుర్గాప్రసాద్ మాదిగ, యం యస్ పి మండల ప్రధాన కార్యదర్శి నమిండ్ల సూర్య మాదిగ, యం జె ఎఫ్ మాదిగ జర్నలిస్టుల ఫోరం మండల అధ్యక్షులు సందెల రాజు మాదిగ, యం ఈ యాఫ్ మాదిగ ఎంప్లాయ్ ఫెడరేషన్ మండల అధ్యక్షు జన్ను లక్ష్మణ్ మాదిగ, వి హెచ్ పి ఎస్ వికలాంగుల హక్కుల పోరాట సమితి బోడ బాబు మాదిగ ఎం ఎస్ పి నాయకులు నందిపాక మొగిలి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ వెంచర్ పై స్పందించిన మున్సిపల్ కమిషనర్



**నేటి సాక్షి, మందమర్రి :** పట్టణంలోని రైల్వే స్టేషన్ సమీపంలో అక్రమంగా వెలసిన వెంచర్ పై వచ్చిన వార్త కథనాలపై స్పందించిన పట్టణ మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు, సోమవారం పట్టణ టౌన్ ప్లానింగ్ అధికారి ఎం తిరుపతమ్మ, టౌన్ ప్లానింగ్ సిబ్బందితో కలిసి రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న వెంచర్ ను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అక్కడ ఎటువంటి ఖనీలు లేవని, ఎవరైనా ఖనీలు గాని, నిర్మాణాలు గానీ చేపడితే తెలంగాణ మున్సిపల్ చట్టం 2019 ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**నేటి సాక్షి, మంచిర్యాల జిల్లా ప్రతినిధి :** జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని జైపూర్ మండల కేంద్రంలో గల సింగరేణి థర్మల్ విద్యుత్ ప్లాంట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్ సింగ్, చెన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వివేకానంద లతో కలిసి హాజరై వివిధ శాఖల జిల్లా అధికారులు, తహశిల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, ఇంజనీరింగ్ విభాగం అధికారులతో చెన్నూరు నియోజకవర్గంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, ప్రజా ప్రయోజనక కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, చెన్నూరు నియోజకవర్గంలో చేపట్టిన పనులను వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ప్రజలకు త్రాగునీటికి ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని, మిషన్ భగీరథ, అమృత్ 2.0 పథకాల ద్వారా శుద్ధమైన త్రాగునీటిని సరఫరా చేయాలని తెలిపారు. మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలలో అంతర్గత రహదారులు, మురుగు కాలువలలో చెత్త చెదారం లేకుండా పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బంధీగా చేపట్టాలని, ప్రతి రోజు తడి చెత్త, పొడి చెత్తలను ఇంటింటి నుండి సేకరించి డంపింగ్ యార్డుకు తరలించాలని తెలిపారు. ఆస్తి పన్ను వసూలు ప్రక్రియను 100 శాతం పూర్తి చేసేలా చూడాలని తెలిపారు. కొనసాగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా శాఖ అధికారులు పర్యవేక్షించాలని, విద్యుత్ సమస్యలపై వచ్చే ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వర్షాకాలం సమీపిస్తున్నందున వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో గ్రామాలలో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు అవసరమైన వైద్య సేవలు అందించాలని, ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యులు, సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని, విధుల పట్ల సమయపాలన పాటించాలని తెలిపారు. గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో చేపట్టే అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేసేలా అధికారులు పర్యవేక్షించాలని, పనులలో నాణ్యతా ప్రమాణాలు పాటించేలా గుత్తేదారుల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజా ఆరోగ్య, పంచాయతీరాజ్ శాఖల ఇంజనీరింగ్ విభాగం అధికారులు తమకు కేటాయించిన అభివృద్ధి నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. నియోజకవర్గ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసే విధంగా అధికారులు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య ప్రణాళిక అధికారి జి సత్యం, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, జిల్లా విద్యాధికారి ఎస్ యాదయ్య, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డా, హరీష్ రాజ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇచ్చిన హామీలు అమలు ఎప్పుడు




**ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుజ్జుల ఈశ్వరయ్య**

**నేటి సాక్షి అన్నమయ్య జిల్లా ప్రతినిధి భక్త కుమార్ :** రైతు సంఘం రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా సోమవారం అన్నమయ్య జిల్లా కలెక్టరేట్ ఎదుట రైతులు నిరసన చేపట్టారు ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఈశ్వరయ్య హాజరయ్యారు ఈ సందర్భంగా మాట్లాడుతూ -ఖరీఫ్ సీజన్ లో పండించే పంటలకు 90 శాతం సబ్సిడీతో విత్తనాలు, వ్యవసాయ పరికరాలు, సూక్ష్మ పోషకాలు పచ్చిరొట్ట విత్తనాలు అందించాలని జూన్ మొదటి వారం నుండి ఖరీఫ్ ప్రారంభమవుతున్నది. జిల్లాలో ఇంతవరకు పంటల వారీగా ప్రణాళికలు, క్రెడిట్ ప్రణాళికలు, విత్తన ప్రణాళికలు ప్రకటించలేదు. సబ్సిడీ విత్తనాల కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. జిల్లాలో 90 శాతం కౌలురైతులే వ్యవసాయం చేస్తున్నారు. వీరికి ఇంతవరకు కౌలు గుర్తింపు కార్డులు జారీ చేయలేదు. గ్రామసభలు నిర్వహించలేదు. దీనివల్ల కౌలురైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. అన్ని రకాల పంటల విత్తనాల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. విత్తనాల ధరలు పెరగడంతో పాటు నాణ్యతలేని విత్తనాలను బయట మార్కెట్లో విచ్చలవిడిగా అమ్ముతున్నారు. చదువు లేని రైతాంగ అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని కల్తీ, నకిలీ విత్తనాలు రైతాంగానికి అంటగడుతున్నారు. దీనివల్ల రైతన్న తీవ్రంగా నష్టపోతున్నారు. గత సంవత్సరం ఇలాంటి ఘటనలు అనేకం జరిగాయి. నాణ్యతలేని విత్తనాలు అమ్ముతున్న షాపులలో ఇటీవల కాలంలో రాష్ట్రం లో ఎక్కడా కూడా తనిఖీలు నిర్వహించిన దాఖలాలు లేవు. అన్నదాత సుఖీభవ పథకాన్ని ఇంతవరకు అమలు చేయలేదు.ప్రస్తుత పరిస్థితులు రైతులు, కౌలురైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారానికి ఇటువంటి చర్యలు చేపట్టలేదు తక్షణం రైతులకు పెట్టుబడి సాయం అంద విధంగా అన్ని రకాల పంటల విత్తనాలను 90 శాతం సబ్సిడీతో చిన్న,సన్న కారు మరియు కౌలురైతులకు అందించాలి.2) పచ్చిరొట్ట విత్తనాలను మరియు సాయిల్ టెస్ట్ ఆధారంగా సూక్ష్మ పోషకాలను పూర్తి సబ్సిడీతో అందించాలి. 3) అన్నదాత సుఖీభవ పథకాన్ని ఈ ఖరీఫ్ సీజన్కే రైతన్నకు అందించాలి భూమిలేని కౌలు రైతులందరికీ ఈ పథకాన్ని వర్తింప చేయాలి 4))ఉత్పత్తి ఖర్చులు పెరిగినందున స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ పెంచి పంట రుణాలు అందించాలి.రెండు లక్షల రూపాయలు వరకు హామీ లేని పంట రుణాలు కౌలు రైతులకు అందించాలి. 5) వ్యవసాయంత్ర పరికరాలను చిన్న,సన్న కారు రైతులకు మరియు కౌలురైతులకు పూర్తి సబ్సిడీతో అందించాలి. 6) ప్రాజెక్టులు కింద ఉన్న ప్రధాన కాల్వలు, పంట కాల్వలు, పిల్ల కాల్వలలోగల గుర్రపు డెక్క, తోడికాడ తొలగించాలి.పేరుకుపోయిన పూడిక తీయాలి. తుప్పు పట్టిన గేట్లను తొలగించి కొత్త వాటిని అమర్చాలి.7) గ్రామ సభలు నిర్వహించి, భూ యజమాని ప్రమేయం లేకుండానే నేరుగా కౌలురైతులను గుర్తించి కౌలు గుర్తింపు కార్డులు తక్షణమే జారీ చేయాలి.8) పెరుగుతున్న విత్తనాల ధరలను తగ్గించాలి. కల్తీ, నాసిరకం విత్తనాలు నిరోధించడానికి వ్యవసాయ శాఖ తనిఖీ బృందాల ఏర్పాటు చేయాలి. అక్రమాలకు పాల్పడుతున్న విత్తన కంపెనీలను, డీలర్స్ పై కఠినమైన చర్యలు తీసుకోవాలి డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి వంగిమల్ల రంగారెడ్డి సిపిఐ జిల్లా కార్యదర్శి పి ఎల్ నరసింహ సిపిఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ళ శ్రీనివాసులు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఏరియా అధ్యక్ష కార్యదర్శులు వడ్లమూరి హరినాథ్ నాయుడు బాలకృష్ణారెడ్డి రైతులు పాల్గొన్నారు

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలుగా..
మంగళవారం
27 మే 2025


# ఎమ్మెల్యే వివేక్ ను విమర్శించే అర్హత కాంపెల్లి సమ్మయ్యకు లేదు



**నేటి సాక్షి, మందమర్రి :** చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామిని విమర్శించే అర్హత ఐఎన్టియుసి నేత కాంపెల్లి సమ్మయ్య కు లేదని కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. పట్టణ ప్రెస్ క్లబ్ లో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ, ముందుగా సీనియర్ జర్నలిస్ట్, ఉద్యమ నేత మునీర్ అకాల మరణానికి సంతాపం తెలుపుతూ, కాంగ్రెస్ పార్టీ తరపున ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఐఎన్టియుసి నేత కాంపెల్లి సమ్మయ్య విమర్శించినట్టుగా చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ లు ఎస్సీ వర్గీకరణకు ఎప్పుడు వ్యతిరేకంగా మాట్లాడలేదని, మాలలకు రిజర్వేషన్లలో తగినంత ప్రాతినిధ్యం కల్పించాలని మాత్రమే తెలిపారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీలో ఉంటూ, ఎమ్మెల్యే వెంటే తిరుగుతూ, అదే ఎమ్మెల్యే కు వ్యతిరేకంగా మాట్లాడడం, పత్రిక ప్రకటనలు ఇవ్వడం సమంజసం కాదన్నారు. ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ఎంపీ వంశీకృష్ణ లు దళితుల్లో చీలిక చేస్తున్నారని ఆరోపణ సత్యదూరమని తెలిపారు. దళితుడిగా దళిత ఎంపీకి అవమానం జరిగితే దాని ఖండించాల్సింది పోయి, అగ్రవర్ణాలకు వత్తాసు పలకడం తగదని సూచించారు. చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి 20 రోజులు నియోజకవర్గంలోనే ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉంటున్నారని, నియోజకవర్గ అభివృద్ధికై పది రోజులు నియోజకవర్గం వెలుపల ఉంటూ, కావలసిన అభివృద్ధి పనులను మంజూరుకే కృషి చేస్తున్నారన్నారు. ఐఎన్టీయూసీ నేతగా సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కారానికి హక్కుల సాధనకు కృషి చేయాల్సింది పోయి, రాజకీయ ప్రాధాన్యత సంతరించుకోవడం కోసం ఎమ్మెల్యే పై ఆరోపణలు చేయడం సరైనది కాదని సూచించారు. గత సింగరేణి ఎన్నికల్లో ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి సింగరేణిలో ఐఎన్టీయూసీ గెలుపు కోసం కృషి చేశారని గుర్తు చేశారు. ఐఎన్టియుసి నేతగా సింగరేణిలో ఐఎన్టీయూసీ గెలుపుకు కృషి చేయాల్సిందిగా సూచించారు. ఇకపై ఎమ్మెల్యే వివేక్ ను, ఎంపీ గడ్డం వంశీకృష్ణ లను విమర్శించడం మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సోత్కు సుదర్శన్, మంద తిరుమల్ రెడ్డి, పుల్లూరు లక్ష్మణ్, పైడిమల్ల నర్సింగ్, నేరువట్ల శ్రీనివాస్, ఎండి జమీల్, గుడ్ల రమేష్, ఎండి పాషా, కనకం రాజు, ఎండి సుకూర్, ఉదయ్, మాయ తిరుపతి, దుర్గం ప్రభాకర్, బండి శంకర్ గౌడ్, బుర్ర ఆంజనేయులు, అందుగుల లక్ష్మణ్, ఎర్ర రాజు, ఆలం శంకర్, సురేందర్, జావీద్, ఇసాక్, లక్ష్మణ్, సామ్యూల్, వీరన్న, వెంకటాద్రి, అంజి, ఆడెపు వేణు, సారంగం లు పాల్గొన్నారు.

# కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి పనులు

- మొదటి పేజ్ లో 3వేల ఇందిరమ్మ ఇండ్లు
- వచ్చే ఏడాది మరో 3వేల ఇండ్లు
- చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి



**నేటి సాక్షి, మంచిర్యాల జిల్లా ప్రతినిధి :** చెన్నూరు నియోజవర్గం లోని గ్రామాలు, పట్టణాలలో వందల కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. సోమవారం ఆయన నియోజకవర్గంలో పర్యటించారు. ముందుగా క్యాతనపల్లి మున్సిపాలిటీలో నూతన వధూవరులను ఆశీర్వదించి, అనంతరం మందమర్రి పట్టణంలో పట్టణ మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాయలింగు నివాసంలో ఆయన తనయుడు నూతన వధూవరులు సుహాన్, మాధురి లను ఆశీర్వదించారు. అనంతరం గద్దెరాగడిలో ఇటీవల మృతి చెందిన కురుమ రామయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం భీమారం లోని గొల్లవాగు ప్రాజెక్టును నీటి పారుదల శాఖ అధికారులు కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, నియోజకవర్గంలో అకాల వర్షాలతో కలిగిన పంట నష్టంపై జిల్లా కలెక్టర్ తో చర్చించడం జరిగిందని, నష్టపోయిన రైతులకు పరిహారం అందించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నియోజక వర్గంలో ఇందిరమ్మ ఇండ్ల పథకంలో మొదటి పేజ్ లో 3వేల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని, ఇంటి నిర్మాణం పనులు సైతం కొనసాగు తున్నాయని తెలిపారు. వచ్చే ఏడాది మరో 3వేల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యేలా కృషి చేస్తానన్నారు. జూన్ 2న నుంచి రాజీవ్ యువ వికాసం పథకం అమలు లోకి వస్తుందని, నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# నిర్వాసితులకు అభయమిచ్చిన రామగుండం ఎమ్మెల్యే

## మనసున్న మారాజు రామగుండం ఎమ్మెల్యే



**నేటి సాక్షి గోదావరిఖని (రమేష్) :** గోదావరిఖని బస్టాండ్ ఏరియాలో చిన్నాచితక వ్యాపారులకు ఉపాధి కల్పించడానికి గాను షాపులను నిర్మించుకోవాలని సింగరేణి అధికారులతో, ఆర్ అండ్ బి అధికారులతో చర్చించి సానుకూలంగా స్పందించిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నామని బస్టాండ్ కాలనీ ఏరియా షాపుల సంఘం నాయకులు కోటగిరి పాపయ్య అన్నారు. రామగుండం ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలనే తలంపుతో ఉన్న ఎమ్మెల్యే షాపులు కోల్పోయిన నిర్వాసితులకు మళ్లీ షాపులు నిర్మించుకోవడానికి అనుమతి ఇవ్వడం జరిగిందని పాపయ్య పేర్కొన్నారు. సింగరేణి క్వార్టర్ల ముందు టీ కొట్టు మిర్చి బజ్జీలు, టిఫిన్ సెంటర్, హోటల్స్ పాన్ షాపులు నిర్వహించుకుంటున్న ప్రతి ఒక్కరికి యధావిధిగా షాపులు నిర్మించుకోవడానికి సింగరేణి అధికారులు, కార్పొరేషన్ అధికారులతో చర్చించి అనుమతులు ఇప్పిస్తానని ఎమ్మెల్యే చెప్పారని పేర్కొన్నారు. ప్రజల వద్దకు వచ్చి ప్రజల సమస్యలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే రామగుండం అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్నారని పేర్కొన్నారు. గోదావరిఖని ప్రాంతాన్ని సింగపూర్ తరహాలో అభివృద్ధి చేయాలన్న ఆలోచన ఉన్న ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్న ఎమ్మెల్యే రామగుండం అభివృద్ధి కాంక్ష లక్ష్యంగా పనిచేస్తూ ఉండడం రామగుండం ప్రాంత ప్రజల అదృష్టమని అన్నారు. మంచి మనసున్న మారాజు రామగుండం ఎమ్మెల్యేకు ఇక్కడి ప్రజలు ఎల్లకాలం రుణపడి ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమం లో చుంచు విట్టల్, కొక్కు ల ప్రభాకర్, పిట్టల సతీష్, ముడతనపల్లి ప్రవీణ్, మహమ్మద్ రషీద్, షేక్ జిలాని. కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల, మిల్లర్ల మధ్యన నలుగుతున్న రైతులు

- అక్రమంగా దోచుకుంటున్న మిల్లర్లు
- కింటకు మూడు కేజీలు కటింగ్ అంటూ
- రైతులను పిడిస్తున్న మిల్లర్లు




**నేటి సాక్షి మహబూబాబాద్ నరసింహుల పేట (భూక్యా రవినాయక్)మే 26 :** నర్సింహులపేట మండలం పెద్దనాగరం గ్రామం చోటుచేసుకుంది. స్థానిక రైతులు తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని పెద్దనాగారం స్టేజీ వద్ద శ్రీ వెంకటేశ్వర రైస్ మిల్ యజమాని తరుగు పేరుతో మోసం చేస్తున్నారని ఆరోపిస్తూ.. రైతులు ధర్నాకు దిగారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నుంచి మిల్లుకు తరలించిన ధాన్యంలో వ్యాపారులు తూకంలో చేస్తూ దోపిడీ చేస్తున్నారని రైతులు ధ్వజమెత్తారు. రైస్ మిల్లర్స్ తీరును వ్యతిరేకిస్తూ వ్యక్తం చేశారు. రైస్ మిల్లర్స్ దోపిడీ నశించాలంటూ అన్నదాతలు నినదించారు. రైస్ మిల్లర్స్ ఏ విధంగా తరుగు దోపిడీ చేస్తున్నారో రశీదులతో వివరించారు. ఆయా గ్రామాల నుంచి రైతులు అక్కడికి చేరుకోవడంతో సముదాయించారు. ప్రతి ఏడాది తరుగు విషయంలో రైస్మిల్లర్లు మోసాలకు పాల్పడుతూనే ఉన్నాయని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వాలు మారినా తరుగు మోసాల్లో ఎలాంటి మార్పులు ఉండట్లేదని ఆగ్రహిస్తున్నారు. జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి రైస్ మిల్లర్స్ మోసాల నుండి రైతులను కాపాడాలని డిమాండ్ చేశారు. మండలంలోని పెద్దనాగారం స్టేజీ వద్ద రెండు రైస్ మిల్లు లు ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నాయి. పెద్దనాగారం స్టేజీ సమీపంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర రైస్ మిల్లుకు ధాన్యాన్ని తరలిస్తున్న క్రమంలో ఆ మిల్లులో వేబ్రిడ్జి లేకపోవడంతో.. సమీపంలోని శ్రీశ్రీ ఆగ్రోస్ రైస్ మిల్లులో ఉన్న వేబ్రిడ్జి కాంటా వద్ద తూకం వేస్తున్నారని రైతులు ఆరోపించారు. ఆ వేబ్రిడ్జి కాంటాలో సాంకేతిక లోపం మూలంగా ట్రాక్టర్ లోడ్ లో తూకం తక్కువ చూపుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీ వెంకటేశ్వర రైస్ మిల్లుకు సుమారుగా క్వింటాల ధాన్యాన్ని రైతుల నుంచి మిల్లరు అక్రమంగ దోచుకున్నట్లు రైతులు ఆరోపించారు.

# కలెక్టర్ చేతుల మీదుగా సాగంటీస్ ఆర్ట్స్ అకాడమీ పోస్టర్ విడుదల



**నేటి సాక్షి / ఉమ్మడి వరంగల్ :** హనుమకొండ గోపాలపురం కి చెందిన ప్రముఖ చిత్రకారిణి సాగంటి మంజుల మూడు సంవత్సరాలుగా ఎందరో చిన్నారులకు చిత్రలేఖనం లో శిక్షణ ఇస్తూ, వారికి మెళకువలు నేర్పిస్తూ, ప్రతి నెల చిత్రలేఖన పోటీలు నిర్వహిస్తూ, టి టి సి డ్రాయింగ్ అభ్యర్థులకు శిక్షణ ఇస్తూ, సమ్మర్ క్యాంప్ లు నిర్వహిస్తూ, ఫైన్ ఆర్ట్స్ లో డిప్లొమా దూర విద్యా కోర్సు అందిస్తూ కళామ తల్లికి సేవ చేయడానికి స్థాపించించిన సాగంటీస్ ఆర్ట్స్ అకాడమీ మూడవ వార్షికోత్సవం సందర్భంగా చిన్నారులకు జూన్ ఒకటో తేదీన నిర్వహిస్తున్న 23 వ డ్రాయింగ్ పోటీలకు సంబంధించిన పోస్టర్ ను హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య విడుదల చేశారు. ఇటీవల పహల్గంలో ప్రాణాలు కోల్పోయిన భారత సైనికుల త్యాగాన్ని, సేవా నిరతిని, వారు దేశానికి చేస్తున్న సేవని చిన్నారులకు తెలిసేలా, వారిలో దేశభక్తిని పెంచేలా "జై జవాన్ ( సెల్యూట్ టు ఇండియన్ ఆర్మీ)" అనే అంశం పై డ్రాయింగ్ పోటీలు నిర్వహిస్తున్నట్టు అకాడమీ డైరెక్టర్ సాగంటి మంజుల తెలిపారు. దేశభక్తిని పెంచేలా, చిన్నారుల్లో ఉన్న చిత్ర కళ ని ప్రోత్సహించేలా అకాడమీ నిర్వహిస్తున్న పోటీల్లో చిన్నారులంతా పాల్గొనాలని, కలెక్టర్ పోస్టర్ ఆవిష్కరణ సందర్భంగా మాట్లాడారు.

# టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు కి ఘన సన్మానం



**నేటి సాక్షి తిరుపతి జిల్లా :** రామచంద్రాపురంమండలం తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడుగా రెండవ సారి ఎన్నికైన మేకల తిరుమల రెడ్డిని మండలంలోని ప్రసన్న వెంకటేశ్వరపురం, వెంకట్రామాపురం పంచాయతీల టిడిపి నాయకులు, యువత, మహిళలు, ఘనంగా సన్మానించారు. వైసీపీ హయంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా అనేక పోరాటాలు ఆందోళనలు చేసి, 2024 సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి విజయానికి కష్టపడిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు రాయలచెరువు మాజీ సర్పంచ్, మాజీ సింగల్ విండో చైర్మన్, జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ మాజీ డైరెక్టర్ మేకల తిరుమల రెడ్డిని రెండవసారి తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా నియమించినందుకు హర్షం వ్యక్తం చేశారు. మూడు దశాబ్దాల అనంతరం చంద్రగిరి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పులివర్తి వెంకట మణి ప్రసాద్ ( నాని) అఖండ విజయానికి కృషి చేసిన ప్రతి కార్యకర్తకు టిడిపి అధిష్టానం మంచి గుర్తింపు, పదవులు కట్టబెడుతున్నదని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాయల చెరువులోని తిరుమలరెడ్డి స్వగృహం నందు భారీ కేక్ కట్ చేసి, దుశ్శాలువలతో, గజ పూలమాలలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా తిరుమలరెడ్డి మాట్లాడుతూ అందరం కలిసికట్టుగా పనిచేసి ఎమ్మెల్యే పులివర్తి నాని ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి టిడిపి, కూటమి ప్రభుత్వానికి మంచి పేరు తెద్దామన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో టిడిపి మండల రైతు ప్రధాన కార్యదర్శి బి నర్సింహారెడ్డి, రాయలచెరువు నీటి సంఘం ఉపాధ్యక్షులు త్యాగరాజులు, యూనిట్ కో ఇన్చార్జ్ టి రాజేష్ రెడ్డి, నియోజకవర్గ తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు సుగుణ, గ్రామ కమిటీ అధ్యక్షులు మల్లి రెడ్డి, బూత్ ఇంచార్జ్ ఎన్ రాజేష్, ఉప సర్పంచ్ ఎస్ పురుషోత్తం, నాగిరెడ్డి, నాగూర్ రెడ్డి, పి ప్రతాప్, దిలీప్, రమేష్, సుబ్రహ్మణ్యం రెడ్డి, భూపతి రెడ్డి, అశోక్ రెడ్డి, రామదాసు, ధన, వినోద్, నాగేశ్వరరావు, మార్కండేయ, రాజేంద్ర, పాండు రంగయ్య, తదితరలు పాల్గొన్నారు

# నూతన తహసీల్దార్ కు ప్రజా సంఘాల నేతల శుభాకాంక్షలు



**నేటి సాక్షి, బెజ్జంకి:** బెజ్జంకి మండలానికి ఇటీవల నూతన తహసీల్దార్ గా బాధ్యతలు చేపట్టి విధుల్లో చేరిన చంద్రశేఖర్ ను మండల ప్రజా సంఘాల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువ కప్పి, పుష్పగుచ్ఛాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొని,తహసిల్దార్ మండల అభివృద్ధికి కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాలన ప్రజలకు చేరువ కావాలన్నదే తమ ఆశయమని తెలిపారు. కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు దీటి బాలనర్స్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు వడ్లూరి పర్షరాములు,ప్రధాన కార్యదర్శి మోదుంపెల్లి రాజు,గౌరవ సలహాదారులు తాడిచెట్టు భూమయ్య, కనగండ్ల శంకర్,ప్రచార కార్యదర్శి బట్టు ప్రసాద్,నియోజకవర్గ నాయకులు చింతకింది పర్షరాములు,సీనియర్ నాయకులు కనగండ్ల పోచయ్య, రొడ్డ ఐలయ్య, బోనగిరి లింగయ్య, మంకాళి మల్లేశం, మామిండ్ల తిరుపతి గ్రామ శాఖ అధ్యక్షులు మంకాళి రాజు, బోష సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



## మాజీ శాసనసభ్యులు కి జన్మదిన శుభాకాంక్షలు

### అయోధ్య పురం బ్రదర్స్



**నేటి సాక్షి, :** అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం లక్కిరెడ్డిపల్లి మండలం మాజీ శాసనసభ్యులు అత్యంత అంకితభావంతో కష్టపడి పనిచేసిన రాజకీయ నాయకుడిని నేను ఇంతవరకు చూడలేదు. వేల చప్పట్లు మీకు తక్కువ. రాజకీయ దిగ్గజానికి ఘన వందనం. దేవుడు మీకు చాలా ఆనందం మరియు ఆనందాన్ని ప్రసాదించుగాక. పుట్టినరోజు శుభాకాంక్షలు. అన్నమయ్య జిల్లా రామాపురం మండలం నల్లగొండ పల్లి గ్రామం చెందిన వైఎస్ఆర్సిపి యువ నాయకుడు అయోధ్య పురం పవన్ కుమార్ రెడ్డి లక్కిరెడ్డిపల్లి మాజీ శాసనసభ్యులను కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రామాపురం మండలం వైఎస్ఆర్సిపి నాయకులు అమర అంజి బత్తల వెంకటరమణ ఆర్ఎంపీ డాక్టర్ జగదీష్ మేదరపల్లి కళ్యాణ్ మేకల భక్త కుమార్ రవి హెయిర్ స్టైల్ చంద్ర వైఎస్ఆర్సిపి కార్యకర్తలు నాయకులు పాల్గొనడం జరిగింది

## పార్ట్ టైం ఉపాధ్యాయ పోస్టుకి దరఖాస్తుల ఆహ్వానం



**నేటి సాక్షి -మేడిపెల్లి దుమాల అనీల్ 26 :** జగిత్యాల జిల్లాలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/ కళాశాలల లో ఖాళీ గా ఉపాధ్యాయ పోస్టులకు పార్ట్ టైమ్ ప్రాతిపదికన పనిచేసేందుకు అర్హత, ఆసక్తి గల అభ్యర్థులనుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సమన్వయ అధికారి పి. వెంకటేశ్వర్ రావు తెలియచేశారు. అభ్యర్థులు సంబంధిత సబ్జెక్టులో పోస్ట్ గ్రాడ్యుయేట్ తో పాటు బి.ఎడ్ చేసి ఉండాలి. కనీసం ద్వితీయ శ్రేణి మార్కులు పొంది ఉండాలి. అర్హత, ఆసక్తి గల అభ్యర్థులు అన్ని ధృవీకరణ పత్రాలతో దరఖాస్తులను ఈ నెల 26 నుండి 28 వరకు మేడిపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/ కళాశాల లో సమర్పించ వచ్చును. బాలికల పాఠశాల/ కళాశాలల లో మహిళా అభ్యర్థులు మాత్రమే అర్హులు. దరఖాస్తు చేసిన అభ్యర్థులను మెరిట్ మరియు డెమో ప్రాతిపదికన ఎంపిక చేయడం జరుగుతుంది అని తెలిపారు.

## జీలుగులు విత్తనాలు పంపిణీ



**నేటి సాక్షి :జిన్నారం :** సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం మండల కేంద్రంలో వ్యవసాయ కార్యాలయంలో రైతులకు AO రవీంద్రనాథ్ రెడ్డి తో కలిసి జీలుగులు పంపిణీ చేసిన ఆత్మ కమిటీ చైర్మన్ కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి. జిన్నారం మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్డే కృష్ణ వైస్ ఎంపీపీ గంగ రమేష్. ఆత్మ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ రైతులకు పంట దిగుబడి ఎక్కువగా రావడానికి జీలుగులు రైతులకు మరింత దోహదపడతాయని మండల కేంద్రంలో వివిధ గ్రామాలలో ఉండే రైతులందరూ ఈ జీలుగులు సద్వినియం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## వృద్ధురాలి దారుణహత్య

### దర్జాగా నరికేశానంటూ పోలీసులకు లొంగిపోయిన హంతకుడు



**నేటి సాక్షి ప్రతినిధి, చందుర్తి : ( సతీష్ ) :** రాజన్న సిరిసిల్ల జిల్లాలోని చందుర్తి మండలకేంద్రలోని దారుణ హత్య జరిగింది. పోలీసు స్టేషను కూతవేటు దూరంలోనే ఈ సంఘటన జరగడం అందర్ని ఆందోళనకు గురిచేస్తోంది. చందుర్తి మండలకేంద్రనికి చెందిన బొల్లు మలవ్వ (55) ఏళ్ల మహిళా సాయంత్రం 5 గంటల సమయంలో పొలానికి వెళ్లి ఇంటికి తిరిగివస్తున్న మహిళను.. బొల్లు మనోజ్ అనే యువకుడు కొబ్బరిబొండాల కత్తితో వేములవాడ కోరుట్ల ప్రధాన రహదారిపై దారుణంగా హత్య చేసి మహిళను చంపాడు.. మహిళను చంపడమే కాకుండా దర్జాగా పోలీస్ స్టేషన్ కు వెళ్ళి లొంగిపోయాడు.. సిఐ వెంకటేశ్వర్లు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని పూర్తి వివరాలు తెలుసుకొని కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేపట్టారు. విషయం తెలుసుకున్న మృతురాలి కుటుంబసభ్యులు ఘటనా స్థలానికి చేరుకుని బోరున విలపించారు. మృతరాలి దేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పాతకక్షలు, భూతగాదాలతోనే మహిళను హత్య చేశారని స్థానికులు తెలిపారు. గతంలో వినాయక చవితి పండుగ రోజునే ఒక వ్యక్తికి బండతో కొట్టి చంపి దారుణ హత్యకు పాల్పడ్డాడు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**నేటి సాక్షి, మంచిర్యాల జిల్లా ప్రతినిధి :** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్ రావు, హరికృష్ణ లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. నెన్నెల మండలం నర్వాయిపేట గ్రామానికి చెందిన జాడి శంకర్ మండలంలోని మెట్ పల్లి శివారులో తనకు గల పట్టా భూమి వేరొకరి పేరిట చూపుతోందని, సవరించి తన పేరిట మార్పు చేసి పట్టా పాసు పుస్తకం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. హాజీపూర్ మండలం ముల్కల్ల గ్రామానికి చెందిన బోయిన రవీందర్, నెన్నెల మండలం మెట్ పల్లి గ్రామానికి చెందిన దుగుట రాజేశ్వరి తమ ప్రాంతంలో మీ-సేవ కేంద్రం లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, మీ-సేవా కేంద్రం ఏర్పాటు చేసేందుకు అనుమతి మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జన్నారం మండలం ఇంధన్ పల్లి గ్రామానికి చెందిన లసెట్టి గంగవ్వ గ్రామ శివారులో తనకు గల భూమికి సంబంధించి హద్దులు నిర్ధారించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కాసిపేట మండలం ధర్మారావుపేట గ్రామపంచాయతీ నాయక్ గూడెంకు చెందిన మంగ శారద తనకు గ్రామ శివారులో ఉన్న భూమి రాళ్లవాగు ఎడమ కాలువలో పోయిందని, నష్టపరిహారం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కోటపల్లి మండలం కొండపేట గ్రామానికి చెందిన అలం మహేందర్ తనకు ఇందిర సౌర గిరి జల వికాసం పథకం క్రింద బోరు, మోటార్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి కార్యక్రమంలో 32 దరఖాస్తులు వచ్చాయని, అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులను బెదిరిస్తే ఉత్పత్తి రాదని అధికారులు తెలుసుకోవాలి

- అండర్ గ్రౌండ్ అలవెన్స్ చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలి.
- గని మేనేజర్ కు వినతి పత్రం ఇచ్చిన ఏఐటీయుసి నాయకులు.



**నేటి సాక్షి గోదావరిఖని (రమేష్) :** సింగరేణి యాజమాన్యం తమ సంస్థాగత అవసరాల నిమిత్తం అండర్ గ్రౌండ్ ఉద్యోగులను ఉపరితల పనులకు వినియోగించుకుంటున్న వారికి అండర్ గ్రౌండ్ అలవెన్స్ చెల్లించడం లేదని, వారికి అండర్ గ్రౌండ్ అలవెన్స్ చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్ పేర్కొన్నారు. సోమవారం జిడికె వన్ ఇంక్లైన్ లో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ. సింగరేణిలో సర్ఫేస్ ఐరన్ బొగ్గు బంకర్ నిర్మాణం, ప్యాచ్ వెల్డింగ్ ఇతరత్రా ఉపరితల పనులను ఏరియా వర్క్ షాప్ లేదా ఉపరితల ఉద్యోగులతో చేయించుచున్నారని, కాని ఈ మధ్యకాలంలో జిడికె 1వ ఇంక్లైన్ లో యాజమాన్యం అండర్ గ్రౌండ్ ఉద్యోగులను ఒత్తిడి చేసి సంస్థాగత అవసరాలు అంటూ సర్ఫేస్ లోని పనులను చేయించుకుంటూ, అండర్ గ్రౌండ్ భత్యాన్ని యాజమాన్యం చెల్లించడం లేదని ఆరోపించారు. నేషనల్ కోల్ వేజు అగ్రిమెంట్ -11, అధ్యాయం ౪4,1-0 ప్రకారంగా బొగ్గు గనుల చట్టం 1952 మార్గదర్శకాలతో రూపొందించబడిన నియమాలు నిబంధనలలో నిర్వచించిన విధంగా అండర్ గ్రౌండ్ ఉద్యోగులకు అండర్ గ్రౌండ్ అలవెన్స్ ను చెల్లించాలని ఉందని పేర్కొన్నారు. అదేవిధంగా సెక్షన్ 4౨2౨0 ప్రకారం పునరుద్ధరించిన మూల వేతనంపై 11.25 శాతం అండర్ గ్రౌండ్ భత్యాన్ని చెల్లించాలని, .బొగ్గు గనుల చట్టం1952 ,సెక్షన్ 49 ప్రకారంగా నిబంధనలలో పేరొన్న విధంగా అండర్ గ్రౌండ్ ఉద్యోగుల హక్కులకు/భత్యాలకు/రాయితీలకు/వెసుల ౨బాట్లకు ఇతర చట్టాలు, అవార్డులు, ఒప్పందాలు,సేవా ఒప్పందాల పెరుతోగాని,బూచితోగాని భంగం కలిగించరాదని, పొందుచున్న ,ఆచరణలో ఉన్న హక్కులను కాలరాయవద్దని ఉందని అన్నారు. సెక్షన్ 52 ౨2 లోని ఉపవిభాగం (1) ప్రకారం క్యాలండర్ ఇయర్ లో అండర్ గ్రౌండ్ మైన్ లో కనిష్టంగా 190 రోజులు విధులను నిర్వహించిన ఉద్యోగులను అండర్ గ్రౌండ్ ఉద్యోగులుగా పరిగణించాలని ఉందని, కనుక.ఈ విషయంలో యాజమాన్యం స్పందించి జిడికె 1వ ఇంక్లైన్ లో సంస్థాగత అవసరాల నిమిత్తం సర్ఫేస్ పనులను చేస్తున్న అండర్ గ్రౌండ్ ఉద్యోగులకు అండర్ గ్రౌండ్ అలవెన్స్ ను చెల్లింపు చేయగలరని గని మేనేజర్ కు ఇచ్చిన వినతి పత్రం లో కోరడం జరిగిందని అన్నారు. అదేవిధంగా జిడికె వన్ ఇంక్లైన్ లో కార్మికుల ను అధికారులు ఉత్పత్తి విషయం లో బెదిరింపు లకు పాల్పడుతూ భయ భ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. కంపెనీ నియమావళి ప్రకారం కార్మికుల కు విధులు నిర్వహించే విధంగా అధికారులు మసులుకోవాలని, కార్మికుల ను బెదిరిస్తే ఉత్పత్తి రాదని, కార్మికుల కృషి తోనే ఉత్పత్తి పెరుగుతుందనే విషయం అధికారులు తెలుసుకోవాలని సూచించారు. కార్మికుల వల్లే కంపెనీ కి లాభాలు వస్తున్నాయని, అధికారులు బెదిరిస్తే ఉత్పత్తి రాదని సూచించారు. కార్మికుల ను ఉత్పత్తి కోసం బెదిరింపు దోరణి ని అధికారులు మానుకోవాలని సూచించారు, లేకుంటే ఏఐటియుసి ఆద్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి ఉపాధ్యక్షులు సంకె అశోక్, పిట్ సెక్రటరీ మానాల శ్రీనివాస్, నాయకులు కలవేణి రాజేష్, నందిని నరేశ్, ఏగోళపు శంకరయ్య , నగేష్, కొప్పుల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పనులను త్వరగా పూర్తి చేయాలి

## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు



**నేటి సాక్షి/ఉమ్మడి వరంగల్ :** ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలను అందించేందుకు నిర్మిస్తున్న వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణాభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామ కృష్ణారావు అన్నారు.సోమవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, ఆర్ అండ్ బి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ తో కలసీ కలెక్టర్లు, ఉన్నతాధికారులతో ఆస్పత్రి ప్రాంగణం లోని సమావేశపు హాలులో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనుల పురోగతిపై సంబంధిత శాఖల అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులతో సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు మాట్లాడుతూ ఉత్తర తెలంగాణ ప్రజల వైద్య అవసరాల కోసం నిర్మిస్తున్న వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను వేగవంతంగా పూర్తిచేసి అందుబాటులోకి తేవాలని అన్నారు. దేశంలోనే అత్యదిక నిధులతో మెరుగైన వైద్య సేవలు, ఆధునిక సదుపాయాలతో నిర్మిస్తున్న ప్రభుత్వ ఆసుపత్రి పనులను నిర్దేశిత గడువు నాటికి పూర్తి చేయాలన్నారు. ఉత్తర తెలంగాణకు తలమానికంగా జిల్లాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయించాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారని పేర్కొన్నారు. ఆసుపత్రి నిర్మాణ పనుల్లో మరింత వేగం పెంచాలన్నారు. వరంగల్ లో నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఐకానిక్ హాస్పిటల్ అని పేర్కొన్నారు. అనంతరం సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనులను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఆర్అండ్బి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్‌రాజ్‌తో కలిసి పరిశీలించారు. ఆసుపత్రి భవన నిర్మాణానికి సంబంధించి ఇప్పటి వరకు పూర్తయిన పనుల గురించి అధికారులు సీఎస్ కు వివరించారు. ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి మ్యాప్ లను పరిశీలించారు. ఇప్పటివరకు పూర్తి చేసిన పనులను అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు వివరించారు. అంతకు ముందు హైదరాబాద్ నుండి వరంగల్ ఎన్ఐటి అతిథి గృహానికి చేరుకున్న రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన రామ కృష్ణారావుకు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్య శారద,ప్రావీణ్య, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే పూల మొక్కలను అందించి స్వాగతం పలికారు. ఈ సమీక్షలో వరంగల్, హన్మకొండ జిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, ప్రావీణ్య, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ హెల్త్ నరేంద్ర కుమార్, ఆర్ అండ్ బి చీఫ్ ఇంజనీర్ రాజేశ్వర్ రెడ్డి, ఎస్ ఈ నాగేంద్ర, ఎల్ అండ్ టి ఏరియా మేనేజర్ సెంకట్ రెడ్డి, కె ఎం సి ప్రిన్సిపాల్ రాంకుమార్ రెడ్డి, ఎం జి ఎం సూపరింటెండెంట్ కిషోర్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగ కుటుంబాలకు రుణాలివ్వాలి

## కోరుట్ల మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం



**నేటి సాక్షి, కోరుట్ల:** రాజీవ్ యువ వికాసం పథకంలో రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న దివ్యాంగులకు కుటుంబాలకు రుణాలు మంజూరు ఇవ్వాలని మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ ప్రజా ప్రభుత్వంలో దివ్యాంగులకు అన్ని పథకాలలో కేంద్ర ప్రభుత్వ 2016 దివ్యాంగుల చట్టం ప్రకారం 5% శాతం రిజర్వేషన్ కల్పిస్తున్నందున ఈ స్వయం ఉపాధి రుణాల మంజూరులో కూడా కోరుట్ల పట్టణానికి చెందిన దరఖాస్తు చేసుకున్న అర్హత గల నిరుద్యోగ దివ్యాంగులకు పూర్తి అవకాశం ఇవ్వాలని మున్సిపల్ కమిషనర్ కి అందించిన వినతి పత్రంలో పేర్కొన్నారు. దివ్యాంగ కుటుంబాలకు అన్ని విధాలుగా దివ్యాంగ కుటుంబాల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం చేయూత ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా దివ్యాంగ నాయకులు అబ్దుల్ అజీజ్, ఓం ప్రకాష్, వొద్నాల శ్రీనివాసరావు, నాగరాజు, లంక దాసరి దేవదాస్, సాయిరాం, శేఖర్ మిత్రులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
మంగళవారం
27 మే 2025


# అంత్యక్రియలు పూర్తి



- ఎనిమిది మంది నక్సలైట్ల మృతదేహాలకు భద్రతా బలగాలు అంత్యక్రియలు

**ఛత్తీస్‌గఢ్:** మావోయిస్టు కేంద్ర కమిటీ కార్యదర్శి నంబాల కేశవరావు ఎన్‌కౌంటర్ తర్వాత మావోయిస్టులు తొలిసారిగా సంచలన లేఖ విడుదల చేశారు. లొంగిపోయిన ద్రోహులు ఇచ్చిన సమాచారం మేరకే నంబాల కేశవరావు ఎన్‌కౌంటర్ జరిగిందని చెప్పారు. 6నెలలుగా మాడ్ ప్రాంతంలోనే నంబాల ఉన్నట్లు ప్రకటించారు. కేశవరావు టీమ్‌లో ఉన్న ఆరుగురు మావోయిస్టులు ఇటీవలే లొంగిపోయారని మావోయిస్టులు లేఖలో తెలిపారు. వారు ఇచ్చిన సమాచారంతోనే ఎన్‌కౌంటర్ జరిగిందని చెప్పుకొచ్చారు. కేశవరావును సురక్షిత ప్రాంతానికి తరలిస్తామంటే ఆయన ఒప్పుకోలేదని అన్నారు. కేశవరావు కోసం 35మంది ప్రాణాలు అడ్డుపెడితే ఏడుగురం సురక్షితంగా బయటపడ్డామని తెలిపారు. 27మంది ఎన్ కౌంటర్‌లో చనిపోయారని చెప్పారు. పాకిస్థాన్‌తో చర్చలు జరిపినప్పుడు తమతో చర్చలు జరిపితే తప్పేంటని ప్రశ్నించారు. స్పెషల్ జోనల్ కమిటీ వికల్ప్ పేరుతో ఈ లేఖను మావోయిస్టులు విడుదల చేశారు.

**అంత్యక్రియలు పూర్తి..**

కాగా, మావోయిస్ట చీఫ్ నంబాల కేశవరావు అంత్యక్రియలు ఇవాళ(సోమవారం) సాయంత్రం పూర్తి అయ్యాయి. మాడ్ ప్రాంతంలో ఇటీవల జరిగిన ఎన్‌కౌంటర్‌లో నంబర్ల కేశవరావు చనిపోయిన విషయం తెలిసిందే. కేశవరావు మృతదేహాన్ని అప్పగించాలంటూ బలగాలని కుటుంబ సభ్యులు కోరారు. కేశవ్‌రావు మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించకుండా భద్రతా బలగాలు అంత్యక్రియలు పూర్తిచేశారు. అబూజ్‌మడ్ ఎన్‌కౌంటర్‌లో మరణించిన నక్సలైట్లకు పోలీసులు అంత్యక్రియలు నిర్వహించారు. నాలుగు రోజులుగా మృతదేహాన్ని అప్పగించాలని కుటుంబ సభ్యులు డిమాండ్ చేశారు. నక్సల్ చీఫ్ బసవ రాజుతో సహా ఎనిమిది మంది నక్సలైట్ల మృతదేహాలను భద్రతా బలగాలు అంత్యక్రియలు పూర్తి చేశారు.

# మాజీ ఎమ్మెల్యే అసమర్థతతోనే రుద్రంగి వెనుకబాటు

- అభివృద్ధి గురించి మాట్లాడడం విడ్డూరం..
- ఏఎంసీ చైర్మన్ చేలుకల తిరుపతి.



**నేటి సాక్షి ప్రతినిధి, రుద్రంగి : ( కోక్కుల వంశీ ) :** వేములవాడ నియోజకవర్గం అన్ని విధాలుగా వెనుకబాటుకు అసమర్థత పాలనే అని బిఆర్ ఎస్ పార్టీ అభివృద్ధి గురించి మాట్లాడడం విడ్డూరం గా ఉందని మార్కెట్ కమిటీ చైర్మన్ చేలకల తిరుపతి అన్నారు. రుద్రంగి మండల కేంద్రంలో సోమవారం స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఏఎంసీ చైర్మన్ పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ చేలుకల తిరుపతి మరియు నాయకులు మాట్లాడుతూ... టిఆర్ఎస్ నాయకులు అభివృద్ధిని చూసి ఓర్వలేకే ప్రెస్ మీట్ లు పెట్టి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ రుద్రంగి ముద్దుబిడ్డగా సుమారు ఇప్పటివరకు 100 కోట్ల అభివృద్ధి పనులు చేశారని ఒక్క రూపాయి తక్కువ చేసిన చర్చలకు సిద్ధమని అన్నారు. గ్రామంలోని నిరుపేదలకు పైలట్ మండలముగా సుమారు 324 ఇండ్లు మంజూరు చేసి పేదలకు నీడ అందజేసిన ప్రభుత్వ విప్పును విమర్శించడం సిగ్గుచేటని, వారి 10 సంవత్సరాల పాలనలో ఒక్కటంటే ఒక్కటి మండల కేంద్రంలో డబుల్ బెడ్ రూమ్ ఏ ఒక్క పేదవాడికి ఇచ్చిన పాపాన పోలేదన్నారు. గత ఎమ్మెల్యే ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం కోసం 30 సార్లు కొబ్బరికాయలు కొట్టి భూమి పూజ చేశారని కానీ ఆసుపత్రి నిర్మాణం కాలేదన్నారు. నేడు మన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం శరవేగంగా పనులు కొనసాగుతున్నాయని కొద్ది రోజుల్లోనే ప్రజలకు అందుబాటులో ఆసుపత్రి వస్తుందన్నారు. గ్రామంలో ఎవరైనా ఇండ్లు లేని నిరుపేదలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే పార్టీలకు అతీతంగా అట్టి వారికి ఎమ్మెల్యే సహకారంతో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని, అన్నారు. ఎలక్షన్ ముందే కలికోట సూరమ్మ ప్రాజెక్ట్ గుర్తుకొస్తదని గత పది సంవత్సరాల బి ఆర్ ఎస పాలనలో తట్టెడు మట్టి తీసిన పాపాన పోలేదని, నేడు 15 నెలల కాలంలో సూరమ్మ ప్రాజెక్ట్ పనులు శరవేగంగా జరుగుతున్నాయని త్వరలో రైతులకు సాగునీరు సమస్య తీరుతుంది అన్నారు. ఇప్పటికైనా విమర్శలు మాని ప్రతిపక్ష నేతలు మంచి సలహాలు సూచనలు ఇచ్చి రుద్రంగి మండల అభివృద్ధికి పాటుపడాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి గడ్డం శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి గట్ల వీరయ్య, మండల ఉపాధ్యక్షుడు తర్రే మనోహర్, బిసి మండల అధ్యక్షుడు గండి నారాయణ, దేవస్థానం చైర్మన్ కొమర శంకర్, నాయకులు ఎర్రం గంగ నరసయ్య, తర్రే లింగం, పుట్టుకపు మహిపాల్, మాడిశెట్టి అభిలాష్, పిడుగు లచ్చిరెడ్డి, అల్లూరి సంతోష్ రెడ్డి, గండి అశోక్, దుబ్బాక గంగాధర్, అంబటి శ్రీధర్ ,అక్కెనపల్లి శ్రీనివాస్, దాసరి గంగరాజం, దయ్యాల రమేష్, దేవల దిలీప్, ఎర్రం రాజలింగం, లక్కాకుల అభిరామ్ కాంగ్రెస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# ఆక్రమణల నుండి అటవీ భూములను కాపాడాలని నిరసన

**జిల్లా కలెక్టర్ ఆదేశాలు పట్టించుకోవడంలేదని ఆవేదన**



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** నియోజకవర్గ పరిధిలోని అటవీ భూములను రక్షించాలని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ కుల సంఘాల ఆధ్వర్యంలో సోమవారం అటవీశాఖ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐక్య సంఘాల నాయకులు మాట్లాడుతూ, మిర్యాలగూడ రేంజర్ లోని దామరచర్ల మండలం రాజగట్టు బ్లాక్ పరిధిలోని ఫారెస్ట్ భూములను కొంతమంది కబ్జా కోర్లు కబ్జా చేస్తున్నప్పటికీ, మిర్యాలగూడ రేంజర్ కి ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడం లేదని అన్నారు. అంతేకాకుండా గత ప్రభుత్వ హయాంలో టిఆర్ఎస్ నాయకులు కబ్జా చేసిన రాజగట్టు బ్లాక్ పరిధిలోని ఫారెస్ట్ భూములను కాపాడాలని, ఫారెస్ట్ సర్కిల్ కార్యాలయంలో మరియు జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేయగా జిల్లా అధికారులు విచారణకు ఆదేశించినప్పటికిని, మిర్యాలగూడ రేంజర్ అట్టి ఫిర్యాదు పై విచారణ చేయకుండా నాకు ఇష్టం వచ్చినప్పుడు నేను విచారణ చేస్తా మీరు పిర్యాదు చేస్తే చేస్తానా అని అనడం ఎంతవరకు సమంజసం అన్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చినటువంటి జీతాలను తీసుకుంటూ, ఫారెస్ట్ భూములకు కాపలా కాయాల్సిన ఫారెస్ట్ అధికారులు ఫారెస్ట్ భూములను కబ్జా చేసే కబ్జా కోర్లకు మద్దతు ఇస్తూ, ఫారెస్ట్ భూములను భక్షించే విధంగా కృషి చేస్తున్న ఫారెస్ట్ అధికారులను తక్షణమే సస్పెండ్ చేయాలని, రాష్ట్ర ప్రభుత్వానికి మరియు ఫారెస్టు శాఖ మంత్రివర్యులుకి విజ్ఞప్తి చేశారు. ఇప్పటికైనా ఫారెస్ట్ జిల్లా,రాష్ట్ర స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, కబ్జాకి గురైనటువంటి ఫారెస్టు భూములను ఫారెస్ట్ అధికారులు స్వాధీనం చేసుకోవాలని, లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమంలో నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్, మాల మహానాడు జాతీయ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సురేష్, ఎంఐఎం జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఫారూఖ్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి ఇస్లావత్ సైదా నాయక్, ఎమ్ ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పరంగి సురేష్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జక్కా నాగేశ్వరరావు, దళిత సమాజ్ పార్టీ దామరచర్ల మండల కార్యదర్శి గంధం దేవేందర్, సూర్య నాయక్, జగన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సాయి బుక్ స్టాల్ పై చర్యలు తీసుకోవాలి



**నేటి సాక్షి, మంచిర్యాల జిల్లా ప్రతినిధి :** జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని పట్టణ నగర పాలక సంస్థ కార్యాలయం ఎదురుగా గల శ్రీ సాయి బుక్ స్టాల్ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా మంచిర్యాల నగర పాలక సంస్థ, అగ్నిమాపక శాఖ, వివిధ ఏ ఇతర శాఖల నుండి ఎలాంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్నారని, వెంటనే శ్రీ సాయి బుక్ స్టాల్ బై చర్యలు తీసుకొని చేసి క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం మంచిర్యాల నగర పాలక సంస్థ కార్యాలయంలో మేనేజర్ విజయ్ కుమార్ కు ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, మంచిర్యాల జిల్లా కేంద్రంలోని కొన్ని ప్రైవేట్ పాఠశాలల పుస్తకాలు, వివిధ స్టేషనరీ సామాన్లు గరిష్ట రిటైల్ ధర (ఎంఆర్పి) కన్న అధిక రేట్లకు ముందస్తు బుక్స్ అమ్ముతూ, కేంద్ర, రాష్ట్ర వస్తు సేవల పన్ను (జిఎస్టి) పైన బిల్స్ ఇవ్వకుండా తెల్ల తాగితం పై బిల్స్ ఇస్తూ, ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నారని ఆరోపించారు. 2025 - 2026 విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే జిల్లా కేంద్రంలో ఉన్న కొన్ని ప్రైవేట్ పాఠశాలలతో గుమ్మిగుడి, లక్షలలో వాటాలు మాట్లాడుకొని, ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి, వివిధ సిరీస్ బుక్స్ తెప్పించి, పాఠశాలల పేర్లను ప్రింటింగ్ చేపించి, ముందస్తు బుక్స్, వివిధ స్టేషనరీ సామాన్లు అమ్ముతూ, విద్యను వ్యాపారం చేస్తు విద్యార్థులు వారి తల్లిదండ్రులను మోసం చేస్తూ విచ్చలవిడిగా అడ్డగోలుగా దోచుకుంటూ లక్షల్లో సొమ్ము చేసుకుంటున్నారని విమర్శించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న శ్రీ సాయి బుక్ స్టాల్ పై తక్షణమే విచారణ జరిపి, చర్యలు తీసుకొని, సీజ్ చేసి, క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షుడు బచ్చలి ప్రవీణ్ కుమార్, జాతీయ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు షేక్ సల్మాన్ పాషా, ఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు జూమ్మిడి గోపాల్ లు పాల్గొన్నారు.

# దివ్యాంగ కుటుంబాలకు రుణాలివ్వాలి

**కోరుట్ల మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం**



**నేటి సాక్షి - కోరుట్ల :** కోరుట్ల మున్సిపాలిటీ పరిధిలో ఉన్న నిరుద్యోగ దివ్యాంగులు ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకంలో భాగంగా సోమవారం మున్సిపల్ కార్యాలయంలో దివ్యాంగులు స్వయం ఉపాధి రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న కుటుంబాలకు రుణాలు మంజూరు ఇవ్వాలని మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ ప్రజా ప్రభుత్వంలో దివ్యాంగులకు అన్ని పథకాలలో కేంద్ర ప్రభుత్వ 2016 దివ్యాంగుల చట్టం ప్రకారం 5% శాతం రిజర్వేషన్ కల్పిస్తున్నందున ఈ స్వయం ఉపాధి రుణాల మంజూరులో కూడా కోరుట్ల పట్టణానికి చెందిన దరఖాస్తు చేసుకున్న అర్హత గల నిరుద్యోగ దివ్యాంగులకు పూర్తి అవకాశం ఇవ్వాలని మున్సిపల్ కమిషనర్ కి అందించిన వినతి పత్రంలో పేర్కొన్నారు. దివ్యాంగ కుటుంబాలకు అన్ని విధాలుగా దివ్యాంగ కుటుంబాల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం చేయూత ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా దివ్యాంగ నాయకులు అబ్దుల్ అజీజ్, ఓం ప్రకాష్, వొడ్నాల శ్రీనివాసరావు, నాగరాజు, లంక దాసరి దేవదాస్, సాయిరాం, శేఖర్ మిత్రులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు..

- కోళ్ల పడకల్‌లో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం,కోళ్ల పడకల్ గ్రామాలలో ఇందిరమ్మ 28 ఇండ్ల మంజూరు అయినవి అందులో భాగంగా 6 ఇండ్లకు ఈరోజు భూమి పూజ కార్యక్రమం సోమవారం ఉదయం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ నందిగామ నరసింహ,మాజీ సర్పంచ్ నందిగామ యాదయ్య, చేపంగి ప్రవీణ్,నాగుల పాండు,ఆవుల మాణిక్యం,సంగం భాస్కర్ గౌడ్, సోల్పేట అనంతరెడ్డి, జాల కృష్ణ,ఆవుల నరసింహ, కట్టెల శేఖర్ యూత్ అధ్యక్షుడు, నందిగామ జంగయ్య మరియు ఇంద్రమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఎంపికైన లబ్ధిదారులతో కలిసి వారు భూమిపూజ కార్యక్రమాన్ని నిబంధనల ప్రకారం నిర్వహించారు. ఈ సందర్భంగా నందిగామ నరసింహ మాట్లాడుతూ,గత దశాబ్ద కాలంలో టీఆర్ఎస్ పాలనలో పేదలకు న్యాయం జరగలేదని, వారు తీవ్ర అన్యాయానికి గురయ్యారని విమర్శించారు. ప్రజల ఆకాంక్షలను నిలబెట్టే విధంగా, అర్హులైన పేదవారికి ఇండ్లను అందించే కార్యక్రమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నిబద్ధతతో చేపట్టింది,అని తెలిపారు. ఇండ్ల నిర్మాణం ద్వారా నిస్సహాయులకు జీవనాధారాన్ని కల్పించాలనే దృఢ సంకల్పంతో ఈ కార్యక్రమం ప్రారంభమైందని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామ ప్రజల్లో కొత్త ఆశలు చిగురించాయని, కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాలకు నిజమైన న్యాయం చేస్తుందని నందిగామ నరసింహ హామీ ఇచ్చారు.